


మా కలం - సామాన్యుడి బలం

# నంది పత్రిక

జాతీయ తెలుగు దిన పత్రిక

GSTIN 37AMRPM5719R1ZX

RNI-APTEL/2023/88162


ఇది భారతదేశం గర్వించదగిన రోజు




ఎడిటర్: మహేష్ యాదవ్ | తెలంగాణ ఆంధ్ర ప్రదేశ్ | సంపుటి : 4 | సంచిక : 97 | మంగళవారం 07 - 04 -2026 | పేజీలు : 12 | వెల-3


# పదిలమెలా?





- అందరి దృష్టి పునర్విభజన వైపే
- జిల్లాలో పెరగనున్న నియోజకవర్గాలు
- కూడికలు, తీసివేతల్లో సీనియర్లు
- ఔత్సాహికులకు లభించనున్న అవకాశాలు
- జనాభాతో సంబంధం లేకుండా మహిళా రిజర్వేషన్
- కొందరు సిట్టింగ్ శాసనసభ్యులకు స్థానాలు మారే అవకాశం

## నేచర్ క్యూర్‌లో ఈట్ రైట్ మేళా

### పాల్గొన్న మంత్రి దామోదర రాజనర్సింహ



ఆరోగ్యకరమైన ఆహారపు అలవాట్లు, పోషకాహారంపై ట్రైనింగ్ కార్యక్రమాలు నిర్వహించారు. ఈ మేళాలో సోమవారం సాయంత్రం మంత్రి దామోదర్ రాజనర్సింహ పాల్గొన్నారు. ఉదయం 10 గంటల నుంచి బల్కంపేటలోని నేచర్ క్యూర్ హాస్పిటల్‌లో ఈట్ రైట్ మేళాను నిర్వహించారు. ఈట్ రైట్ మేళాలో భాగంగా ఏర్పాటు చేసిన వివిధ స్టాల్స్‌ను మంత్రి సందర్శించారు. నాణ్యమైన, ఆరోగ్యకరమైన ఆహార పదార్థాలతో పలువురు ఫుడ్ వెంటర్స్ స్టాల్స్ ఏర్పాటు చేశారు. మి÷-లలెట్లతో తయారు చేసిన ఆహార పదార్థాలతో ఏర్పాటు చేసిన స్టాల్స్ ప్రత్యేక ఆకర్షణగా నిలిచాయి. మి÷-లలెట్స్‌తో తయారు చేసిన ఐస్ క్రీమ్, కాఫీ, తదితర పదార్థాలను మంత్రి రుచి చూసి, తయారీ పద్ధతిని అడిగి తెలుసుకున్నారు.

## రాజకీయ ఉనికి కోసం వైసీపీ నాయకుల పాట్లు







## ఐదేళ్ల పదవీకాలంలోపు అర్హులందరికీ తులం బంగారం

### తెలంగాణలో ఇచ్చిన ప్రతి హామీని అమలు చేస్తాం

### కేరళ ఎన్నికల ప్రచారంలో మంత్రి శ్రీధర్‌బాబు

అసెంబ్లీ ఎన్నికలకు ముందు తాము ఇచ్చిన ప్రతి హామీని అమలు చేస్తామని, దాంట్లో భాగంగా తులం బంగారం పథకాన్ని కూడా తీసుకొస్తామని రాష్ట్ర ఐటీ పరిశ్రమల శాఖ మంత్రి దుద్దిళ్ల శ్రీధర్ బాబు తెలిపారు. ప్రభుత్వం చిత్తశుద్ధితో ఉందని, కొంత ఆలస్యం జరిగినా అర్హులైన ప్రతీ ఒక్కరికీ తులం బంగారం ఇస్తామన్నారు. ప్రభుత్వ కాలవ్యవధి అయిన ఐదేళ్లలోపు అన్ని హామీల్ని తప్పనిసరిగా అమలుచేస్తామని, ఆ తర్వాతే ఓట్లు అడుగుతామని స్పష్టం చేశారు.




2లో

## నీటిని దాచుకోవడం నేర్చుకోవాలి

- భూమిలో నీరు ఇంకితేనే సేద్యానికి సాధ్యం
- నీటి బొట్టు విలువ ప్రతి ఒక్కరూ గ్రహించాలి
- నీటి భద్రతలో రైతులు భాగస్వామ్యం కావాలి
- గతంలో ఇంకుడు గుంతలు, చెక్ డ్యామ్‌లు చేపట్టాం
- మైక్రో ఇరిగేషన్‌లో రూ.1,031 కోట్లు ఖర్చు చేస్తున్నాం
- 'నీటి భద్రత- సాగునీటి సంఘాల బాధ్యత'లో సిఎం చంద్రబాబు
- మావిగన్ పేరుతో అమరావతిని అడ్డుకునే కుట్రలు అంటూ విమర్శలు

బ్యాంక్‌లో నగదు దాచుకున్నట్లు మనం నీటిని భూమిలో దాచుకోవాలని రాష్ట్ర ప్రజలకు ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు పిలుపునిచ్చారు. నీటి బొట్టు విలువ ప్రతి ఒక్కరూ గ్రహించాలని సీఎం చంద్రబాబు కోరారు. భూమినే ఒక జలాశయంగా మార్చుకోవాలన్నారు. అనంతపురం జిల్లా యాడికిలో చంద్రబాబు పర్యటించారు. 'నీటి భద్రత– సాగునీటి సంఘాల బాధ్యత' కార్యక్రమంలో పాల్గొన్నారు. సాగునీటి సంఘాలు, రైతులతో సమావేశమయ్యారు. వర్షపు నీటి విలువ రాయలసీమ రైతులకు బాగా తెలుసని అన్నారు. నీటిని సంరక్షించుకోవడానికే వంద రోజుల యాక్షన్ ప్లాన్ చేపట్టామని స్పష్టం చేశారు. పరిగెత్తే నీటిని నిలబెట్టాలి.

## సీఎం విజయన్ ఏమైనా దైవాంశ సంభూతుడా?:



కేరళ ముఖ్యమంత్రి పినరయి విజయన్‌పై కాంగ్రెస్ అగ్రనేత రాహుల్ గాంధీ తీవ్ర స్థాయిలో విమర్శలు గుప్పించారు. విజయన్ ఏమీ దైవాంశ సంభూతుడు కాదని, ఆయన పాలనలో అహంకారం కనిపిస్తోందని అన్నారు. త్రిస్సూర్‌లో జరిగిన ఎన్నికల ప్రచార సభలో మాట్లాడిన రాహుల్.. కేరళలో బీజేపీ, వామపక్షాల (ఎల్డీఎఫ్) మధ్య రహస్య అవగాహన ఉందని సంచలన ఆరోపణలు చేశారు.ప్రధాని నరేంద్ర మోదీని విమర్శించినందుకు తనపై కేంద్ర ఏజెన్సీలు చర్యలు తీసుకున్నాయని, కానీ సీఎం విజయన్‌ను గానీ, ఆయన కుటుంబాన్ని గానీ ఎందుకు ప్రశ్నించడం లేదని రాహుల్ నిలదీశారు.

## మేలో ముహూర్తం..!



- ఎన్నికల టీమ్ ఏర్పాటు దిశగా అడుగులు
- ఐదు రాష్ట్రాల ఎన్నికల తర్వాత రాష్ట్ర క్యాబినెట్ పునర్వ్యవస్థీకరణ
- మంత్రుల శాఖల్లో భారీ మార్పులు.. పలు కీలక శాఖల్లోనూ..
- ఒకరిద్దరిని తప్పిస్తారని ప్రచారం.. బీసీ కోటాలో డిప్యూటీగా పీసీసీ చీఫ్!? పొన్నంకు టీపీసీసీ చీఫ్?
- పార్టీ, ప్రభుత్వ పదవుల్లోనూ భారీ ప్రక్షాళన!



## ఆనకట్టల రక్షణ పథకం అమలులో నిర్లక్ష్యం

- ప్రపంచ బ్యాంకు నిధులతో డ్రిప్ పథకం రాష్ట్రంలో తగిన
- యంత్రాంగం లేక.. పథకం అమలులో వెనకబాటు
- డ్రిప్-2లో 100 కోట్లు కేటాయించిన కేంద్రం
- 5.72 కోట్లకే ప్రతిపాదనలు.. ఆమోదం
- తక్కువ వడ్డీతో రుణం లభిస్తున్నా..వినియోగంలో రాష్ట్ర ప్రభుత్వం నిర్లక్ష్యం

వరదల నుంచి ప్రాజెక్టుల ఆనకట్టలను రక్షించుకునేందుకు, మరమ్మతులు చేసుకునేందుకు ప్రపంచ బ్యాంకు తక్కువ వడ్డీతో రుణం రూపంలో నిధులు ఇస్తున్నా.. వాటిని రాష్ట్ర ప్రభుత్వం వినియోగించుకోలేకపోతోంది. ప్రపంచ బ్యాంకు నిధులతో కేంద్ర ప్రభుత్వం ప్రతిపాదించిన డ్యామ్ రిహాబిలిటేషన్ ఇంప్లిమెంటేషన్ ప్రాజెక్టు (డ్రిప్)ను రాష్ట్రంలో సరిగా

## సీఎం రేవంత్ రెడ్డిపై హరీశ్ రావు తీవ్ర ఆగ్రహం



తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డిపై మాజీ మంత్రి, బీఆర్ఎస్ సీనియర్ ఎమ్మెల్యే హరీశ్ రావు తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేశారు. హైదరాబాద్ శివారులోని కోహెడ పండ్ల మార్కెట్ భూములపై ముఖ్యమంత్రి కన్నుపడిందని ఆరోపించారు. ఎక్కడైనా భూములు కనిపిస్తే చాలు వాటిని అమ్మివేయడమే పనిగా పెట్టుకున్నారని ఆగ్రహం వ్యక్తం చేశారు. రంగారెడ్డి జిల్లాలోని కోహెడ పండ్ల మార్కెట్ స్థలాన్ని సబితా

## 9 మంది పోలీసులకు మరణశిక్ష

- తలా రెండు చొప్పున మరణదండనలు
- తమిళనాడులోని సాత్తాన్‌కుళం తండ్రీకొడుకుల లాక్‌పడెత్ కేసులో మదురై కోర్టు సంచలన తీర్పు
- బాధిత కుటుంబానికి ఆ 9 మంది 1.40 కోట్ల పరిహారం చెల్లించాలని ఆదేశాలు



తమ కస్టడీలో ఉన్న తండ్రి, కొడుకులను పోలీసులు అత్యంత పాశవికంగా కొట్టి హత్య చేసిన కేసులో తమిళనాడులోని మదురై

# పదిలమెలా?

రాజకీయ నేతల దృష్టి అంతా నియోజకవర్గాల పునర్విభజనపై కేంద్రీకృతమైంది. దీంతో ఇప్పటి వరకూ ఉన్న సమాచారానికి అనుగుణంగా సీనియర్ నాయకులు మండలాల వారీ బలాబలాలపై కూడికలు, తీసివేతల్లో మునిగిపోయారు. కొత్తవారికి అవకాశాలు పెరుగుతాయన్న ఆశతో ఔత్సాహికులు సైతం ఆ వైపు దృష్టి సారించారు. నియోజకవర్గాల వారీ ఓటర్ల సంఖ్యతో సంబంధం లేకుండా వరుస సంఖ్య ఆధారంగా మహిళా రిజర్వేషన్ అమలు చేయబోతున్నందున కొందరు సిట్టింగ్ ఎమ్మెల్యేలు, సీనియర్ నాయకులు పోటీ చేసే అవకాశం కోల్పోయే పరిస్థితి కనిపిస్తోంది.

దేశవ్యాప్తంగా లోక్‌సభ, శాసనసభ నియోజకవర్గాల పునర్విభజనకు రంగం సిద్ధమైంది. ప్రధానంగా ఆయా స్థానాలలో ఇప్పుడు ఉన్న ఓటర్ల సంఖ్యను తగ్గించి అటు లోక్‌సభ, ఇటు శాసనసభ సీట్లను పెంచేందుకు కేంద్రం చర్యలు చేపట్టింది. ఈనెల 16 నుంచి మూడురోజులపాటు జరిగే లోక్‌సభ సమావేశాలలో బిల్లును కూడా ఆమోదించబోతున్నారు. ఆ ప్రకారం రాష్ట్రంలో కూడా పార్లమెంటు, అసెంబ్లీ స్థానాలు భారీగా పెరగనున్నాయి. అలాగే 33శాతం మహిళా రిజర్వేషన్ కూడా అమలుకాబోతోంది.

**ప్రస్తుత జిల్లాల పరిధిలోనే..** పునర్విభజనకు జిల్లాల పరిధిని సరిహద్దులుగా తీసుకోరు. అయితే అసెంబ్లీ స్థానాలకు మాత్రం ప్రస్తుత జిల్లాల పరిధులకనుగుణంగానే పునర్విభజన చేయబోతున్నారు. ఆయా జిల్లాల పరిధిలోనే అసెంబ్లీ స్థానాలు ఏర్పాటవుతాయి తప్ప రెండు జిల్లాల ప్రాంతాలను కలిపి ఏర్పాటు చేయరు. దానికి అనుగుణంగా ఉమ్మడి ప్రకాశం జిల్లాలో ఒంగోలుతోపాటు మార్కాపురం లోక్‌సభ స్థానం వచ్చే అవకాశం స్పష్టంగా కనిపిస్తోంది. ప్రస్తుత ప్రకాశం జిల్లాలోని కందుకూరు నియోజకవర్గం నెల్లూరు లోక్‌సభ పరిధిలో ఉంది. భవిష్యత్తులో ఆ నియోజకవర్గం అక్కడే ఉంటుందా? లేక ఒంగోలులో కలుస్తుందా? అనేది ఇప్పుడే అంచనా వేయలేని పరిస్థితి. ప్రకాశం జిల్లా దర్శి నియోజకవర్గంలోని ప్రాంతాలు కొత్తగా ఏర్పడే మార్కాపురం లోక్‌సభ స్థానం పరిధిలోకి వెళ్తే ప్రస్తుతం బాపట్ల లోక్‌సభ స్థానంలో ఉన్న అద్దంకి, సంతనూతలపాడును కలిపి ఒంగోలు, కొండపి నియోజకవర్గాలతో ఒక లోక్‌సభ స్థానాన్ని ఏర్పాటు చేసే అవకాశం ఉంది. అప్పుడు అవసరానికి అనుగుణంగా కందుకూరు ఒంగోలు లోక్‌సభ స్థానంలోకి వస్తుందా? లేక కొత్తగా ఏర్పాటుకు అవకాశం ఉన్న కావలి లోక్‌సభలో కలుస్తుందా? అనేది వేచిచూడాలి.

**కొత్తగా మార్కాపురం లోక్‌సభ!** ప్రస్తుత ప్రకాశం జిల్లాలో కొత్తగా వచ్చే అసెంబ్లీ స్థానాలు, లోక్‌సభ పరిధిలో ఎంతమంది జనాభా ఉండాలి అనే అంశాన్ని దృష్టిలో ఉంచుకుని కందుకూరు ప్రాంతాన్ని ఒంగోలు లోక్‌సభలో చేరుస్తారా? లేక కొత్తగా ఏర్పడే కావలిలో కలుపుతారా? అనేది నిర్ధారణ అవుతుంది. ప్రస్తుత మార్కాపురం నియోజకవర్గంలో మరో కొత్త అసెంబ్లీ నియోజకవర్గం వచ్చినప్పటికీ దర్శి ప్రాంతాన్ని కూడా ఆ పార్లమెంటులో కలిపేందుకు అవకాశాలు లేకపోలేదు అంటున్నారు. మార్కాపురం లోక్‌సభ కొత్తగా ఏర్పడేందుకు అవకాశం ఉన్నందున దాని విస్తీర్ణం, జనాభా పెరిగితే గిద్దలూరు ప్రాంతాన్ని పూర్వం ఉన్నట్లు నంద్యాల లోక్‌సభలో కలిపేందుకు కూడా అవకాశాలు లేకపోలేదు.

**సిట్టింగ్‌లు, సీనియర్లకు పొంచి ఉన్న గండం**

మహిళా రిజర్వేషన్‌కు కేంద్రం పచ్చజెండా ఊపుతున్న నేపథ్యంలో వారికి అసెంబ్లీ, పార్లమెంటు స్థానాలు ఎలా కేటాయించాలి అనే విషయంపై తాజాగా ప్రభుత్వం ఓ నిర్ధారణకు వచ్చినట్లు తెలిసింది. అసెంబ్లీ, పార్లమెంట్ నియోజకవర్గాల పునర్విభజనకు 2011 జనాభా ప్రాతిపదికను తీసుకున్నప్పటికీ మహిళా రిజర్వేషన్‌కు ఆ విధానాన్ని అమలు చేయడం లేదు. ప్రస్తుతానికి ఉన్న నిబంధనల మేరకు పునర్విభజన ప్రక్రియను పూర్తిచేసేందుకు రాష్ట్రాల వారీ కమిటీలను ఏర్పాటు చేస్తారు. ఆ కమిటీలో రాష్ట్రానికి సంబంధించిన ఒక ఎంపీ, ఎమ్మెల్యేకు కూడా అవకాశం ఇస్తారు. అలాగే 33 శాతం మహిళా రిజర్వేషన్ అమలుకు మాత్రం మహిళా జనాభాను ప్రాతిపదికగా తీసుకోరు. రాష్ట్రంలో ఉన్న అసెంబ్లీ, పార్లమెంట్ స్థానాలకు ముందు వరుస క్రమంలో నెంబర్లు కేటాయిస్తారు. ఆ తర్వాత దళితులు, గిరిజనులకు రిజర్వ్ కావాల్సిన స్థానాలను ఆయా నియోజకవర్గాలలో జనాభా ప్రాతిపదికన నిర్ధారించి వాటిని పక్కనపెడతారు. ఆ తర్వాత జనరల్ కేటగిరీలో ఉన్న అసెంబ్లీ స్థానాలలో వరుస క్రమంలో మొదటి అసెంబ్లీ స్థానానికి డ్రా తీస్తారు. అందులో స్థానం మహిళకు దక్కితే ఆ తర్వాతి వరుస సంఖ్యలోని రెండు స్థానాలను జనరల్‌కు ఉంచుతారు. తిరిగి నాల్గో స్థానాన్ని మహిళకు రిజర్వ్ చేస్తారు. అలా వరుస క్రమంలో ప్రతి మూడు స్థానాలలో ఒకటి మహిళకు రిజర్వ్ అవుతుంది. అలాగే దళితులకు, గిరిజనులకు కేటాయించిన స్థానాలకు కూడా ఇదే పద్ధతి అవలంబిస్తారు. పార్లమెంట్ స్థానాలలో కూడా మహిళా రిజర్వేషన్‌కు కేటాయించే సీట్లకు ఇదే పద్ధతి అవలంబించబోతున్నారు. చివరి వరకు ప్రభుత్వం చేర్పులు, మార్పులు చేయకుండా ఇదే పద్ధతిని అవలంబిస్తే మహిళలకు రిజర్వ్ అయ్యే స్థానంలో ఉన్న సిట్టింగ్‌లు, సీనియర్‌లు ఎవరైనా స్థానం కోల్పోక తప్పదు.

**సీనియర్ల కూడికలు, తీసివేతలు**

కొత్తగా ఏర్పడే నియోజకవర్గాలలో 1.50 లక్షల మంది జనాభా ఉంటే సరిపోతుంది. అదీ 2011 జనాభా లెక్కల ప్రకారం. దీంతో ఇప్పుడున్న ఎమ్మెల్యేలు, మాజీలు, ఇతర సీనియర్లు ఆయా నియోజకవర్గాలలో మండలాల వారీ 2011 జనాభా లెక్కలపై దృష్టి సారించారు. అలాగే వ్యక్తిగతంగా తమకు, వారు ప్రాతినిథ్యం వహించే పార్టీకి ఆయా మండలాల వారీ ఉండే బలాబలాలపై కూడా అంచనాలు వేసుకుంటున్నారు. తదనుగుణంగా తమ అభిప్రాయాన్ని వారు ప్రాతినిథ్యం వహించే పార్టీల రాష్ట్ర నాయకుల దృష్టికి తీసుకెళ్లి తమ నియోజకవర్గంలో సదరు మండలాలు ఉండేలా చూడాలని కోరేందుకు ఈ ప్రయత్నం చేస్తున్నారు. కాగా ఉమ్మడి ప్రకాశం జిల్లాలో ఒక లోక్‌సభ స్థానంతోపాటు ఐదు లేక ఆరు అసెంబ్లీ స్థానాలు పెరగబోతున్నాయి. అలాగే మహిళలకు మూడు అసెంబ్లీ స్థానాలు రిజర్వ్ అవబోతున్నాయి. దళితులకు రిజర్వ్ అయ్యే స్థానాల సంఖ్య ప్రస్తుతం ఉన్నట్లు మూడుగానే ఉండే అవకాశం ఉంది. ఒక అంచనా మేరకు గిరిజనులకు కూడా ఒక నియోజకవర్గం రిజర్వ్ అయ్యే అవకాశం లేకపోలేదు. దీంతో రాజకీయ ఔత్సాహికులకు కూడా అవకాశాలు పెరగబోతున్నాయి.

# నేచర్ క్యూర్‌లో ఈట్ రైట్ మేళా

పాలు, పండ్లు, కాయగూరలు, మసాల దినుసులు, చిరుధాన్యాలు, టీ పౌడర్ , పప్పు దినుసుల్లో కల్తీని ఎలా గుర్తించాలో తెలుపుతూ ఫుడ్ సేఫ్టీ అధికారులు స్టాల్స్ ఏర్పాటు చేశారు. ఆహార పదార్థాల్లో జరిగిన కల్తీని ఎలా గుర్తించాలో, ఫుడ్ సేఫ్టీ అధికారులు, సైంటిస్టులు మంత్రికి వివరించారు. ఆయా పద్ధతులను ప్రజల్లోకి తీసుకెళ్లి, వారికి అవగాహన కలిగేలా విస్తృతంగా ప్రచార కార్యక్రమాలు నిర్వహించాలని ఈ సందర్భంగా ఆరోగ్యశాఖ అధికారులకు మంత్రి సూచించారు. ఇప్ప పువ్వుతో లడ్డులు, ఇతర ఆహార పదార్థాలను తయారు చేసి.. సక్సెస్‌ఫుల్‌గా బిజినెస్ రన్ చేస్తున్న మహిళా సంఘం సభ్యురాలిని మంత్రి ప్రత్యేకంగా అభినందించారు. కోటి మంది మహిళలను కోటీశ్వరులను చేయడమే లక్ష్యంగా ప్రభుత్వం అమలు చేస్తున్న, ఇందిరా మహిళా శక్తి కార్యక్రమాన్ని ఈ సందర్భంగా మంత్రి గుర్తు చేశారు. స్టాళ్ల సందర్శన అనంతరం జరిగిన సభలో స్ట్రీట్ ఫుడ్ వెండర్స్‌కు మంత్రి రిజిస్ట్రేషన్ సర్టిఫికెట్లు అందించారు. ఫుడ్ సేఫ్టీ నిబంధనలు పాటిస్తూ, ఆహార నాణ్యత ప్రమాణాలు పాటిస్తున్న పలు హోటళ్లు, రెస్టారెంట్ల ప్రతినిధులకు హైజీన్ సర్టిఫికెట్లను మంత్రి అందజేశారు. ఫుడ్ సేఫ్టీ – న్యూట్రీషియస్ ఫుడ్ ట్రైనింగ్‌లో పాల్గొన్న వారికి పార్టిసిపేషన్ సర్టిఫికెట్లు అందజేశారు. అనంతరం మంత్రి మాట్లాడుతూ.. ఏం తినాలో, ఎంత తినాలో తెలుసుకోవడం ఎంత ముఖ్యమో, మనం తింటున్న ఆహార నాణ్యత గురించి తెలుసుకోవడం కూడా అంతే ముఖ్యం అని పేర్కొన్నారు. 'మంచి ఆహారపు అలవాట్ల గురించి, ఆరోగ్యకరమైన ఆహార పదార్థాల గురించి తెలుసుకోవడానికి ఈట్ రైట్ మేళా వంటి కార్యక్రమాలు ఇందుకు ఎంతో దోహదపడుతాయి. ఆరోగ్యం బాగున్నప్పుడే, జీవితం ఆనందంగా ఉంటుందన్న విషయాన్ని బిజీ లైఫ్‌లో పడి మనం మర్చిపోతున్నాం. డబ్బు, ఉద్యోగం, సౌకర్యాలు అన్నీ ఉన్నా? ఆరోగ్యం లేకపోతే వాటికి విలువ ఉండదు. ఇటీవలి కాలంలో మన ఆహారపు అలవాట్లు మారిపోయాయి. బయట ఆహారం, ప్రాసెస్డ్ ఫుడ్ వినియోగం పెరిగింది. దీంతో పాటు, శారీరక శ్రమ, ఫిజికల్ యాక్టివిటీ తగ్గిపోయింది. ఇది ఆందోళన కలిగించే విషయం. రోజూ కనీసం 30 నిమిషాలైనా వ్యాయామం చేయడం చాలా అవసరం. వాకింగ్, యోగా, గేమ్స్... ఏదైనా ఒకటి మన నిత్య జీవితంలో భాగం కావాలి. శరీరం కదిలితేనే ఆరోగ్యం బాగుంటుంది. శారీరక ఆరోగ్యం మాత్రమే కాదు.. మానసిక ప్రశాంతత కూడా అంతే ముఖ్యమైనది. ఈ రోజుల్లో ఒత్తిడి, ఆందోళన ఎక్కువవుతున్నాయి. సమయానికి తినకపోవడం, నిద్రలేమి, వ్యాయామం లేకపోవడం వంటివన్నీ మన మనసుపై కూడా ప్రభావం చూపుతున్నాయి. సరైన ఆహారం, వ్యాయామం, మంచి నిద్ర ఉంటేనే మనిషి సంపూర్ణ ఆరోగ్యంతో ఉంటారు. ఈ పరిస్థితుల్లో, 'ఈట్ రైట్' అనే భావన చాలా కీలకం. మనము తినే ఆహారమే, మన ఆరోగ్యంపై ప్రభావం చూపుతుంది కాబట్టి, ఏం తినాలో, ఎక్కడ తినాలో ప్రజలు తెలుసుకోవాలి. వీలైనంత వరకూ ఇంట్లో వండిన ఆహార పదార్థాలనే తినడం మంచిది. ఆహారంతో పాటు ప్రతిరోజు వ్యాయామం చేయాలి, మనసుకు ప్రశాంతత కలిగించే జీవనశైలిని అలవరచుకోవాలి. ఆహార కల్తీ జరుగుతున్నట్టు మీ దృష్టికి వస్తే, వెంటనే పోలీసులకు లేదా ఫుడ్ సేఫ్టీ అధికారులకు లేదా ఆరోగ్యశాఖ అధికారులకు సమాచారం ఇవ్వండి. తక్షణమే కఠిన చర్యలు తీసుకునే బాధ్యత మాది.' అని మంత్రి ప్రజలకు సూచించారు.

# నీటిని దాచుకోవడం నేర్చుకోవాలి

నిలబడిన నీటిని నిల్వ చేయాలి.. జలాశయాలు నింపేందుకు ప్రయత్నించాలన్నారు. ఇంకుడు గుంతలు, చెక్ డ్యామ్‌లు, తుంపర సేద్యం, సూక్ష్మసేద్యం వంటివి గతంలో చేపట్టామని చంద్రబాబు వివరించారు. నీటి కుంటలు, కాలువలు, చెరువుల్లో మట్టి తీసి పొలాల్లో వేశామని ఏపీ సీఎం గుర్తు చేశారు. నీటి భద్రతా కార్యక్రమంలో భాగస్వామ్యం కావాలని రైతులు, సాగునీటి సంఘాలకు సూచించారు. మైక్రో ఇరిగేషన్‌లో తాము చేసింది.. దేశం మొత్తం అనుసరించిం దని అన్నారు. ప్రస్తుతం మైక్రో ఇరిగేషన్‌లో రూ.1,031 కోట్లు ఖర్చు చేస్తూ దేశంలో నంబర్ వన్‌గా ఉన్నామన్నారు. గతంలోనే ఇంకుడుగుంతలు, పంటకుంటలు తవ్వించాం. ఎన్టీఆర్ జలసిరి, నీరు–మీరు, నీరు ప్రగతి తీసుకువచ్చాం. మైక్రో ఇరిగేషన్‌లో దేశంలోనే నంబర్ వన్‌గా ఉన్నాం. రాయలసీమలో 63 శాతం పంటలను మైక్రో ఇరిగేషన్ కిందికి తీసుకొచ్చాం. మైక్రో, డ్రిప్ ఇరిగేషన్ వల్ల రాయలసీమ హార్టీకల్చర్ హబ్‌గా తయారైంది. వచ్చే ఏడాది గోదావరి పుష్కరాల కంటే ముందే పోలవరాన్ని పూర్తి చేస్తాం. పెండింగ్ సాగునీటి ప్రాజెక్టులన్నింటినీ పూర్తి చేస్తాం. రాష్ట్రంలోని జలాశయాలన్నీ జలకళ సంతరించుకున్నాయి. నీటిని నిల్వ చేసుకుంటే చాలు.. అదే సంపద సృష్టిస్తుందని చంద్రబాబు అన్నారు. గత ఏడాది వేసవి ముందు 8, వేసవి తర్వాత 3 మీటర్ల మేర భూగర్భ జలాలు ఉన్నాయని పేర్కొన్నారు. జిల్లాలో గతంలో 13 మీటర్ల మేర ఉంటే.. ప్రస్తుతం అవి 11 మీటర్లే ఉన్నాయని తెలిపారు. వర్షాకాలం కంటే ముందు 6 మీటర్ల లోతు, ఆ తర్వాత 3 మీటర్ల కంటే తక్కువగా నీరు చూడాల్సి ఉందని ఏపీ సీఎం చంద్రబాబు తెలిపారు. అలా చేయగలిగితే రాష్ట్రంలో నీటి ఎద్దడి అనేది ఉండదన్నారు.

రాయలసీమలోనూ ప్రతీ ఎకరాకు నీరు ఇచ్చే బాధ్యత తనదని ఈ సందర్భంగా ఆయన ప్రకటించారు. రాష్ట్రవ్యాప్తంగా ఒక్క ఖరీఫ్‌కు 547 టీఎంసీలు, రబీకి 343 టీఎంసీలు నీరు అవసరమవుతుందని సీఎం చంద్రబాబు తెలిపారు.

పరిశ్రమలకు 28, తాగు నీటికి 158 టీఎంసీల చొప్పున మొత్తంగా 1,300 టీఎంసీల వరకూ మనకు అవసరం అవుతాయని వివరించారు. ఈ ఏడాదిలో 74 టీఎంసీల నీరు అనంతపురం వరకూ తీసుకు వచ్చామని ఆయన గుర్తు చేశారు. గత పాలకులు మనకు అడ్రస్ లేకుండా చేశారంటూ వైసీపీపై సీఎం చంద్రబాబు నిప్పులు చెరిగారు. ఇప్పుడు మీ రాజధాని ఏదంటే అమరావతి అని గర్వంగా చెప్పే రోజు వచ్చిందని ఆయన సంతోషం వ్యక్తం చేశారు. గతంలో రాజధాని విషయంలో మూడు ముక్కలాట ఆడారని.. ఇక మనకు ఒక్కటే రాజధాని నగరం అని పేర్కొన్నారు.మావిగన్ అంటూ పిచ్చి మాటలు మాట్లాడుతున్నారని వైకాపాపై సీఎం చంద్రబాబు విరుచుకుపడ్డారు. వారికి మావిగన్ పిచ్చి ముదిరిందని మండిపడ్డారు. రాష్ట్రంపై పగబట్టారు.. ఇష్టానుసారం మాట్లాడుతున్నారు. అమరావతి దేవతల రాజధాని.. పేరు పలికితే పుణ్యం వస్తుంది. అమరావతి పేరు పలకడం ఇష్టం లేకపోతే ఇంట్లోనే ఉండండి. రాష్ట్రానికి ఒకే రాజధాని.. అది అమరావతి అని సీఎం స్పష్టం చేశారు. పార్లమెంటులో 50 పార్టీలు ఉంటే అందులో వైసీపీ మినహా 49 పార్టీలు రాజధాని అమరావతికి మద్దతు పలికాయని సీఎం చంద్రబాబు వివరించారు. ఒక్క దిక్కు మాలిన వైసీపీ మాత్రమే రాష్ట్రానికి ద్రోహం చేసిందని ఆగ్రహం వ్యక్తం చేశారు.

పిచ్చి ముదిరి మావిగన్ అనే పేరు తెరపైకి తెచ్చారని వైసీపీ అధినేతపై సీఎం చంద్రబాబు మండిపడ్డారు. రాజధాని అమరావతి అని పలకడానికి కూడా ఇష్టం లేని వ్యక్తులు మావిగన్ అంటున్నారని సీఎం చంద్రబాబు వ్యంగ్యంగా అన్నారు. బాబాయిని చంపి తన చేతిలో కత్తి పెట్టిన వాళ్లు ఎలాంటి రాజకీయమైనా చేస్తారంటూ వైసీపీ నేతల వైఖరిని ఈ సందర్భంగా సీఎం చంద్రబాబు ఎండగట్టారు. రాజధాని అమరావతి పనులు వేగంగా జరుగుతుంటే.. అవి చూసి సహించలేకే ఈ విమర్శలు చేస్తున్నారని తెలిపారు. రాష్ట్రానికి పెట్టుబడులు,

ఉద్యోగాలు వస్తుంటే ఓర్వలేకపోతున్నారని వైసీపీ నేతల తీరుపై ఏపీ సీఎం ఆగ్రహం వ్యక్తం చేశారు. ఆడబిడ్డల జోలికి వస్తే వారికి అదే చివరి రోజు అవుతుందని హెచ్చరించారు. దేవాలయాలపై దాడులు చేసి తిరిగి ప్రభుత్వంపై ఎదురుదాడి చేస్తున్నారంటూ వైసీపీ నేతల తీరుపై మండిపడ్డారు. తిరుమలలో శ్రీవారి ప్రసాదాన్ని కల్తీ నెయ్యితో ఘోర అపచారం చేశారని ఆవేదన వ్యక్తం చేశారు. జలధారతో ప్రతి ఎకరానికీ జలహారతి ఇచ్చేలా కార్యాచరణ చేపడదామని ప్రజలకు సీఎం చంద్రబాబు స్పష్టం చేశారు. కార్యక్రమంలో మంత్రులు పయ్యావుల కేశవ్, నిమ్మల రామానాయుడు, స్థానిక నేతలు పాల్గొన్నారు.

## ఐదేళ్ల పదవీకాలంలోపు అర్హులందరికీ తులం బంగారం

కేరళ అసెంబ్లీ ఎన్నికల నేపథ్యంలో సోమవారం ఆ రాష్ట్రంలో కాంగ్రెస్ తరఫున మంత్రి శ్రీధర్‌బాబు ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా.. తెలంగాణలో కాంగ్రెస్ ప్రభుత్వం అమలు చేస్తున్న పథకాల్ని వివరించారు. ఇప్పటికే మహిళలకు ఉచిత ఆర్టీసీ బస్సు సౌకర్యం, రూ.500లకే గ్యాస్ సిలిండర్, రైతు రుణమాఫీ పథకాలను విజయవంతంగా అమలు చేస్తున్నామని గుర్తు చేశారు. కాంగ్రెస్ పార్టీ హామీలు ప్రతిపక్ష పార్టీ బీఆర్‌ఎసలా ఉండవని, చెప్పింది తప్పకుండా చేసి చూపుతామని మంత్రి శ్రీధర్ బాబు పేర్కొన్నారు.

## సీఎం విజయన్ ఏమైనా దైవాంశ సంభూతుడా?:

ఈ పరిణామం బీజేపీ, లెఫ్ట్ నేతల మధ్య ఉన్న రాజకీయ ఒప్పందాన్ని బలపరుస్తోందని పేర్కొన్నారు. కేరళ పర్యటనల్లో ప్రధాని మోదీ మతపరమైన అంశాలు మాట్లాడతారని, కానీ శబరిమల స్మగ్లింగ్ వ్యవహారంపై ఎందుకు మౌనంగా ఉంటున్నారని ఆయన ప్రశ్నించారు. వామపక్షాలకు సహాయం చేసేందుకే మోదీ ఇలా వ్యవహరిస్తున్నారని ఆరోపించారు. రాష్ట్రవ్యాప్తంగా కేవలం విజయన్ ఫొటోలతో ఉన్న పోస్టర్లను ప్రస్తావిస్తూ, పాలన అంతా ఒక్కరే చేస్తున్నారనే అభిప్రాయాన్ని కల్పించడం రాజకీయ అహంకారమని రాహుల్ వ్యాఖ్యానించారు. ఈ తరహా ఏకవ్యక్తి నాయకత్వం ప్రధాని మోదీ, కేంద్ర హోం మంత్రి అమిత్ షా, అసోం సీఎం హిమంత బిశ్వ శర్మల పాలనలో కనిపిస్తుందని అన్నారు. కేరళలో పాలన సాగించేందుకు విజయన్ ఒక్కరే సమర్థుడని ప్రచారం చేసుకోవడం ప్రజలను అవమానించడమేనని రాహుల్ అన్నారు. వినయం, ప్రజల సానుభూతి ఉన్న ఎందరో నాయకులు రాష్ట్రంలో ఉన్నారని, ప్రజాస్వామ్య నాయకత్వానికి అణకువ అవసరమని హితవు పలికారు. కేరళలో అసలైన పోరాటం యూడీఎఫ్‌కు, బీజేపీ–ఎల్‌డీఎఫ్ కూటమికి మధ్యేనని ఆయన స్పష్టం చేశారు.

## రాజకీయ ఉనికి కోసం వైసీపీ నాయకుల పాట్లు

రాజకీయ ఉనికి కోసం ఆ పార్టీ అధినేత జగన్మోహన్‌రెడ్డి నుంచి ఆ పార్టీ నాయకులు వరకు పడరాని పాట్లు పడుతున్నారని రాష్ట్ర మంత్రులు బీసీ జనార్దన్‌రెడ్డి, అచ్చెన్నాయుడు విమర్శించారు. సోమవారం శ్రీకాకుళం జిల్లా సంతబొమ్మాళి మండలం మూలపేట పోర్టు సందర్శన అనంతరం విలేకరుల సమావేశంలో వారు మాట్లాడారు. 'నాడు జగన్మోహన్‌రెడ్డి అసెంబ్లీ సాక్షిగా అమరావతి రాజధానిని ఒప్పుకున్నారు. అధికారంలోకి వచ్చిన తరువాత మాటమార్చారు. ఇప్పుడు జగన్ కొత్త డ్రామాకు తెరలేపాడు. వైసీపీకి ఇక అధికారం కలగానే మిగిలిపోతుంది. ఒక పత్రికను అడ్డం పెట్టుకుని లేనిపోని ఆరోపణలు చేస్తున్నారు. జగన్ విధ్వంసానికి పాల్పడే నాయకుడు. ఆయన ఏనాడైనా ప్రజా సమస్యలను పట్టించుకున్నాడా? ప్రతి మూడు నెలలకొకసారి సీఎం చంద్రబాబు పోర్టుల అభివృద్ధిపై సమీక్షిస్తున్నారు. వైసీపీ ఉత్తరాంధ్ర నాయకులు మూలపేట పోర్టుపై రాజకీయం చేస్తున్నారు. కూటమి ప్రభుత్వం హయాంలో ఈ పోర్టు పనులు ఇప్పటికు 76 పూర్తయ్యాయి. ఈ ఏడాది ఆఖరుకు మూలపేట పోర్టు పనులు పూర్తవుతాయి' అని మంత్రులు పేర్కొన్నారు.

# 9 మంది పోలీసులకు మరణశిక్ష

కోర్టు సంచలన తీర్పు వెలువరించింది. ఈ కేసులో దోషులుగా తేలిన తొమ్మిది మంది పోలీసు అధికారులకు రెండేసి మరణశిక్షలు విధించింది. అంతేగాక బాధిత కుటుంబసభ్యులకు దోషులైన ఆ పోలీసు అధికారులు 1.40 కోట్ల నష్టపరిహారం కింద చెల్లించాలని స్పష్టం చేసింది.

ఈ మేరకు ఫస్ట్ అడిషనల్ డిస్ట్రిక్ట్ అండ్ సెషన్స్ కోర్టు జడ్జి జి.ముత్తుకుమరన్ సోమవారం తీర్పు ఇచ్చారు. ఇది అరుదైన కేసుల్లోనే అత్యంత అరుదైన కేసు అని ఈ సందర్భంగా జడ్జి వ్యాఖ్యానించారు. శాంతిభద్రతలను రక్షించాల్సిన పోలీసులే చట్టానికి వ్యతిరేకంగా ప్రవర్తించారని ఆగ్రహం వ్యక్తం చేశారు. గతంలో ఏవిధమైన నేరచరిత్ర లేని తండ్రీ కొడుకులు జయరాజ్ (58), బెనిక్స్ (31)లను పోలీసులు కస్టడీలో దారుణంగా కొట్టారని చెప్పారు. సెక్షన్ 342, 195, 211, 218, 302 రెడ్‌విత్ 109, 34 ఐపీసీ సెక్షన్ల కింద నమోదైన ఈ కేసులో మొత్తం 9మంది పోలీసు అధికారులను దోషులుగా తేలుస్తూ మార్చి 23న కోర్టు తీర్పు చెప్పింది.

**లాక్‌డౌన్‌లో షాపులు తెరవడంతోనే..** తమిళనాడులోని తూత్తుకుడి జిల్లా సాత్తాన్‌కుళంలో 2020 జూన్ 19న తండ్రీ కొడుకులు జయరాజ్, బెనిక్స్‌లను పోలీసులు అదుపులోకి తీసుకుని స్టేషన్‌కు తరలించారు. వాళ్లు చేసిన తప్పేమిటంటే.. కొవిడ్ సమయంలో అనుమతించిన లాక్‌డౌన్ నిబంధనలను మించి వారి సెల్‌ఫోన్‌ల షాప్ తెరిచి ఉంచడమే. తండ్రీ కొడుకులపై పలు సెక్షన్ల కింద కేసు నమోదు చేసిన పోలీసులు విచారణ పేరుతో వారిని రాత్రంతా లాకప్‌లో ఉంచి పాశవికంగా కొట్టారు. దీంతో తీవ్రంగా గాయపడిన ఇద్దరినీ మరునాడు కోవిల్‌పట్టి సబ్‌జైలులో పెట్టారు. స్పృహలేని స్థితిలో ఉన్న ఆ ఇద్దరినీ జూన్ 22వ తేదీన కోవిల్‌పట్టి ప్రభుత్వాసుపత్రికి తరలించగా, అదే రోజు బెనిక్స్, 23వ తేదీన జయరాజ్ కన్నుమూశారు. ఈ ఘటన దేశవ్యాప్తంగా సంచలనం సృష్టించింది. పోలీసుల దారుణకాండను ప్రజలంతా ఖండించారు. వాణిజ్య సంఘాలు నిరసనలు, ఆందోళనలు చేపట్టాయి. ఈ నేపథ్యంలో 10 మంది పోలీసులపై కేసు నమోదైంది. ఈ అంశాన్ని మద్రాస్ హైకోర్టు మదురై బెంచ్ సుమోటోగా తీసుకుంది. కేసులో ప్రాథమిక సమాచారం మేరకు పోలీసులపై హత్యానేరం మోపడానికి తగిన ఆధారాలు ఉన్నాయని సుమోటో విచారణ సందర్భంగా హైకోర్టు వ్యాఖ్యానించింది. కేసుకు సంబంధించిన ఆధారాలు కూడా చెరిపేయడానికి పోలీసులు ప్రయత్నించారని చెప్పింది. తక్షణం కేసు దర్యాప్తును చేపట్టాలని డీఎస్పీని, సీబీసీఐడీని కోర్టు ఆదేశించింది. ఆ తర్వాత దర్యాప్తు సక్రమంగా జరగడానికి కేసును రాష్ట్ర ప్రభుత్వం సీబీఐకి అప్పగించింది. ఈ వ్యవహారంలో దర్యాప్తు చేపట్టిన సీబీఐ... పోలీసు ఇన్‌స్పెక్టర్ శ్రీధర్, సబ్ ఇన్‌స్పెక్టర్లు బాలకృష్ణన్, రఘుగణేశ్, పాల్‌దురై, హెడ్ కానిస్టేబుల్ మురుగన్, కానిస్టేబుళ్లు ముత్తురాజా, చెల్లదురై, థామస్ ఫ్రాన్సిస్, వెయిల్‌ముత్తు, సామిదురైలను అదే ఏడాది చివరలో అరెస్టు చేసి, మదురై కేంద్ర కారాగారానికి తరలించింది. అనంతరం ఎస్సై పాల్‌దురై కరోనాతో జైల్లోనే మృతిచెందాడు.

**పైశాచికంగా కొట్టారు** హైకోర్టు పర్యవేక్షణలో సాగిన ఈ కేసు విచారణలో 1,500 పేజీలతో కూడిన చార్జిషీటును సీబీఐ దాఖలు చేసింది. బాధితుల ఒంటిపై ఉన్న గాయాలు దారుణంగా ఉన్నాయని తీర్పు పాఠం చదివిన సందర్భంగా జడ్జి పేర్కొన్నారు. అవి సహజమైనవి కావన్నారు. ఆ గాయాలతోనే వారు మృతి చెందారని స్పష్టం చేశారు. ఆ గాయాలు బాధితులే స్వయంగా చేసుకున్నారన్న వాదనను జడ్జి నిర్ద్వంద్వంగా తోసిపుచ్చారు. మళ్లీ మళ్లీ కొట్టడం వల్లే అంత ఘోరంగా గాయాలు అయ్యాయని పోస్టుమార్టం నివేదిక వెల్లడించినట్లు చెప్పారు. జయరాజ్ గుండె సంబంధిత రోగి అయినా కూడా ఆయన మృతికి ఆ జబ్బు కారణం కాదని, పోలీసులు పదేపదే చితకబాదడమే కారణమని జడ్జి స్పష్టం చేశారు. ఈ సందర్భంగా జడ్జి తీవ్రంగా స్పందించారు. "ఇది సాధారణ నేరం కాదు. కేవలం చిన్నపాటి నిబంధనలు ఉల్లంఘించారన్న ఏకైక కారణంతో, నిరాయుధులైన ఆ ఇద్దరినీ ఒక రాత్రంగా పోలీసు స్టేషన్‌లో ఉంచి, బట్టలూడదీసి విచక్షణారహితంగా, పైశాచికంగా దాడి చేశారు. కక్షసాధింపు చర్యగా ఈ ఘటన కనిపిస్తోంది. తండ్రీకొడుకులకు పెట్టిన చిత్రహింసల గురించి చదువుతుంటే తీవ్ర దిగ్భ్రాంతికలుగుతోంది. స్టేషన్‌లో రాత్రి 7.40 నుంచి మరునాడు వేకువజామున 3 గంటల వరకు లాఠీలతో తీవ్రంగా కొట్టినట్లు తేలింది. లాకప్ గోడలకు కూడా రక్తపు చారలు అంటిఉన్నాయంటే పరిస్థితి గ్రహించవచ్చు. ఈ కేసు అరుదైన కేసుల్లో అత్యంత అరుదైనది. పోలీసుల్లో ఎవరు ఎక్కువ చిత్రహింసలు పెట్టారన్న వ్యత్యాసం చూడాల్సిన అవసరం లేదు. ప్రస్తుత దోషులకు కేవలం యావజ్జీవ కారాగారశిక్షతో సరిపెడితే.. ఇలాంటి నేరాలకు పాల్పడేవారికి భయం లేకుండా పోతుంది" అని పేర్కొన్నారు. పోలీసుల నుంచి వసూలు చేసిన జరిమానాను మృతుడు బెనిక్స్ మాతృమూర్తికి అందజేయాలని న్యాయాధికారి తన తీర్పులో ఆదేశించారు. కాగా, 2022 నుంచి ఇప్పటి వరకూ తమిళనాడు పోలీసులు చిత్రహింసలకు 24 మంది బలయ్యారు. ఇందులో 17 ఏళ్ల బాలుడు కూడా ఉండడం గమనార్హం.

## క్రూడాయిల్ ధరలను భారీగా పెంచిన సౌదీ అరేబియా

పశ్చిమాసియాలో ఉద్రిక్తతల నేపథ్యంలో, చమురు ధరలకు రెక్కలు వస్తున్నాయి. తాజాగా సౌదీ అరేబియా క్రూడాయిల్ ధరలను పెంచింది. మే నెలకు గాను బెంచ్ మార్క్ ధర కంటే 19.50 డాలర్ల అధిక ధరకు ఆసియా రిఫైనరీలకు విక్రయిస్తోంది. అమెరికా–ఇజ్రాయెల్, ఇరాన్ యుద్ధం నేపథ్యంలో హర్మూజ్ జలసంధిని ఇరాన్ మూసివేసింది. దీనితో అంతర్జాతీయంగా క్రూడాయిల్ ధరలు 50 శాతం కంటే ఎక్కువగా పెరిగాయి. పరిణామాలను ఎప్పటికప్పుడు గమనిస్తున్న సౌదీ అరేబియా, ప్రస్తుత ఉద్రిక్త పరిస్థితులు కొనసాగే అవకాశాలు ఉండటంతో క్రూడ్ ధరలను పెంచింది. ఆసియా కొనుగోలుదారులకు సౌదీ ఆరామ్‌కో అధిక ధరకు విక్రయిస్తోందని బ్లూమ్‌బర్గ్ వార్తా కథనం పేర్కొంది. మే నెలలో చమురు ఉత్పత్తి కోటాను రోజుకు 2,06,000 బ్యారెళ్ల మేర పెంచడానికి చమురు ఎగుమతి దేశాల సమాఖ్య ఒపెక్–ప్లస్ దేశాలు అంగీకరించినట్లు తెలుస్తోంది. ప్రస్తుత యుద్ధ పరిస్థితుల్లో ఒపెక్ కీలక సభ్య దేశాలు చమురు ఉత్పత్తిని పెంచే పరిస్థితుల్లో లేవు. ఒపెక్ సభ్యదేశాలైన సౌదీ అరేబియా, యూఏఈ, కువైట్, ఇరాక్ నుంచి చమురు ఎగుమతులు నిలిచిపోయాయి. క్షిపణి, డ్రోన్ దాడుల వల్ల గల్ఫ్ ప్రాంతాల్లో కూడా మౌలిక సదుపాయాలు తీవ్రంగా దెబ్బతిన్నాయి.

## సీఎం రేవంత్ రెడ్డిపై హరీశ్ రావు తీవ్ర ఆగ్రహం

ఇంద్రారెడ్డితో కలిసి హరీశ్ రావు పరిశీలించారు.ఈ సందర్భంగా మీడియాతో మాట్లాడుతూ, ప్రభుత్వాలు రైతుల కోసం పనిచేయాలి తప్ప దళారుల కోసం కాదని అన్నారు. బీఆర్ఎస్ హయాంలో మార్కెట్ భూసేకరణలో భాగంగా రూ.10 కోట్లు రైతులకు ఇప్పించామని, కోహెడలో ప్రపంచ అతిపెద్ద ఫ్రూట్ మార్కెట్ కట్టాలని భావించామని తెలిపారు. వెయ్యి కోట్ల రూపాయలతో డీపీఆర్ తయారు చేశామని, వందేళ్లను దృష్టిలో పెట్టుకుని మార్కెట్‌కు రూపకల్పన చేసినట్లు తెలిపారు.

# రైతు కు ఇచ్చే సబ్సిడీలు, మహిళా రుణాలపై ఆరా





## మార్కెట్ యార్డ్ షాపులను వెంటనే ప్రభుత్వానికి అప్పగించాలి

### టెక్కె ప్రాంతంలో మంత్రి ఫరూక్ ఆకస్మిక తనిఖీ

**నంద్యాల సిటీ బ్యూరో ఏప్రిల్ 6 ( నంది పత్రిక )** నంద్యాల పట్టణంలోని టెక్కె ప్రాంతంలో ఉన్న వివిధ సహకార సంస్థలను ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర న్యాయ మరియు మైనార్టీ సంక్షేమ శాఖ మంత్రి వర్యులు ఎన్ఎండి ఫరూక్ సోమవారం సందర్శించారు. ఈ సందర్భంగా ఆయన శిల్పా సూపర్ మార్కెట్, శిల్పా మహిళా సహకార్, శిల్పా రైతు సమాఖ్య మరియు నంది రైతు సమాఖ్యలను నంద్యాల మార్కెట్ యార్డ్ చైర్మన్ గుంటుపల్లి హరిబాబు ఆధ్వర్యంలో మంత్రి వర్యులు ఎన్ఎండి ఫరూక్ స్వయంగా తనిఖీ చేశారు. మంత్రి ఫరూక్ షాపులన్నింటినీ కలియతిరుగుతూ, రైతులకు అందిస్తున్న సబ్సిడీలు, మహిళలకు మంజూరు చేస్తున్న రుణాలు మరియు సామాన్య ప్రజలకు నిత్యవసర సరుకులపై ఇస్తున్న డిస్కౌంట్ల వివరాలను అడిగి తెలుసుకున్నారు. ప్రస్తుతం ఈ షాపుల లీజు గడువు ముగిసినందున, వాటిని నిర్వహిస్తున్న వారు వెంటనే మార్కెట్ యార్డ్‌కు షాపులను అప్పగించాలని మంత్రి ఫరూక్ ఆదేశించారు. "ప్రస్తుతం ఒక్కో షాపుకు కేవలం రూ. 2,700 మాత్రమే అద్దె చెల్లిస్తున్నారు, ఇది వాస్తవ మార్కెట్ ధర కంటే చాలా తక్కువ. ఇదే ప్రాంతంలో ఎదురుగా ఉన్న షాపుల అద్దె రూ. 15,000 నుండి రూ. 20,000 వరకు ఉందని . ప్రభుత్వ ఆదాయానికి గండి పడకుండా ఉండేందుకు వీటిని వెంటనే హ్యాండోవర్ చేయాలి" అని ఆయన స్పష్టం చేశారు. ప్రభుత్వ నిబంధనల ప్రకారం మార్కెట్ యార్డ్ ఆస్తులను సక్రమంగా వినియోగించుకోవాలని, లీజుదారులు సహకరించాలని ఈ సందర్భంగా మంత్రి ఫరూక్ సూచించారు ఈ సందర్భంగా మంత్రి ఎన్ఎండి ఫరూక్ మాట్లాడుతూ ప్రభుత్వ ఆస్తులు ప్రజల ప్రయోజనాల కోసం ఉపయోగపడాలని . టెక్కె ప్రాంతంలోని ఈ షాపుల లీజు గడువు ఎప్పుడో ముగిసిపోయిందని . ప్రస్తుతం ఇక్కడ ఒక్కో షాపుకు కేవలం ₹2,700 మాత్రమే అద్దె చెల్లిస్తుండటం గమనార్హం అన్నారు. సరిగ్గా వీటికి ఎదురుగా ఉన్న ప్రైవేటు షాపుల బాడుగలు ₹15,000 నుండి ₹20,000 వరకు పలుకుతున్నాయిని . ఇలాంటి పరిస్థితుల్లో అతి తక్కువ అద్దెకు ప్రభుత్వ షాపులను కొనసాగించడం వల్ల మార్కెట్ యార్డ్ ఆదాయానికి భారీగా గండి పడుతోందని తెలిపారు . కాబట్టి, లీజుదారులు వెంటనే స్పందించి ఈ షాపులను మార్కెట్ యార్డ్ అధికారులకు హ్యాండోవర్ చేయాలని. అదేవిధంగా, రైతులకు ఇచ్చే సబ్సిడీలు, మహిళలకు అందే రుణాలు మరియు ప్రజలకు నిత్యవసర వస్తువులపై ఇచ్చే రాయితీలు క్షేత్రస్థాయిలో అర్హులకు సక్రమంగా అందుతున్నాయో లేదో అధికారులు నిరంతరం పర్యవేక్షించాలి. అని ఆయన స్పష్టం చేశారు. ఈ కార్యక్రమంలో మార్కెట్ యార్డ్ వైస్ చైర్మన్ రంగ ప్రసాద్, డైరెక్టర్లు, తదితరులు పాల్గొన్నారు







## నంద్యాల మార్కెట్ యార్డ్‌లో ఉచిత మంచినీటి పంపిణీ కార్యక్రమాన్ని ప్రారంభించిన మంత్రి ఎన్ఎండి ఫరూక్



**నంద్యాల సిటీ బ్యూరో ఏప్రిల్ 6 ( నంది పత్రిక )** నంద్యాల మార్కెట్ యార్డ్ చైర్మన్ గుంటుపల్లి హరిబాబు గారి ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన ఉచిత మంచినీటి పంపిణీ కేంద్రాన్ని ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర న్యాయ మరియు మైనారిటీ సంక్షేమ శాఖ మంత్రివర్యులు ఎన్ఎండి ఫరూక్ ఈరోజు ముఖ్య అతిథిగా హాజరై ప్రారంభించారు. మంత్రి ఫరూక్ రిబ్బన్ కట్ చేసి ఈ కేంద్రాన్ని ప్రారంభించిన అనంతరం మాట్లాడుతూ, ఎండల తీవ్రత దృష్ట్యా మార్కెట్ యార్డ్‌కు వచ్చే రైతులు, కూలీలు మరియు సామాన్య ప్రజల దాహార్తిని తీర్చడానికి ఇటువంటి సేవా కార్యక్రమాలు చేపట్టడం అభినందనీయమని అన్నారు. ప్రజల అవసరాలను గుర్తించి ఈ కార్యక్రమాన్ని ఏర్పాటు చేసిన చైర్మన్ గుంటుపల్లి హరిబాబును ఆయన ప్రత్యేకంగా అభినందించారు. మార్కెట్ యార్డ్ చైర్మన్ గుంటుపల్లి హరిబాబు మాట్లాడుతూ వేసవి కాలం ముగిసే వరకు ఈ ఉచిత మంచినీటి సౌకర్యం నిరంతరాయంగా అందుబాటులో ఉంటుందని తెలిపారు. ఈ కార్యక్రమంలో మార్కెట్ యార్డ్ వైస్ చైర్మన్ రంగ ప్రసాద్, మార్కెట్ యార్డ్ పాలక మండలి సభ్యులు మరియు ఇతర ముఖ్య నాయకులు పాల్గొన్నారు.



## ఉపాధి కూలీలకు గాయాలు



**బండి ఆత్మకూరు నంది పత్రిక ఏప్రిల్ 6 :** ఉపాధి పనులు లేక ఇతర గ్రామాలకు వలస వెళ్లిన పలువురు కూలీలకు గాయాలయ్యాయని వ్యవసాయ కార్మిక సంఘం ఆరోపించింది. ఉపాధి పనులు లేక ఈర్నపాడు గ్రామానికి చెందిన పలువురు కూలీలు ప్రకాశం జిల్లా గిద్దలూరు దగ్గరలో గల కృష్ణ శెట్టి పల్లెకు వలస వెళ్లారని పేర్కొన్నారు వ్యవసాయ పనులు ముగించుకుని ఇంటికి తిరిగి ఆటోలో వస్తున్న సమయంలో ఆదివారంనాడు ప్రమాదం జరిగిందని పేర్కొన్నారు ఆటోలో 14 మంది ఉండగా 9 మందికి గాయాలయ్యాయని, వారిలో పుల్లమ్మకు చేయి విరుగగా ముఖంపై పుట్లు పడ్డాయని ఆమె పరిస్థితి ఆందోళనకరంగా ఉందని పేర్కొన్నారు. మరో మహిళ శకుంతలకు కూడా గాయాలు అయ్యాయని పేర్కొన్నారు. ఈ సందర్భంగా వ్యవసాయ కార్మిక సంఘం అధ్యక్షులు కుళాయి స్వామి డేవిడ్ లు మాట్లాడుతూ గ్రామంలో ఉపాధి పనులు లేక ప్రజలు వలసలకు వెళ్లి ప్రమాదాలకు గురవుతున్నారని ఆరోపించారు. ఉపాధి కూలీలకు ఏ పీ ఓ ఫీల్డ్ అసిస్టెంట్ గ్రామాలలో ఉపాధి పనులను కల్పించడం లేదని వారి పేర్కొన్నారు. ఆస్పత్రిలో చికిత్స పొందుతున్న బాధితులను వారు పరామర్శించారు. ప్రమాదానికి గురి అయిన వారికి ఆర్థిక సహాయం అందించాలని మెరుగైన చికిత్స అందేలా చర్యలు చేపట్టాలని వారి డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో సిపిఎం నాయకులు రామచంద్రుడు ఉపాధ్యక్షులు సుబ్బరాయుడు పాల్గొన్నారు.

**వారం నుండి ఉపాధి పనులు– ఏపీవో వసుధారెడ్డి** బండి ఆత్మకూరు మండలంలో వారం రోజుల నుండి ఉపాధి పనులను చేపడుతూ ఉన్నామని అసిస్టెంట్ ప్రోగ్రాం ఆఫీసర్ డాక్టర్ వసుధా రెడ్డి వివరించారు. ఈర్న పాడు గ్రామంలో కూడా ఉపాధి పనులు జరుగుతున్నాయని, సోమవారం నాడు కూడా కూలీలు ఉపాధి పనులను చేయడం జరిగిందని పేర్కొన్నారు. గ్రామంలో ఉపాధి పనులు చేపట్టడం లేదని వ్యవసాయ కార్మిక సంఘం నాయకుల ఆరోపణలు అవాస్తవమని పేర్కొన్నారు.

# కాల్వబుగ్గ బుగ్గ రామేశ్వరం ఆలయంలో చోరీ జరిగిన కేసులో మహారాష్ట్రకు చెందిన ఇద్దరు నిందితులు అరెస్ట్






## కర్నూలు జిల్లా పోలీసు కార్యాలయంలో మీడియాకు వివరాలు వెల్లడించిన ... కర్నూలు ఎస్పీ విక్రాంత్ పాటిల్ ఐపియస్

**కర్నూలు ప్రతినిధి నందిపత్రిక** కర్నూలు జిల్లా కల్వబుగ్గ బుగ్గ రామేశ్వరాలయంలో చోరి కేస్ నిందితుల నుండి 4 కిలోల వెండి స్వాధీనం చేసుకున్నాం.రెక్కి చేసి మొత్తం 5 మంది నేరానికి పాల్పడ్డారు .... మొత్తం 10 కిలోల వెండి దొంగి లించారు. వీరి పై ఐడి అరాక్ కేసులు ఉన్నాయి. మూడు పోలీసు బృందాలను ఏర్పాటు చేశాం. మిగిలిన ముగ్గుర్ని త్వరలో అరెస్టు చేస్తాం. మిగిలిన ప్రాపర్టి ని రికవరీ చేస్తాం. టోల్ గేట్ లలోని సిసి టివి పుటేజిల టెక్నాలజీ ఆధారంగా ఈ కేసు ను ఛేధించాం. ఓర్వకల్లు పోలీస్ స్టేషన్ క్రైమ్ .నెంబర్ : 46/2026, సెక్షన్ 331(4), 305(డి ) బి యన్ యస్ కేసులో శ్రీ బ్రమరాంబ బుగ్గ రామేశ్వర స్వామి దేవాలయం, కాల్వబుగ్గ యందు 16/17.03.2026 వ తేదీ నాడు గుర్తు తెలియని దొంగలు దొంగతనానికి పాల్పడినారు. దొంగలను పట్టుకోవడానికి, కర్నూలు జిల్లా ఎస్పీ విక్రాంత్ పాటిల్ ఐపియస్ ఆదేశాల మేరకు కర్నూలు డి.యస్.పి. జె.బాబు ప్రసాద్ ఆద్వర్యంలో కర్నూలు రూరల్ సర్కల్ సి.ఐ. యం.చంద్రబాబు నాయుడు, ఓర్వకల్లు పిఎస్ యస్.ఐ. యు .సునిల్ కుమార్, ఉలిందకొండ పిఎస్ యస్.ఐ ఎ.ధనుంజయ, కె.నాగలపురం పిఎస్ యస్.ఐ. ఏ .అఖిల్ లతో స్పెషల్ టీమ్ లు ఏర్పాటు చేశారు. దొంగతనానికి సంబంధించి ఇద్దరు నిందితులు

1) అర్జున్ పూనం కుంబ్హార్ (పుణె, మహారాష్ట్ర)

2) అక్షయ్ జైసింగ్ ఠాకూర్ (చించ్వడ్, మహారాష్ట్ర)

లను 05.04.2026 వ తేదీ సాయంత్రం 6.15 గంటలకు అరెస్టు చేయడం జరిగినది.నిందితులు తమ సహచరులు జెర్నల్, అమిత్, బజరంగి లతో కలిసి ఈ నేరము చేసినట్లు అలాగే నెల్లూరు జిల్లా, దుత్తలూరు పోలీసు స్టేషన్ పరిధిలో నర్రవాడ ఎల్లమ్మ గుడిలో దొంగతనం మరియు ఇతర దొంగతనాలు ఇంకా ఏమైనా చేసినారా అని విచారణ చేస్తున్నారు. స్వాధీనం చేసుకున్న చోరీ కాబడిన వస్తువులు: వెండి నాగాభరణం ముక్కలు, వెండి సింహం విగ్రహ ముక్కలు, అమ్మవారి పీటం ముక్క, ధారా పాత్ర, దొంగతనానికి ఉపయోగించిన పరికరాలు: పెద్ద బోల్ట్ కట్టర్, స్క్రూ డ్రైవర్లు, గ్లౌజులు, నిందితుల వాహనం: మారుతి సుజుకి వాగన్ ఆర్ నిందితుల మొబైల్ ఫోన్లు

**విచారణలో ముఖ్యాంశాలు:** నిందితులు ఆలయాల పరిసర ప్రాంతాలను గూగుల్ మ్యాప్ ద్వారా గుర్తించి, రాత్రి సమయంలో తాళాలు కట్ చేసి దొంగతనాలు చేశారు. సీసీటీవీ ఫుటేజ్ మరియు ఇతర సాంకేతిక సాక్ష్యాదారాలతో నిందితుల ప్రమేయం నిర్ధారించబడింది.

**తదుపరి చర్యలు:** మిగిలిన నిందితులను పట్టుకోవడానికి ప్రత్యేక బృందాలు ఏర్పాటు చేయబడ్డాయి. ఈ కేసు ను త్వరత గతిన ఛేదించిన కర్నూల్ డీస్పీ బాబు ప్రసాద్ ని , కర్నూల్ రూరల్ సీఐ యం .చంద్రబాబు నాయుడు, ఓర్వకల్లు, ఉలిందకొండ, కె.నాగలపురం, కర్నూలు తాలూకా ఎస్.ఐ. లు యు .సునిల్ కుమార్, ఏ .ధనుంజయ, ఏ .అఖిల్, పి .మోహన్ కిషోర్ రెడ్డి, మరియు సిబ్బంది హెచ్ సి జి.ప్రతాప్ కుమార్, ఆర్.సుబ్బరాయుడు,పోలీస్ కానిస్టేబుల్స్ యస్ .సమీర్,

కిరణ్, మద్దిలేటి, రవీంద్ర సింగ్, వెంకటరమణ, సోమేష్ లను కర్నూలు ఎస్పీ అభినందించినారు. పోలీసు అధికారులు, సిబ్బందికి ఎస్పీ రివార్డులు అందజేశారు. ప్రజలకు విజ్ఞప్తి: ఆలయాలలో అనుమానాస్పద వ్యక్తులు కనిపించినప్పుడు వెంటనే పోలీసులకు సమాచారం ఇవ్వగలరు.

## రేపు ఇరాన్ పూర్తిగా తుడిచిపెట్టుకుపోవచ్చు: ట్రంప్ సంచలన వ్యాఖ్యలు

అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ ఇరాన్‌కు అత్యంత తీవ్రస్థాయిలో హెచ్చరికలు జారీ చేశారు. ఒక్క రాత్రిలోనే ఇరాన్ దేశాన్ని పూర్తిగా తుడిచిపెట్టగలమని, ఆ రాత్రి రేపే కావచ్చుని సంచలన వ్యాఖ్యలు చేశారు. ఇరాన్‌లో కూలిపోయిన అమెరికా ఎఫ్–15 విమాన సిబ్బందిలో రెండో వ్యక్తిని విజయవంతంగా రక్షించిన అనంతరం ఆయన మీడియాతో మాట్లాడారు. ఈ సందర్భంగా ఇరాన్‌ను 'దుష్టశక్తి'గా అభివర్ణించిన ట్రంప్, ఆ దేశ పౌర మౌలిక సదుపాయాలపై దాడులు చేస్తామంటూ గతంలో సోషల్ మీడియాలో చేసిన హెచ్చరికలను పునరుద్ఘాటించారు. ఈ రెస్క్యూ ఆపరేషన్‌ను 'చారిత్రాత్మకం'గా అభివర్ణించిన ట్రంప్, అమెరికా సైన్యం ఏ ఒక్క అమెరికన్‌ను వెనుక వదిలిపెట్టదని స్పష్టం చేశారు. ఈ ఆపరేషన్‌లో మొత్తం 155 విమానాలు పాల్గొన్నాయని, వాటిలో 4 బాంబర్లు, 64 ఫైటర్ జెట్లు, 48 రీఫ్యూయలింగ్ ట్యాంకర్లు, 13 రెస్క్యూ విమానాలు ఉన్నాయని వివరించారు. వేలాది మంది ఇరాన్ సైనికులు గాలిస్తుండగా, వారిని తప్పుదోవ పట్టించేందుకు సైనికుడు వేరే ప్రాంతంలో ఉన్నాడనే భ్రమ కల్పించి ఈ ఆపరేషన్ పూర్తి చేశామన్నారు. దాదాపు 48 గంటల పాటు ఇరాన్ దళాలకు చిక్కకుండా ఆ 'వీర సైనికుడు' తప్పించుకు తిరిగాడని ప్రశంసించారు. తీవ్రంగా గాయపడినప్పటికీ, రక్తం కారుతున్నా ఆ సైనికుడు కొండచరియలు ఎక్కి తన లొకేషన్‌ను చేరవేశాడని ట్రంప్ చెప్పారు. ఆపరేషన్ అనంతరం వెనుక వదిలేసిన తమ విమానాల్లోని సాంకేతికత ఇరాన్‌కు చిక్కకుండా ఉండేందుకు, వాటిని పూర్తిగా పేల్చివేసినట్టు ట్రంప్ వెల్లడించారు.అయితే, ఈ రెస్క్యూ ఆపరేషన్‌కు సంబంధించిన సమాచారాన్ని కొన్ని మీడియా సంస్థలు ముందుగానే లీక్ చేయడంపై ట్రంప్ తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేశారు. ఈ లీక్ వల్ల అమెరికా సైనికుల ప్రాణాలకు ప్రమాదం ఏర్పడిందని ఆరోపించారు. "ఇది చాలా దారుణం. ఈ లీక్‌కు కారణమైన వ్యక్తిని మేం కచ్చితంగా పట్టుకుంటాం. వార్తను ప్రచురించిన మీడియా సంస్థ వద్దకు వెళ్లి, జాతీయ భద్రత దృష్ట్యా సోర్స్‌ను అప్పగించమని కోరతాం, లేదంటే జైలుకు వెళ్లాల్సి వస్తుంది"

## సాహో ఫౌండేషన్ వారిచే కుట్టు మిషన్ పంపిణీ



**మద్రిపాడు ఏప్రిల్ 06నంది పత్రిక :** నందవరం ఆదర్శ పాఠశాల నందు ఇంటర్మీ డియట్ చదువుతున్న నసీమ అంజూమ్ తండ్రిని కోల్పోయి ఆర్థికంగా ఇబ్బందులు ఎదు ర్కొంటున్నామని,తన తల్లికి కుట్టు మిషన్ అందించి ఉపాధి కల్పించవలసిందిగా సాహో ఫౌండేషన్,మద్రిపాడు వారిని సంప్రదించగా,సాహో ఫౌండేషన్ వ్యవస్థాపకులు పడచల నాగేశ్వరరావు స్పందించి వారి తల్లి మొబీన్ కు కుట్టుమిషన్ ను అందజేయడం జరిగింది.ఈ కార్యక్రమంలో సాహో ఫౌండేషన్ సభ్యులు జొన్నా సత్యనారాయణ,కర్యావుల రమణయ్య,కలిశెట్టి రాజేంద్ర కుమార్ తదితరులు పాల్గొన్నారు.

# దళిత క్రైస్తవులను ఎస్సి హోదా కల్పించాలి






## డి హెచ్ పి ఎస్, ప్రజా సంఘాలు

**కర్నూలు ప్రతినిధి నందిపత్రిక** సోమవారం కలెక్టర్ కార్యాలయం ముందు దళిత క్రైస్తవులకు ఎస్సీ హోదా కల్పించాలని కోరుతూ అలాగే సుప్రీంకోర్టు ఇచ్చిన తీర్పునుపునఃసమీక్షించాలని.రాజకీయ పార్టీల దళిత క్రైస్తవ ప్రజా సంఘాల ఆధ్వర్యంలో కర్నూల్ కలెక్టరేట్ కార్యాలయం ముందు ధర్నా కార్యక్రమానికి దళిత హక్కుల పోరాట సమితి డి హెచ్ పి ఎస్ జిల్లా ప్రధాన కార్యదర్శి సి.మహేష్ అధ్యక్షతన జరిగిన ఈ కార్యక్రమంలో ప్రజా సంఘాల ఐక్యవేదిక నాయకుడు బస్తిపాడు రామకృష్ణారెడ్డి.పిఓపి నాయకులు రత్నం ఏసేపు. రైతుకూలీ రాష్ట్ర నాయకుడు సుంకన్న. రైతు సంఘం రాష్ట్ర కార్యదర్శి కే.జగన్నాథం. సిపిఐ నగర కార్యదర్శి పి.రామకృష్ణారెడ్డి సిపిఎం జిల్లా నాయకులు విజయ్. ఏఐవైఎఫ్ జిల్లా కార్యదర్శి కే.శ్రీనివాసులు ఏఐఎస్ఎఫ్ జిల్లా అధ్యక్షులు సోమన్న, కెవిపిఎస్ నగర కార్యదర్శి భాస్కర్ ఎస్డిబీఐ నాయకులు చాంద్ బాషా ముస్లిం మైనార్టీ నాయకులు అమీద్ ఎస్సీ, ఎస్టీ,బీసీ నాయకులు శేష ఫణి. క్రిస్టియన్ నాయకులు శ్రీరాములు మాట్లాడుతూ దళిత క్రిస్టియన్లకు ఎస్సీ హోదా కల్పించాలని సుప్రీంకోర్టు తీర్పును పునః పరిశిలించాలని ఈ సందర్భంగా వక్తలు సూచించారు. ప్రెసిడెన్షియల్ ఆర్డర్ 1950 ప్రకారం మూడు మతాలకు పరిమితం చేశారన్నారు. 1956లో సిక్కులకు, 1990లో బౌద్ధులకు కల్పించారన్నారు. ఈ మూడు మతాలలో మారిన దళితులకు మాత్రమే ఎస్సీ హోదా వర్తిస్తుంది. కానీ క్రైస్తవం ఇస్లాం మతం స్వీకరించిన వారికి ఎస్సీ హోదా వర్తించదని ఏరకంగా అంటారని వారు ఈ సందర్భంగా ఆవేదన వ్యక్తం చేశారు. ఈ విషయంపై ఆర్టికల్ 76 సంబంధిత ప్రశ్నకు ప్రెసిడెన్షియల్ ఆర్డర్ ప్రకారం రాజ్యాంగంలోని నిబంధనలు, సమానత్వ భావం, మత స్వేచ్ఛ వంటి అంశాలను పరిగణ లోకి తీసుకోవాలని వారన్నారు. భారతదేశంలో దళితుల చారిత్రకంగా, సామాజికంగా ఆర్థిక వికాసానికి గురైన సంగతి గౌరవకోర్టు పేర్కొంది అని వారన్నారు. సమ దళితుల మత మార్పిడి జరిగినప్పటికీ వారి దళిత క్రైస్తవులుగా మారినంత మాత్రాన వారి వివక్షత, వెనకబడిన పరిస్థితులు మారవు అని వారన్నారు. ఇలాంటి విషయాలను దళిత క్రైస్తవుల విషయమై ఉపాధి అవకాశాలు, రిజర్వేషన్లు వంటి అంశాలను పరిశీలించాలని 1989 ఎస్సీ. ఎస్టీ అట్రాసిటీ చట్టం పేర్కొందని వారన్నారు. 2007లో జస్టిస్ రంగనాథ మిస్రా కమిషన్ ప్రతిపాదించిన నివేదికలో దళితులు క్రైస్తవులుగా మారిన వారిని మతం మారిన కారణంగా 1950 ప్రెసిడెన్షియల్ ఆర్డర్ ను సవరించి దళిత క్రైస్తవులను ఎస్సీ హోదా కల్పించాలని సూచించింది అన్నారు. ఇది కేంద్రంలో ఉన్న బిజెపి ప్రభుత్వం దళిత క్రైస్తవులు, ముస్లింలకు ఎస్సీ హోదా కల్పించాలని అంశంపై సమగ్ర పరిశీలన కోసం జస్టిస్ బాలకృష్ణ నేతృత్వంలో ఒక కమిషన్ 2022లో వేసిందని వారు అన్నారు. దాని కాలం పరిమితి రెండు సంవత్సరాలు కొనసాగుతూ ఉందని ఆ నివేదిక పరిశీలన అనంతరం తగిన సూచనలపై కేంద్ర ప్రభుత్వం నిర్ణయం తీసుకుంటుందని. అందువల్ల 2026 మార్చి 24న జరిగిన తీర్పు రాజ్యాంగంలోని ప్రాధాన్య అంశాలను భంగం కలిగించకుండా పరిగణలోకి తీసుకోవాలని వారు సూచించారు. అందుకే సుప్రీంకోర్టు ఇచ్చిన తీర్పును పున సమీక్షించాలని అందువల్ల కేంద్ర ప్రభుత్వం చర్యలు తీసుకోవాలని,1950లో రాష్ట్రపతి జారీ చేసిన రెసిడెన్షియల్ ఆర్డర్ ను సవరించి దళిత క్రైస్తవులకు ఎస్సీ హోదా కల్పించాలని ఈ సందర్భంగా వారు ప్రభుత్వాన్ని కోరారు.ఈ కార్యక్రమంలో డి హెచ్ పి ఎస్ జిల్లా అధ్యక్షులు రామచంద్ర నాయకులు బిసన్న నల్ల అన్న అశోక్, సి కుమార్. ప్రసాద్ శైలజ.భీమేశ్వరి కెవిపిఎస్ నాయకులు యేసు రాజు తదితరులు పాల్గొన్నారు.

# దళిత క్రైస్తవులను ఎస్సీలు కాదనడం సరికాదు

**దళిత క్రైస్తవులను ఎస్సీలుగా గుర్తించాల్సిందే......**
**సుప్రీంకోర్టు తీర్పును ఉపసంహరించుకోవాలి .....**
**దళిత హక్కుల పోరాట సమితి నాయకులు డిమాండ్**

**నంది పత్రిక ఆదోని ప్రతినిధి** దేశంలో దళిత క్రైస్తవులకు ఎస్సీ హోదా రద్దు చేయడం సరికాదని చిత్తశుద్ధి ఉంటే కుల వ్యవస్థనే రద్దు చేయాలని దళిత హక్కుల పోరాట సమితి (ఐనూూ) డిమాండ్ చేశారు దళిత క్రైస్తవులకు ఎస్సీ హోదా కొనసాగించాలని సుప్రీంకోర్టు తీర్పును ఉపసంహరించుకోవాలని డిమాండ్ చేస్తూ దళిత హక్కుల పోరాట సమితి ఆధ్వర్యంలో దళిత క్రైస్తవులను కలుపుకొని సోమవారం సబ్ కలెక్టర్ కార్యాలయం ముందు ధర్నా నిర్వహించారు ఈ కార్యక్రమంనికి కొత్తూరు ఈరన్న అధ్యక్షతన జరిగింది ఈ సందర్భంగా ఐనూూ జిల్లా సహాయ కార్యదర్శి ు. వీరేష్ గారు ఐనూూ నియోజకవర్గ కార్యదర్శి ాూ.విజయ్ కుమార్ ాూజఖజ సంఘ పట్టణ కార్యదర్శి ఆనంద రాజు గారు వివిధ సంఘాల పాస్టర్లు మాట్లాడుతూ దేశంలోని క్రైస్తవ మత ప్రచారకులు అంతా అగ్రకులాల వారే ఉన్నారని వారికి లేని నిబంధనలు దళిత క్రైస్తవులకు మాత్రమే ఎందుకని ప్రశ్నించారు ఎస్సీల మత స్వేచ్ఛని హరించే 1950 రాష్ట్రపతి ఉత్తర్వులు రాజ్యాంగ విరుద్ధం కుల వివక్షను రూపుమాపడం చేతకానప్పుడు కుల వ్యవస్థనే రద్దు చేయాలన్నారు సుప్రీంకోర్టు రాజ్యాంగంలోని ఆర్టికల్ 14 15 పూర్తి విరుద్ధంగా ఉందన్నారు క్రైస్తవం లోకి మారిన అగ్రకులాల వాళ్ళు ఈడబ్ల్యూఎస్ రిజర్వేషన్లు పొందుతున్నప్పుడు అదే పని చేసిన దళితులు ఎస్సీ రిజర్వేషన్లు ఎందుకు పొందకూడదో చెప్పాలన్నారు 1956లో సిక్కు దళిత క్రైస్తవులకు 1990లో బౌద్ధ దళిత క్రైస్తవులకు ఎస్సీ హోదా కల్పించారు దేశవ్యాప్తంగా ఉన్న దళిత క్రైస్తవులకు కూడా ఎస్సీ హోదా ఇవ్వాలని డిమాండ్ చేశారు అనంతరం సబ్ కలెక్టర్ కార్యాలయం లో ాూజూా కు వినతి పత్రం అందజేశారు ఐనూూ గౌరవ అధ్యక్షులు ప్రకాష్ గారు ఐనూూ పట్టణ కార్యదర్శి కుమారస్వామి గారు సుజ్ఞానమ్మ గారు ాూజఖజ అధ్యక్షులు ఎఁజా శ్రీధర్ గారు జూ× పట్టణ సహకార దర్శి రమేష్ాూ×ఖీ కార్యదర్శి అంజిత్ గౌడ్ జూ× మండల కార్యదర్శి ఎల్లప్ప సత్యనారాయణ ఏసుదాస్ లాలప్ప పుష్ప రాజ్ వీరేష్ తదితరులు పాల్గొన్నారు




# శివాజీ పూలే అంబేద్కర్ జయంతి వారోత్సవాలు విజయవంతం చేయండి

**వారోత్సవాలు కరపత్రాలు విడుదల చేసిన ఓ బి సి కన్వీనర్ హరి ప్రసాద్**



**నంది పత్రిక ఆదోని ప్రతినిధి ఏప్రిల్ 6** ఆదోనిలో బీమాస్ హోటల్ నందు బీ.సీ.ఫెడరేషన్ రాష్ట్ర ఉపాధ్యక్షులు దస్తగిరి నాయుడు ఆధ్వర్యంలో శివాజీ పూలే జయంతి వారోత్సవాల కరపత్రాల విడుదల సందర్భంగా ముఖ్య అతిథిగా పాల్గొన్న ఓ.బి.సి కన్వీనర్ డాక్టర్ హరిప్రసాద్ పాల్గొన్నారు డాక్టర్ హరి ప్రసాద్ మాట్లాడుతూ మనం అనుభవిస్తున్న స్వేచ్ఛ హక్కులు ఆకాశం నుండి ఊడి పడినవి కావు దేవుళ్ళు ఇచ్చినవి అంతకంటే కాదు మన మహనీయులు ఎన్నో పోరాటాలు చేసి తమజీవితాలను త్యాగం చేయడం వల్ల వచ్చినవే అందుకే ఆ మహనీయుల ఆశయాల పాటలు నడవాలంటే వారి పోరాటాలను త్యాగనిరతిని నిరంతరం భావితరాలకు అందించాలి అదేవిధంగా 2026 ఏప్రిల్ 8 నుండి 14వ తేదీ వరకు ఛత్రపతి శివాజీ మహారాజ్. మహాత్మ జ్యోతిబాపూలే మరియు అంబేద్కర్ జయంతి వారోత్సవాలు జిల్లా వ్యాప్తంగా జరపాలని సమితి నిర్ణయించింది ఏప్రిల్ 8 చత్రపతి శివాజీ మహారాజ్ జయంతి పురస్కరించుకొని కర్నూల్ లో బుధవారం సాయంత్రం 4-30 ని పూలే విగ్రహం నుండి డ్రైవర్స్ అసోసియేషన్ హాల్ వరకు ర్యాలీ జరుగును అనంతరం సమావేశంలో ప్రొఫెసర్ దేవరాజు మహారాజు ఈ కార్యక్రమం గురించి ప్రసంగించారు ఏప్రిల్ 11 మహాత్మా జ్యోతిరావు పూలే జయంతి శనివారం సాయంత్రం 6 గం-టీజీవి కళాక్షేత్రం సి క్యాంపు నందు పూలే సినిమా ప్రదర్శించబడును ఏప్రిల్ 14 బాబాసాహెబ్ అంబేద్కర్ జయంతి ని పురస్కరించుకొని మంగళవారం సాయంత్రం 4.30 గంటలకు పాత బస్టాండ్ అంబేద్కర్ సర్కిల్ నుండి యునాని హాస్పిటల్ వరకు ర్యాలీ అనంతరం సమావేశము జరుగును. ఈ కార్యక్రమంలో డివిజన్ వైస్ ప్రెసిడెంట్ దేశెట్టి ప్రకాష్,కత్తి హనుమంతరావు తాలూకా గౌరవ సలహాదారులు వీరభద్ర, టౌన్ వైస్ ప్రెసిడెంట్ బి.రామకృష్ణ, బి రాముడు, బెస్త ప్రకాష్, =.రామకృష్ణ, బి మల్లేశ్వరప్ప,కత్తి ప్రసాద్ తదితరులు పాల్గొన్నారు.

# పొట్లపాడు వంతెన నిర్మాణం మొదలు పెట్టండి మండలాభివృద్ధికి నాంది



**కర్నూలు జిల్లా కాంగ్రెస్ కమిటీ అధ్యక్షుడు అడ్వకేట్ క్రాంతి నాయుడు బోయ**

**కర్నూలు ప్రతినిధి నందిపత్రిక** దేవనకొండ మండలంలోని పొట్లపాడు వద్ద 200 మీటర్ల వంతెన నిర్మాణం అత్యవసరం అని జిల్లా కాంగ్రెస్ కమిటీ అధ్యక్షుడు అడ్వొకేట్ క్రాంతి నాయుడు బోయ పేర్కొన్నారు. సోమవారం జిల్లా కాంగ్రెస్ కమిటీ నాయకులు మరియు దేవనకొండ మండల కాంగ్రెస్ నాయకులతో కలిసి వంతెన నిర్మాణ ప్రతిపాదన ప్రాంతాన్ని పరిశీలించారు. ఈ సందర్భంగా క్రాంతి నాయుడు మాట్లాడుతూ ఈ వంతెన నిర్మాణం ద్వారా దేవనకొండ క్రాస్ నుండి ఎమ్మిగనూరు వరకు కుంకనూరు, పోట్లపాడు, బన్నూరు, బైలుప్పల, అగ్రహారం క్రాస్ మార్గంగా 50కు పైగా గ్రామాలకు మెరుగైన అనుసంధానం కలుగుతుందని తెలిపారు. ప్రస్తుతం ప్రజలు చాలా పొడవైన మార్గాన్ని ఉపయోగించాల్సి వస్తోందని, ఈ వంతెన నిర్మాణంతో సుమారు 50 కిలోమీటర్ల దూరం తగ్గి సమయం, ఇంధనం మరియు రవాణా ఖర్చులు తగ్గుతాయని చెప్పారు. ముఖ్యంగా రైతులకు తమ వ్యవసాయ ఉత్పత్తులను మార్కెట్‌కు సులభంగా తీసుకెళ్లే అవకాశం కలిగి, వారి ఆదాయం పెరుగుతుందని వివరించారు. ఈ ప్రాజెక్ట్ భౌగోళికంగా అనుకూలమైనదిగా ఉండి, ప్రాంతీయ ఆర్థిక మరియు సామాజిక అభివృద్ధికి కీలకంగా మారుతుందని పేర్కొన్నారు. కాబట్టి సంబంధిత అధికారులు తక్షణమే స్థల పరిశీలన చేసి నివేదిక సిద్ధం చేయాలని, జిల్లా కలెక్టర్ కి సిఫారసు చేసి, సంబంధిత మంత్రులు మరియు ప్రజాప్రతినిధుల దృష్టికి తీసుకెళ్లి నిధులు మంజూరు చేయాలని డీసీసీ డిమాండ్ చేసిందని తెలియజేశారు. ఈ వంతెన నిర్మాణం ప్రాంత ప్రజల దీర్ఘకాలిక అవసరమని, ప్రభుత్వం వెంటనే చర్యలు తీసుకోవాలని జిల్లా కాంగ్రెస్ కమిటీ కోరింది, అలానే స్థానిక ఎమ్మార్వో కు కమిటీ సభ్యులు వినతి పత్రం అందజేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో కిసాన్ కాంగ్రెస్ జిల్లా అధ్యక్షులు ఏ సూర్య ప్రకాష్ రెడ్డి, ఓబీసీ సెల్ జిల్లా చైర్మన్ డివి సాంబశివుడు, కర్నూలు మార్కెట్ యార్డ్ మాజీ వైస్ చైర్మన్ కె రాఘవేంద్ర రెడ్డి, మరియు మండల నాయకులు డాక్టర్ వెంకప్ప, షేక్షావలి, శ్రీనివాసులు, రంగస్వామి, కాసిం, శ్రీ శంకరయ్య, రామస్వామి, పరమేష్, బందే నవాజ్, టైలర్, వెంకీ తదితరులు పాల్గొన్నారు.



# భారతీయ జనతా పార్టీ ఆవిర్భావ దినోత్సవ వేడుకలు.

**బేతంచెర్ల మండలం మరియు టౌన్ నందు మన ఊరు మన జెండా కార్యక్రమం.**



**బేతంచెర్ల ఏప్రిల్ 6 ( నంది పత్రిక ).** భారతీయ జనతా పార్టీ వ్యవస్థాపక దినోత్సవ సందర్భంగా రాష్ట్ర పార్టీ ఆదేశాల మేరకు, జిల్లా పార్టీ సూచనల ప్రకారం మన ఊరు మన జెండా కార్యక్రమంలో భాగంగా,బేతంచెర్ల మండలం మరియు టౌన్ నందు 10 చోట్ల (హెచ్ కొట్టాల , రంగాపురం, గోర్ల గుట్ట,కొనుముల పల్లె, బేతంచెర్ల టౌన్ 6 ప్రాంతాలలో ) భారతీయ జనతా పార్టీ జెండా ఎగరవేయడం జరిగింది. 46 సంవత్సరాలుగా పార్టీ ఆవిర్భావము రోజు నుండి దేశ సేవయే లక్ష్యంగా,దేశ నిర్మాణంలో ఎన్నో విప్ల వాత్మకమైన సంస్కరణలు చేసి, దేశంలోనే అతిపెద్ద రాజకీయ పార్టీగా,భారతీయ జనతా పార్టీ ఆవిష్కరింపబడింది అంటూ, భారతీయ జనతా పార్టీ గురించి జిల్లా కార్యదర్శి నాగమోహన్ రెడ్డి సభ్యులకు తెలియజేశారు. ఈ కార్యక్రమం మండల అధ్యక్షులు ఆంజనేయులు, టౌన్ అధ్యక్షులు అశ్వర్థ నారాయణ అధ్యక్షతన సోమవారం నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమంలో కేక్ కట్ చేసి, స్వీట్లు పంపిణీ చేశారు. అలాగే బేతంచెర్ల లోని శేషారెడ్డి సామాజిక ఆరోగ్య కేంద్రం (గవర్నమెంట్ హాస్పిటల్) నందు న్న రోగులకు పండ్లు, బ్రెడ్లు అందజేశారు.భారతీయ జనతా పార్టీ ఆవిర్భావ దినోత్సవాన్ని ఘనంగా నిర్వహించారు.ఈ కార్యక్రమంలో మండల మరియు టౌన్ ప్రధాన కార్యదర్శులు రవిశంకర్ నాయుడు, రమేష్ బాబు, నారాయణ, కోట్ల హరికృష్ణ,పార్టీ మండల నాయకులు, మోహన్ రావు, అరుణ్ కుమార్, ఉపేంద్ర, ఆర్ఆర్ బ్రదర్, విష్ణువర్ధన్ రెడ్డి, అంబాటి సుబ్బారెడ్డి, టైలర్ రాముడు , కుమార్ , మురళి శెట్టి, రామచంద్రారెడ్డి, సముద్రాల మణికంఠ, విష్ణు,కిసాన్ మోర్చా నాయకుడు ధర్మారెడ్డి, ఓ బి సి మోర్చా జిల్లా నాయకులు అనిల్ కుమార్, రామాంజనేయులు, మండల మహిళ మోర్చా కుమారి,మండల కిసాన్ మోర్చా నాయకుడు మనోహర్ యువ మోర్చా జిల్లా నాయకులు వసంత్ కుమార్, బుగ్గన కావ్య శ్రీ తదితరులు పాల్గొని కార్యక్రమాన్ని జయప్రదం చేశారు.



# బైర్లూటి వైద్యం.. భగవంతుడికే ఎరుక!

**నిబంధనల ప్రకారం 14 మంది ఉండాలి.. ఉన్నది ఒక్కరే!**

**వైద్యుల గైర్హాజరుతో గిరిజనుల అవస్థలు**

**ఏప్రిల్ 06, (నంది పత్రిక) ఆత్మకూరు, :** ఆత్మకూరు మండలం పరిధిలోని గిరిజన ప్రాంతం బైర్లూటిలో ప్రభుత్వ వైద్య సేవలు అధ్వానంగా తయారయ్యాయి. గిరిజనులకు 24 గంటల పాటు అత్యవసర వైద్యం అందుబాటులో ఉంటుందని ప్రభుత్వం ఘనంగా చెబుతున్నా, క్షేత్రస్థాయిలో పరిస్థితి మాత్రం అందుకు భిన్నంగా కనిపిస్తోంది. వైద్య సిబ్బంది నిర్లక్ష్యం కారణంగా అభాగ్యులైన గిరిజనులు ప్రాణాలు అరచేతిలో పెట్టుకుని బతకాల్సిన పరిస్థితి ఏర్పడింది.

**సమయం 10:00.. ఆచూకీ లేని సిబ్బంది:**
మంగళవారం ఉదయం 9:45 గంటలు దాటినా ఆసుపత్రిలో వైద్యులు, సిబ్బంది ఆచూకీ లేకుండా పోయారు. నిబంధనల ప్రకారం ఈ ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో (గాఆజ) 14 మంది సిబ్బంది విధుల్లో ఉండాలి. కానీ, అక్కడ కేవలం ఒక్క స్టాఫ్ నర్స్ మాత్రమే అందుబాటులో ఉండటం గమనార్హం. వైద్యం కోసం దూర ప్రాంతాల నుంచి వచ్చిన రోగులు ఆసుపత్రి బయటే పడిగాపులు కాస్తూ నిట్టూరుస్తున్నారు. లోపల ఖాళీ కుర్చీలు తప్ప వైద్యులు కనిపించకపోవడంతో గిరిజనులు తీవ్ర ఆవేదన వ్యక్తం చేస్తున్నారు.

**అధికారుల పర్యవేక్షణ ఏదీ?** జిల్లాలో ప్రభుత్వ వైద్య సేవలను మెరుగుపరచడానికి ఉన్నతాధికారులు ఎన్ని ప్రయత్నాలు చేస్తున్నా, క్షేత్రస్థాయిలో కొందరు సిబ్బంది తీరులో మార్పు రావడం లేదు. ఇప్పటికే పలువురు నిర్లక్ష్యపు డాక్టర్లపై, సిబ్బందిపై ఉన్నతాధికారులు సీరియస్ అయ్యి షోకాజ్ నోటీసులు జారీ చేసినా, బైర్లూటి వంటి మారుమూల ప్రాంతాల్లో పరిస్థితి యథాతథంగా ఉంది. ఇప్పటికైనా జిల్లా కలెక్టర్, వైద్యారోగ్య శాఖ అధికారులు స్పందించి బైర్లూటి పీహెచ్‌సీలో సమయపాలన పాటించని సిబ్బందిపై కఠిన చర్యలు తీసుకోవాలని, గిరిజనులకు మెరుగైన వైద్యం అందేలా చూడాలని స్థానికులు కోరుతున్నారు.

# దాహార్తి తీరుస్తున్న దానధర్మ చారిటబుల్ ట్రస్ట్ చలివేంద్రం.

**శుద్ధ జల చలువ చలివేంద్రానికి విశేష స్పందన**







**సిరివెళ్ల (నంది పత్రిక )** సిరివెళ్లమండల కేంద్రంలోని సిరివెళ్ల మెట్ట వద్దగల 40వ జాతీయ రహదారి సర్వీస్ రోడ్డు పక్కన ఏర్పాటు చేసినటువంటి దానధర్మా చారిటబుల్ ట్రస్ట్ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసినటువంటి శుద్ధ జల చలువ చలివేంద్రం ఎంతోమంది ప్రజల దాహాన్ని తీరుస్తున్నదని ప్రజలు తెలియజేశారు. సుమారు 6 గ్రామాలకు వెళ్లే జంక్షన్ వద్ద చలివేంద్రం ఏర్పాటు చేయడం వల్ల ప్రయాణికులు, కార్మికులు ఉద్యోగులు ,వ్యాపారులు వర్గాల ప్రజల దాహార్తిని తీరుస్తున్నదని సిరివెళ్ల ప్రజలు హర్షం వ్యక్తం చేశారు. రోజుకు మూడు దఫాలుగా నీటిని నింపుతున్నామని వందలాదిమంది చలివేంద్రాన్ని ఉపయోగించుకుంటూ తమ దాహాన్ని తీర్చుకుంటున్న సందర్భంగా వేసవిలో ఆకలి కన్నా దాహం తీరడమే మిన్న అన్న సందర్భంగా దానధర్మా చారిటబుల్ ట్రస్ట్ ఆధ్వర్యంలో ఏర్పాటుచేసిన చలివేంద్రానికి విశేష స్పందన లభించడం హర్షించదగ్గ విషయమని పూర్వజన్మ సుకృతంగా భావిస్తున్నానని నంద్యాల జిల్లా దానధర్మా చారిటబుల్ ట్రస్ట్ అధ్యక్షులు ఏ. నాగమల్లేశ్వరరెడ్డి తెలియజేశారు.

# కిండర్ గార్డెన్ స్నాతకోత్సవ వేడుకలు.







**నంద్యాల సిటీ బ్యూరో ఏప్రిల్ 6 ( నంది పత్రిక )** నంద్యాల పట్టణం సంజీవనగర్ శ్రీ సంకల్ప్ ఒలింపియాడ్ పాఠశాల 'కిండర్ గార్డెన్ స్నాతకోత్సవ' వేడుకలు సోమవారం అంగరంగ వైభవంగా జరిగాయి. ఈ వేడుకలను శ్రీ సంకల్ప్ మరియు శ్రీ శాంతినికేతన్ విద్యాసంస్థల అధినేత సుధాకర్, కరస్పాండెంట్ రమ్యారెడ్డి ప్రిన్సిపాల్ , జ్యోతి ప్రజ్వలనతో ప్రారంభించారు.ఈ వేడుకలలో పాఠశాల విద్యార్థులు ఉత్సాహంగా పాల్గొని తమదైన శైలిలో ప్రదర్శనలిచ్చారు.ఈ సందర్భంగా శ్రీ సంకల్ప్ మరియు శ్రీ శాంతినికేతన్ విద్యాసంస్థల అధినేత శ్రీ సుధాకర్ మాట్లాడుతూ విద్యార్థి జీవితంలో ప్రీస్కూల్ అనేది అత్యంత కీలకమైన అభ్యాస దశ అని,పాఠశాల ప్రైమరీ స్థాయిలో నిర్వహించే ఈ స్నాతకోత్సవ వేడుకలు ఎదిగే విద్యార్థుల జీవితాలలో చిరస్థాయిగా ఉంటాయన్నారు.ఈ వేడుక ప్రీ ప్రైమరీ మరియు ప్రైమరీ విద్యార్థులకు తమ విద్యాభ్యాస సమయంలో ఒక మైలురాయి వంటిదని,ఇది వారిలో ఉత్సాహాన్ని అందించడమే గాక,ఆత్మవిశ్వాసాన్ని తదుపరి తరగతులకు వెళ్లాలనే ఆసక్తిని పెంచుతాయన్నారు చిన్నతనంలోనే తమ లక్ష్యాన్ని సాధించామన్న భావన పిల్లల్లో కలుగుతుందన్నారు. సర్టిఫికెట్లు మరియు ఫోటోలతో కూడిన సన్నివేశాలు పిల్లల మధుర జ్ఞాపకాలుగా మిగిలిపోతాయన్నారు.అలాగే తల్లిదండ్రుల్లో కూడా తమ పిల్లలను ఆ దుస్తులలో చూడటం ఎంతో ఆనందాన్ని కలిగిస్తుందని,తమ పిల్లల ఎదుగుదల తీరును చూసి మురిసిపోయే సందర్భమని వివరించారు విద్యార్థులు వేదిక మీద నిలబడడం వలన వారిలో భయాందోళనలు తొలగిపోతాయని, ఆటపాటలతో సాగిపోయే వారి జీవితంలో ఒక ఉత్తేజకరమైన గుర్తింపుగా మిగిలిపోయే సన్నివేశాలు ఈ స్నాతకోత్సవ వేడుకలు అని వివరించారు. ఇందులో భాగంగా స్నాతకోత్సవ దుస్తులలో ఉన్న విద్యార్థులకు సర్టిఫికెట్స్ అందజేశారు.ఈ సందర్భంగా పాఠశాల విద్యార్థులు విచిత్ర వేషధారణలతో అద్భుతమైన సాంస్కృతిక ప్రదర్శనలిచ్చారు. విద్యార్థుల ప్రదర్శనలు విచ్చేసిన ప్రేక్షకులను అబ్బురపరిచాయి ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రిన్సిపాల్,ఉపాధ్యాయులు మరియు విద్యార్థుల తల్లిదండ్రులు పాల్గొని విజయవంతం చేశారు.







# రాష్ట్ర మంత్రి వర్యులు నాదెండ్ల మనోహార్ గారికి జన్మదిన శుభాకాంక్షలు తెలియజేసిన శిరివెళ్ల మండల జనసేన పార్టీ కన్వీనర్ పసుల నరేంద్ర.



**శిరివెళ్ల : (నంది పత్రిక)** జనసేన పార్టీ పిఏసి చైర్మన్ మరియు & ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ఆహార పౌరసరఫరాలు మరియు వినియోగదారుల వ్యవహారాల శాఖ మంత్రివర్యులు నాదెండ్ల మనోహర్ కు శిరివెళ్ల మండల జనసేన పార్టీ కన్వీనర్ పశువుల నరేంద్ర హార్థిక జన్మదిన శుభాకాంక్షలు తెలియజేశారు. నీతి నిజాయితీకి స్వచ్ఛమైన ప్రజాపరిపాలనకు నిలువుటద్దంగా నాదెండ్ల మనోహర్ ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలో ప్రజల మన్ననలు పొందుతున్నరని ఆయన ఆయురారోగ్యాలతో అష్టైశ్వర్యాలతో తులతూగుతూ మరిన్ని ఉన్నత పదవులు అలంకరించి ప్రజాసేవ చేసే భాగ్యం దేవుడు కల్పించాలని పసుల నరేంద్ర కోరారు.

# కర్నూలు జిల్లాలోని గ్రామాలలో రీ సర్వే పారదర్శకంగా చేపట్టండి

## ఆంధ్రప్రదేశ్ రైతు సంఘం రాష్ట్ర కార్యదర్శి జగన్నాథం



**కర్నూలు ప్రతినిధి నందిపత్రిక** కర్నూలు జిల్లాలో గ్రామాలలో పొలం భూముల రీ సర్వే పారదర్శకంగా చేపట్టాలని ఆంధ్రప్రదేశ్ రైతు సంఘం రాష్ట్ర కార్యదర్శి కే జగన్నాథం జిల్లా కలెక్టర్ కి వినతి పత్రం ఇవ్వడం జరిగింది. కర్నూలు జిల్లాలోని గ్రామాల్లో ఈ సర్వే 50% వరకు జరిగింది ఈ భూముల రీ సర్వే 2023 సంవత్సరం నుండి మొదలైంది కానీ ఇంతవరకు భూ సర్వే చేపట్టిన గ్రామాల్లో చాలా సమస్యలు ఉండడం వలన రైతుల భూములకు పట్టాదారు పాస్బుక్కులు ఇవ్వకుండా ఆన్లైన్ లో లేకుండా సమస్యలున్న రైతులు మండల కార్యాల యాల చుట్టూ తిరగడం పరిపాటయిపోయింది పరిష్కారం చేయవలసిన కలెక్టర్లు జాయింట్ కలెక్టర్లు ఆర్డీవోలు రెవెన్యూ అధికారులు వారి చేతిలో అధికారం ఉండి రైతుల భూ సమస్యలు పరిష్కారం చేయడంలో బాధ్యతాయుతంగా వ్యవహరించడం లేదు దీని వలన ప్రతిష్టాత్మకంగా కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు చేపట్టిన భూ సర్వే కు ఫలితం ఉండదు కావున ఇప్పటికైనా కూటమి ప్రభుత్వం రెవెన్యూ అధికారులు భూ సర్వే లో తలెత్తిన సమస్యలు పరిష్కరించాలని రైతుల పొలాల రీ సర్వే పారదర్శకంగా చేపట్టాలని, అనవసరంగా రైతు పొలంలో హద్దులు ఎక్కువ తక్కువ చూపరాదు మరియు కొలతలు కొల్చారం అంటే అధికారులు రాళ్లు పాతి పొలం యొక్క హద్దులు చూపించాలి గ్రామాలలో రైతులకు వచ్చే సమస్యలను రెవిన్యూ అధికారుల సామరస్య పూర్వకంగా పరిష్కరించాలి. అలాగే ఈ భూ సమస్య ఆధారంగా రైతులను డబ్బులు అడిగి ఆర్థిక ఇబ్బందులు పెట్టకూడదని వారన్నారు. కలెక్టర్ని కలిసిన వారిలో పి రామకృష్ణారెడ్డి భారత కమ్యూనిస్టు పార్టీ సిపిఐ నగర కార్యదర్శి ఆంధ్రప్రదేశ్ రైతు సంఘం కల్లూరు మండల కార్యదర్శి బి బి రాముడు, పుల్లన్న,భాష, బోయ వెంకట్ స్వామి, బోయఆంజనేయులు తదితరులు పాల్గొన్నారు.

# పొరపాటట.. సవరించారట

**బండి ఆత్మకూరు నంది పత్రిక ఏప్రిల్ 6:** గ్రేట్ త్రి పంచాయతీరాజ్ కార్యదర్శుల జీతాల విషయంలో పొరపాటు జరిగిందని దాన్ని సవరించామని చెబుతూ రాష్ట్ర చీఫ్ సెక్రటరీ శశిభూషణ్ పేరట ఉత్తర్వులు జారీ అయ్యాయి. ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వము పంచాయత్ రాజు మరియు గ్రామీణ అభివృద్ధి శాఖలో ప్రభుత్వం కీలక మార్పులు చేసింది. ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం విడుదల చేసిన తాజా ఉత్తర్వుల ప్రకారము పంచాయతీ కార్యదర్శుల జీతాల్లో సవరణ చేశారు. ఇప్పటికే 2025 నవంబర్ 4న విడుదలైన ఉత్తర్వులలో గ్రేడ్ 3 పంచాయతీ కార్యదర్శుల జీతం 28,280 నుంచి 89,720 గా పేర్కొన్నారు. అందులో పొరపాటు చేసుకోవడంతో ప్రభుత్వం దాన్ని సవరించి తాజా ఉత్తర్వులు జారీ చేసింది. తాజా ఉత్తర్వుల ప్రకారం గ్రేడ్-3 కార్యదర్శుల జీతాన్ని 25,220 నుంచి 80,910 గా నిర్ణయించారు. ఈ మార్పును వెంటనే అమలు చేయాలని పంచాయతీల శాఖ కమిషనర్ కు ప్రభుత్వం ఆదేశాలు జారీ చేసింది.

# విచారణ జరిపి చట్టపరంగా న్యాయం చేస్తాం





## కర్నూలు ఎస్పీ విక్రాంత్ పాటిల్ ఐపియస్

**కర్నూలు ప్రతినిధి నందిపత్రిక** ప్రజా ఫిర్యాదుల పరిష్కార వేదిక (పబ్లిక్ గ్రీవెన్స్ రెడ్రెస్సల్ సిస్టం) కార్యక్రమానికి 101 ఫిర్యాదులు వచ్చాయి ప్రజా ఫిర్యాదుల పరిష్కార వేదిక ద్వారా స్వీకరించిన ఫిర్యాదుల పై త్వరితగతిన స్పందించి, పరిష్కరించాలని పోలీసు అధికారులను ఆదేశించిన జిల్లా ఎస్పీకర్నూల్ కొత్తపేటలోని కర్నూల్ టూ టౌన్ పోలీస్ స్టేషన్ ప్రక్కన ఉన్న ఎస్పీ క్యాంపు కార్యాలయంలో కర్నూలు ఎస్పీ విక్రాంత్ పాటిల్ ఐపియస్ సోమవారం ప్రజా ఫిర్యాదుల పరిష్కార వేదిక కార్యక్రమం నిర్వహించారు. జిల్లాలోని వివిధ ప్రాంతాల నుండి ప్రజా ఫిర్యాదుల పరిష్కార వేదిక కార్యక్రమం కు వచ్చిన ప్రజల సమస్యల వినతులను స్వీకరించి ఫిర్యాదిదారులతో జిల్లా ఎస్పీ మాట్లాడి వారి యొక్క సమస్యలను అడిగి తెలుసుకున్నారు.

**ప్రజా ఫిర్యాదుల పరిష్కార వేదిక కార్యక్రమానికి ఈ రోజు మొత్తం 101 ఫిర్యాదులు వచ్చాయి.**

**వచ్చిన ఫిర్యాదుల్లో కొన్ని ...** 1) బిఎస్సీ నర్సింగ్ చేశాము. కర్నూలు గవర్నమెంట్ హాస్పిటల్ లో స్టాఫ్ నర్స్ ఉద్యోగాలు ఇప్పిస్తామని చెప్పి ఉండవెల్లికి చెందిన సుధాకర్ రూ. 1 లక్ష 70 వేలు తీసుకోని మోసం చేశాడని కర్నూలు శరీన్ నగర్ కు చెందిన యశోద, నందిని లు ఫిర్యాదు చేశారు. 2) తీసుకున్న అప్పు కట్టినా కూడా ఇంకా అప్పు ఉందని ఎకరా పొలం స్వాధీనం చేసుకున్న భవాని గిడ్డయ్య పై చర్యలు తీసుకోవాలని గూడురు మండలం, గుడిపాడు కు చెందిన ఎర్రగిడ్డయ్య ఫిర్యాదు చేశారు.3) లోన్ ఇప్పిస్తామని డబ్బులు తీసుకొని మోసం చేసిన వ్యక్తి పై చర్యలు తీసుకోవాలని కర్నూలు, బండిమెట్టకు చెందిన షేక్ ఫాతిమా ఫిర్యాదు చేశారు.4) నా కుమారుడి కి నంద్యాలకు చెందిన కరీముల్లా గవర్నమెంట్ ఉద్యోగం ఇప్పిస్తానని రూ. 5 లక్షలు తీసుకోని మోసం చేశాడని కల్లూరు మండలం, దొడ్డిపాడు గ్రామం కు చెందిన ఖాజా హుస్సేన్ ఫిర్యాదు చేశారు.5) గుంటూరు కు చెందిన సత్తిబాబు సాఫ్ట్ వేర్ ఉద్యోగం ఇప్పిస్తామని చెప్పి రూ. 2 లక్షలు తీసుకోని మోసం చేశాడని కర్నూలు, చిదంబరరావు స్ట్రీట్ కు చెందిన భరత్ ఫిర్యాదు చేశారు.6) మా స్థలాన్నిఆక్రమించి గొడవలు చేస్తున్న వ్యక్తుల పై చర్యలు తీసుకోవాలని ఆదోని, కార్వన్ పేటకు చెందిన లక్ష్మి ఫిర్యాదు చేశారు. 7) సేవ్ ఎర్త్ మనీ పేరుతో హైదరాబాద్ కు చెందిన వ్యక్తులు పేపర్ లోప్రకటన ఇచ్చారు. హైదరాబాద్ కు చెందిన సనా ఉల్లా, చైతన్య, సయిదాబేగం, సత్యలు కలిసి కర్నూలు జిల్లాకు చెందిన 80 మంది (ఒక్కొక్కరి ) నుండి రూ. 12 వేల 500 తీసుకొని ల్యాప్ టాప్ లు ఇచ్చారు. క్యాంటీన్ లు ఏర్పాటు చేయించారు. రూ. 20 వేల జీతం ఇస్తామని చెప్పి మొదటగా నమ్మించారు. కిరాణం సరుకులు పంపుతామని చెప్పి అందరికి మొత్తం రూ. 18 లక్షలు మోసం చేశారని పెద్దకడుబూరు మండలం, బసల దొడ్డి గ్రామం కు చెందిన హేమంత్ రెడ్డి ఫిర్యాదు చేశారు. ప్రజా ఫిర్యాదుల పరిష్కార వేదిక కార్యక్రమానికి వచ్చిన ఫిర్యాదులన్నింటి పై చట్ట ప్రకారం విచారణ జరిపి, బాధితులకు న్యాయం చేస్తామని, సమస్యలను త్వరితగతిన పరిష్కరిస్తామని ఈ సంధర్భంగా కర్నూలు ఎస్పీ విక్రాంత్ పాటిల్ ఐపియస్ హామీ ఇచ్చారు. ఈ ప్రజా ఫిర్యాదుల పరిష్కార వేదిక కార్యక్రమంలో కర్నూలు అడిషనల్ ఎస్పీ అడ్మిన్ హుస్సేన్ పీరా, సిఐలు శివ శంకర్, విజయ లక్ష్మీ పాల్గొన్నారు.

# కరవు రహిత రాష్ట్రమే ప్రభుత్వ లక్ష్యం

# ఎమ్మెల్యే కోట్ల జయసూర్యప్రకాష్ రెడ్డి

## వెంకటాపురం చెరువును పరిశీలించిన డోన్ శాసనసభ్యులు

## నీటి భద్రతపై 100 రోజుల ప్రత్యేక కార్యాచరణ

## భూగర్భ జలాల పెంపునకు సాగునీటి సంఘాలు కృషి చేయాలి

**నంది పత్రిక -డోన్** రాష్ట్రాన్ని కరవు రహితంగా తీర్చిదిద్ది, ప్రతి ఎకరాకు సాగునీరు అందించడమే ప్రజా ప్రభుత్వ ప్రధాన లక్ష్యమని డోన్ శాసనసభ్యులు కోట్ల జయసూర్యప్రకాష్ రెడ్డి పేర్కొన్నారు. ప్రభుత్వ ఆదేశాల మేరకు 'నీటి భద్రత - సాగునీటి సంఘాల బాధ్యత' కార్యక్రమంలో భాగంగా సోమవారం ఆయన డోన్ మండలంలోని వెంకటాపురం చెరువును సంబంధిత అధికారులతో కలిసి క్షేత్రస్థాయిలో పరిశీలించారు.

**క్షేత్రస్థాయి పరిశీలన అధికారులకు ఆదేశాలు** చెరువు ప్రస్తుత పరిస్థితి, నీటి నిల్వ సామర్థ్యం, గండ్లు పడిన చోట మరమ్మతుల అవసరాలపై ఎమ్మెల్యే అధికారులను అడిగి తెలుసుకున్నారు. అలాగే ఈ ప్రాంతంలో భూగర్భజలాల స్థితిగతులపై సుదీర్ఘంగా చర్చించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, నీటి భద్రత బలోపేతమైతేనే వ్యవసాయం, పరిశ్రమలు, గ్రామీణాభివృద్ధి సాధ్యమవుతాయని స్పష్టం చేశారు.

**భూగర్భ జలాల పెంపునకు స్పష్టమైన లక్ష్యాలు** భూగర్భ జలాల మట్టాన్ని గణనీయంగా పెంచేందుకు ప్రభుత్వం నిర్దేశించిన లక్ష్యాలను ఎమ్మెల్యే ఈ సందర్భంగా వివరించారు:వేసవికి ముందు: భూగర్భ జలాలు 6 మీటర్ల లోపలే అందుబాటులో ఉండాలి.వర్షాకాలం ముగిసేసరికి: ఈ లోతును 3 మీటర్లకు చేర్చేలా పకడ్బందీ చర్యలు చేపట్టాలి.

**100 రోజుల యాక్షన్ ప్లాన్**రాష్ట్రవ్యాప్తంగా నీటి సంరక్షణ కోసం ప్రభుత్వం 100 రోజుల ప్రత్యేక యాక్షన్ ప్లాన్ రూపొందించిందని ఎమ్మెల్యే తెలిపారు. ఇందులో భాగంగా ముఖ్యంగా:వాటర్ బడ్జెట్ & వాటర్ ఆడిట్: నీటి వినియోగం, లభ్యతపై శాస్త్రీయ అంచనా.పునరుద్ధరణ పనులు: చెరువులు, కాల్వలు, చెక్ డ్యాంల మరమ్మతులు.రీచార్జ్ పద్ధతులు: భూగర్భ జలాలు పెరిగేలా ఇంకుడు గుంతలు, రీచార్జ్ స్ట్రక్చర్లపై దృష్టి.సాగునీటి సంఘాల పాత్ర కీలకంస్థానిక సాగునీటి సంఘాలు కేవలం పనులకే పరిమితం కాకుండా, నీటి సంరక్షణను ఒక సామాజిక బాధ్యతగా తీసుకోవాలని పిలుపునిచ్చారు. చెరువుల పునరుద్ధరణ ద్వారా సాగునీటి లభ్యత పెరిగి, తద్వారా ప్రాంతీయ వ్యవసాయోత్పత్తి మెరుగుపడుతుందని ఆశాభావం వ్యక్తం చేశారు. ప్రజల సహకారం, అధికారుల సమన్వయంతో డోన్ నియోజకవర్గాన్ని రాష్ట్రంలోనే ఆదర్శవంతమైన నీటి సంరక్షణ నియోజకవర్గంగా తీర్చిదిద్దుతామని ఎమ్మెల్యే కోట్ల జయసూర్యప్రకాష్ రెడ్డి ధీమా వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర వాల్మీకి బోయ కార్పొరేషన్ డైరెక్టర్ వలసల రామకృష్ణ, సలీంద్ర శ్రీనివాసులు, నీటి పారుదల శాఖ అధికారులు, సాగునీటి సంఘాల ప్రతినిధులు, స్థానిక నాయకులు రైతులు పాల్గొన్నారు.



# డోన్ మున్సిపాలిటీలో రికార్డు స్థాయి ఆస్తి పన్ను వసూలు

## సిబ్బందిని అభినందించిన ఎమ్మెల్యే కోట్ల

**నందిపత్రిక -డోన్** డోన్ మున్సిపాలిటీ చరిత్రలో మునుపెన్నడూ లేని విధంగా రికార్డు స్థాయిలో ఆస్తి పన్నులు వసూలు కావడం పట్ల డోన్ శాసనసభ్యులు కోట్ల జయసూర్య ప్రకాష్ రెడ్డి హర్షం వ్యక్తం చేశారు. మున్సిపల్ కమిషనర్ శ్రీ ప్రసాద్ గౌడ్ ఆధ్వర్యంలో నిర్వహించిన ప్రత్యేక అభినందన సభకు ఆయన ముఖ్య అతిథిగా హాజరయ్యారు. ఈ ఏడాది మున్సిపాలిటీలో మునుపెన్నడూ లేని విధంగా 4 కోట్ల 10 లక్షల ఆస్తి పన్ను విజయవంతంగా వసూలైంది.ఈ ఘనత సాధించిన మున్సిపల్ సిబ్బందిని ప్రోత్సహిస్తూ ఎమ్మెల్యే సమక్షంలో కేక్ కటింగ్ కార్యక్రమం నిర్వహించారు. ప్రజా సేవలో నిజాయితీ: సిబ్బంది కట్టుదిట్టమైన పనితీరును ప్రశంసిస్తూ, భవిష్యత్తులో కూడా ఇదే నిజాయితీతో ప్రజా సేవలో ముందుకు సాగాలని ఎమ్మెల్యే సూచించారు. ఇంటింటికీ వెళ్లి ప్రజలకు అవగాహన కల్పించడం, క్రమశిక్షణతో పని చేయడం వల్లే ఈ అసాధ్యమైన రికార్డు సాధ్యమైందని ఆయన కొనియాడారు.

**కార్మికులకు అండగా.. పండ్ల పంపిణీ** కేవలం పన్నుల వసూళ్లే కాకుండా, ప్రజా ఆరోగ్యం కోసం నిరంతరం శ్రమిస్తున్న క్షేత్రస్థాయి సిబ్బందిపై కూడా ఎమ్మెల్యే తన ఉదారతను చాటుకున్నారు. మండుతున్న వేసవి తీవ్రతను దృష్టిలో ఉంచుకుని, మున్సిపల్ వర్కర్లకు ఎమ్మెల్యే స్వహస్తాలతో సెమీ ఆర్గానిక్ పండ్లను పంపిణీ చేశారు. తీవ్రమైన ఎండలను సైతం లెక్కచేయకుండా ప్రజల ఆరోగ్యం కోసం కష్టపడుతున్న కార్మికుల సేవలు అమూల్యమైనవి. వారికి అండగా ఉండటం మన బాధ్యత అని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర వాల్మీకి బోయ కార్పొరేషన్ డైరెక్టర్ వలసల రామకృష్ణ,సలీంద్ర శ్రీనివాసులు,మున్సిపల్ కమిషనర్ ప్రసాద్ గౌడ్, వివిధ విభాగాల అధికారులు, మున్సిపల్ సిబ్బంది కార్మికులు పాల్గొన్నారు.



నంది

మంగళవారం 07 - 04 -2026

# దళిత క్రైస్తవులకు ఎస్సీ హోదా కల్పించాలి

**కర్నూలు నంది పత్రిక....** రాజకీయ పార్టీల దళిత క్రైస్తవ ప్రజా సంఘాల ఆధ్వర్యంలో కర్నూల్ కలెక్టరేట్ కార్యాలయం ముందు ధర్నా కార్యక్రమానికి దళిత హక్కుల పోరాట సమితి డి హెచ్ పి ఎస్ జిల్లా ప్రధాన కార్యదర్శి సి.మహేష్ అధ్యక్షతన జరిగిన ఈ కార్యక్రమంలో ప్రజా సంఘాల ఐక్యవేదిక నాయకుడు బస్తిపాడు రామకృష్ణారెడ్డి.పిఓపి నాయకులు రత్నం ఏసేపు. రైతుకూలీ రాష్ట్ర నాయకుడు సుంకన్న. రైతు సంఘం రాష్ట్ర కార్యదర్శి కే.జగన్నాథం. సిపిఐ నగర కార్యదర్శి పి.రామకృష్ణారెడ్డి సిపిఎం జిల్లా నాయకులు విజయ్. ఏఐవైఎఫ్ జిల్లా కార్యదర్శి కే.శ్రీనివాసులు ఏఐఎస్ఎఫ్ జిల్లా అధ్యక్షులు సోమన్న, కెవిపిఎస్ నగర కార్యదర్శి భాస్కర్ ఎస్డిబిఐ నాయకులు చాంద్ బాషా ముస్లిం మైనార్టీ నాయకులు అమీద్ ఎస్సీ, ఎస్టీ,బీసీ నాయకులు శేష ఫణి. క్రిస్టియన్ నాయకులు శ్రీరాములు మాట్లాడుతూ దళిత క్రిస్టియన్లకు ఎస్సీ హోదా కల్పించాలని సుప్రీంకోర్టు తీర్పును పునః ఈ సందర్భంగా వక్తలు సూచించారు. ప్రెసిడెన్షియల్ ఆర్డర్ 1950 ప్రకారం మూడు మతాలకు పరిమితం చేశారన్నారు. 1956లో సిక్కులకు, 1990లో బౌద్ధులకు కల్పించారన్నారు. ఈ మూడు మతాలలో మారిన దళితులకు మాత్రమే ఎస్సీ హోదా వర్తిస్తుంది. కానీ క్రైస్తవం ఇస్లాం మతం స్వీకరించిన వారికి ఎస్సీ హోదా వర్తించదని ఏరకంగా అంటారని వారు ఈ సందర్భంగా ఆవేదన వ్యక్తం చేశారు. ఈ విషయంపై ఆర్టికల్ 76 సంబంధిత ప్రశ్నకు ప్రెసిడెన్షియల్ ఆర్డర్ ప్రకారం రాజ్యాంగంలోని నిబంధనలు, సమానత్వ భావం, మత స్వేచ్ఛ వంటి అంశాలను పరిగణ లోకి తీసుకోవాలని వారన్నారు. భారతదేశంలో దళితుల చారిత్రకంగా, సామాజికంగా ఆర్థిక వికాసానికి గురైన సంగతి గౌరవకోర్టు పేర్కొంది అని వారన్నారు. సమ దళితుల మత మార్పిడి జరిగినప్పటికీ వారి దళిత క్రైస్తవులుగా మారినంత మాత్రాన వారి వివక్షత, వెనకబడిన పరిస్థితులు మారవు అని వారన్నారు. ఇలాంటి విషయాలను దళిత క్రైస్తవుల విషయమై ఉపాధి అవకాశాలు, రిజర్వేషన్లు వంటి అంశాలను పరిశీలించాలని 1989 ఎస్సీ. ఎస్టీ అట్రాసిటీ చట్టం పేర్కొందని వారన్నారు. 2007లో జస్టిస్ రంగనాథ మిశ్రా కమిషన్ ప్రతిపాదించిన నివేదికలో దళితులు క్రైస్తవులుగా మారిన వారిని మతం మారిన కారణంగా 1950 ప్రెసిడెన్షియల్ ఆర్డర్ ను సవరించి దళిత క్రైస్తవులను ఎస్సీ హోదా కల్పించాలని సూచించింది అన్నారు. ఇది కేంద్రంలో ఉన్న బిజెపి ప్రభుత్వం దళిత క్రైస్తవులు, ముస్లింలకు ఎస్సీ హోదా కల్పించాలని అంశంపై సమగ్ర పరిశీలన కోసం జస్టిస్ బాలకృష్ణ నేతృత్వంలో ఒక కమిషన్ 2022లో వేసిందని వారు అన్నారు. దాని కాలం పరిమితి రెండు సంవత్సరాలు కొనసాగుతూ ఉందని ఆ నివేదిక పరిశీలన అనంతరం తగిన సూచనలపై కేంద్ర ప్రభుత్వం నిర్ణయం తీసుకుంటుందని. అందువల్ల 2026 మార్చి 24న జరిగిన తీర్పు రాజ్యాంగంలోని ప్రాధాన్య అంశాలను భంగం కలిగించకుండా పరిగణలోకి తీసుకోవాలని వారు సూచించారు. అందుకే సుప్రీంకోర్టు ఇచ్చిన తీర్పును పున సమీక్షించాలని అందువల్ల కేంద్ర ప్రభుత్వం చర్యలు తీసుకోవాలని,1950లో రాష్ట్రపతి జారీ చేసిన రెసిడెన్షియల్ ఆర్డర్ ను సవరించి దళిత క్రైస్తవులకు ఎస్సీ హోదా కల్పించాలని ఈ సందర్భంగా వారు ప్రభుత్వాన్ని కోరారు.ఈ కార్యక్రమంలో డి హెచ్ పి ఎస్ జిల్లా అధ్యక్షులు రామచంద్ర నాయకులు బిసన్న నల్ల అన్న అశోక్, సి కుమార్. ప్రసాద్ శైలజ.భీమేశ్వరి కెవిపిఎస్ నాయకులు యేసు రాజు పాల్గొన్నారు.




## ప్రభుత్వ భూములను పార్టీ కార్యాలయాలకు ధారాదత్తం చేస్తారా?

**లీజుల పేరుతో ఆక్రమణలు సాగిస్తే సహించం**

**పేదలకు ఇళ్ల స్థలాలు ఇవ్వడంలో లేని చిత్తశుద్ధి పార్టీలకెందుకు?**

**సిపిఐ జిల్లా కార్యదర్శి ఎన్. రంగనాయుడు ధ్వజం**




**నంద్యాల ప్రతినిధి. ఏప్రిల్ 06 . (నంది పత్రిక ):**రాష్ట్రంలో ఏ పార్టీ అధికారంలో ఉంటే ఆ పార్టీ నేతలు ప్రజా ప్రయోజనాల కోసం ఉన్న ప్రభుత్వ భూములను పార్టీ కార్యాలయాల పేరుతో లీజులకు తీసుకోవడం దుర్మార్గమని సిపిఐ జిల్లా కార్యదర్శి ఎన్. రంగనాయుడు, సహాయ కార్యదర్శి బాబా ఫక్రుద్దీన్ విమర్శించారు. సోమవారం సాయిబాబా నగర్‌లోని సిపిఐ కార్యాలయంలో నిర్వహించిన విలేకరుల సమావేశంలో వారు మాట్లాడారు.నంద్యాల జిల్లా ఏర్పడి నాలుగేళ్లు పూర్తవుతున్న తరుణంలో, నాడు వైఎస్సార్సీపీ ప్రభుత్వం వ్యవసాయ పరిశోధన సంస్థ భూములను కలెక్టరేట్, మెడికల్ కాలేజీ కోసం తీసుకున్నప్పుడు ప్రస్తుత మంత్రి ఎన్.ఎం.డి ఫరూక్ తీవ్రంగా వ్యతిరేకించారని వారు గుర్తు చేశారు. నాడు ప్రతిపక్ష నేతగా ప్రశ్నించిన ఫరూక్, నేడు అధికారంలోకి రాగానే మార్కెట్ యార్డుకు చెందిన రెండెకరాల భూమిని ఏడాదికి కేవలం వెయ్యి రూపాయల లీజుతో టీడీపీ జిల్లా కార్యాలయం కోసం తీసుకోవడం దుర్మార్గమన్నారు. గతంలో వైఎస్సార్సీపీ ఎమ్మెల్యే రవిచంద్ర కిషోర్ రెడ్డిని విమర్శించిన మీరు, ఈరోజు అదే బాటలో ఎలా వెళ్తారని ప్రశ్నించారు. ఈ విషయం మీద ఇప్పటికైనా ప్రభుత్వం పునరాలోచించుకోవాలన్నారు. మార్కెట్ యార్డ్ భూములకు సంబంధించి గోస్పాడు మండలం యాళ్లూరు గ్రామానికి చెందిన రైతు ఇప్పటికే కోర్టును ఆశ్రయించారని, నూనెపల్లె గ్రామానికి చెందిన భూమిని ఎలా తీసుకుంటారని వారు నిలదీశారు. ఇటీవలే చాబోలు, రైతునగరం వంటి గ్రామాల్లోనూ నాయకులు ప్రభుత్వ భూములను ఆక్రమించారని ఆరోపించారు. పార్టీ కార్యాలయాల కోసం జీఓలు తెచ్చుకోవడంలో ఉన్న ఉత్సాహం పేదల ఇళ్ల స్థలాలపై ఎందుకు లేదని ప్రశ్నించారు.టీడీపీ ప్రభుత్వం ఏర్పడి రెండు సంవత్సరాలు గడుస్తున్నా ప్రభుత్వానికి చిత్తశుద్ధి లేదని, గత ప్రభుత్వంలో గుర్తించిన 13 వేల మంది ఇళ్లు లేని పేదలను నేటికీ పట్టించుకోలేదన్నారు. ఎన్నికల హామీలో ఇచ్చిన 2 సెంట్ల స్థలం, ఇంటి నిర్మాణానికి 5 లక్షల రూపాయల సాయం ఇప్పటికీ నెరవేర్చలేదన్నారు. గత నెలలో పట్టణ పేదల కోసం మంత్రి ఫరూక్ కార్యాలయాన్ని ముట్టడించామని గుర్తు చేస్తూ, వెంటనే పేదలకు ఇళ్ల స్థలాలు ఇవ్వాలని, లేని పక్షంలో నిరుపేదలను సమీకరించి పెద్ద ఎత్తున ఆందోళన నిర్వహిస్తామని హెచ్చరించారు.రాష్ట్ర ప్రభుత్వం నిర్వహించే 'ప్రజా సమస్యల పరిష్కార వేదిక'లో నంద్యాల జిల్లా 23వ స్థానంలో ఉండటం అధికారుల బాధ్యతారాహిత్యమేనని వారు పేర్కొన్నారు. కేవలం కలెక్టర్ వద్దకు వచ్చే అర్జీలు మాత్రమే పరిష్కారం అవుతున్నాయని, మిగిలిన జిల్లా స్థాయి అధికారులు సమస్యలను పరిష్కరించడం లేదని ఆరోపించారు.ఈ కార్యక్రమంలో సిపిఐ జిల్లా కార్యవర్గ సభ్యుడు జి నాగరాముడు. సిపిఐ జిల్లా సమితి సభ్యుడు డి శ్రీనివాసులు.జి. లక్ష్మీదేవి, భూమని శ్రీనివాసులు.. ఆంధ్రప్రదేశ్ మహిళా సమాఖ్య పట్టణ కార్యదర్శి సుశీలమ్మ పాల్గొన్నారు.

## ప్రజాసమస్యల పరిష్కారంలో నిర్లక్ష్యం వద్దు

**జిల్లా కలెక్టర్ డా.ఏ.సిరి**



**కర్నూలు, నంది పత్రిక....**ప్రజాసమస్యల పరిష్కారంలో నిర్లక్ష్యం వద్దని జిల్లా కలెక్టర్ డా.ఏ.సిరి తెలిపారు...సోమవారం కలెక్టరేట్ సునయన ఆడిటోరియంలో "ప్రజా సమస్యల పరిష్కార వేదిక" (పబ్లిక్ గ్రీవెన్స్ రెడ్రెసెల్ సిస్టమ్ - పిజిఆర్ఎస్) కార్యక్రమం ద్వారా ప్రజల నుండి కలెక్టర్ వినతులను స్వీకరించారు.ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ ా+=ా సమస్యల పరిష్కారంలో మరింత శ్రద్ధ తీసుకోవాలని అధికారులను ఆదేశించారు. పిటిషనర్లకు ఇచ్చే ఎండార్స్‌మెంట్ ను స్పష్టంగా ఇవ్వడం లేదని, అందువల్ల సంతృప్తి శాతం తగ్గుతోందన్నారు. ఎండార్స్మెంట్ స్పష్టంగా ఉండాలని, ఒక వేళ సమస్య పరిష్కరించ లేకపోతే ఎందువల్ల సమస్యను పరిష్కరించలేకపోతున్నామో, పిటిషనర్లకు బాగా అర్థమయ్యేలా వివరించాలన్నారు. ముఖ్యంగా రెవెన్యూ, సర్వే శాఖల అధికారులు ఈ అంశంపై ప్రత్యేక శ్రద్ధ చూపాలన్నారు.. చాలా మంది అధికారులు గడువు ముగిసే చివరి నిమిషంలో (ఉదాహరణకు 100 రోజులు సమయం ఉంటే 90వ రోజున) దరఖాస్తులను చూసి హడావుడిగా చర్యలు తీసుకుంటున్నారన్నారు. ఇలా చేయకూడదని,ఫిర్యాదు అందిన మొదటి రోజే దానిని పరిశీలించి, పరిష్కారానికి సంబంధించి తగిన చర్యలు తీసుకోవాలన్నారు. పిటిషనర్ ఫిర్యాదు అందిన వెంటనే వారితో మాట్లాడాలన్నారు. ఒక సర్వేయర్ 5 మంది పిటిషనర్ల కు సంబంధించి సర్వే చేసినప్పటికీ, సర్వే సర్టిఫికేట్ ఇవ్వనందున అతని ఇంక్రిమెంట్లు కట్ చేయడం జరిగిందన్నారు. పనిలో నిర్లక్ష్యం వహిస్తే ఎవరిపైనైనా కఠిన చర్యలు ఉంటాయన్నారు. రీఓపెన్, ఇంప్రాపర్ రెడ్రెసల్ పూర్తిగా శాతాన్ని తగ్గించాలని కలెక్టర్ అధికారులను ఆదేశించారు. కార్యక్రమంలో జాయింట్ కలెక్టర్ నూరుల్ ఖమర్, డిఆర్ఓ సి.వెంకట నారాయణమ్మ, హౌసింగ్ పిడి చిరంజీవి, జిల్లా అధికారులు పాల్గొన్నారు.

## జిల్లాలోని కాలువలు, చెరువులు, ఫీడర్ చానెల్స్ లో నీటి నిల్వ సామర్థ్యాన్ని పెంచాలి

**వర్షపు నీటిని ఒడిసిపట్టి భూగర్భ జల మట్టాలను పెంచాలి**

**శకునాలమ్మ చెరువును అన్ని విధాలుగా అభివృద్ధి చేయాలి**

**జిల్లా కలెక్టర్ డా.ఏ.సిరి**



**కర్నూలు నంది పత్రిక....**జిల్లాలోని కాలువలు, చెరువులు, ఫీడర్ చానెల్స్ లో నీటి నిల్వ సామర్థ్యాన్ని పెంచాలని జిల్లా కలెక్టర్ డా.ఏ.సిరి అధికారులను ఆదేశించారు.సోమవారం ఓర్వకల్లు మండలం శకునాల గ్రామం మైనర్ ఇరిగేషన్ ట్యాంక్ వద్ద నీటి భద్రత సాగునీటి సంఘాల బాధ్యత కార్యక్రమంలో భాగంగా పూడికతీత పనులను కలెక్టర్ ప్రారంభించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ జిల్లాలో ప్రతీ నీటి చుక్కని సంరక్షించేందుకు రాబోయే 100 రోజులలో తీసుకోవలసిన చర్యలపై ప్రణాళిక రూపొందించి అమలు చేస్తున్నామన్నారు. జిల్లాలో గ్రామ, మండలాల వారీగా ఉన్న చెరువులు, కాలువలు, ఫీడర్ చానెల్స్ లను గుర్తించి వాటికి నీటి ప్రవాహం, నీటి నిల్వ సామర్థ్యాన్ని గుర్తించి నీటి ప్రవాహానికి ఉన్న అడ్డంకులు తొలగించడానికి, చెరువులలో నీటి నిల్వ సామర్థ్యాన్ని పెంచేందుకు పూడికతీత తదితర పనులను చేపట్టేందుకు చర్యలు తీసుకుంటున్నామన్నారు. వర్షపు నీటి పరిరక్షణ, భూగర్భ జలాల పెంపు ప్రధాన లక్ష్యంగా 'నీటి భద్రత- సాగునీటి సంఘాల బాధ్యత' కార్యక్రమం నిర్వహించడం జరుగుతుందన్నారు. వీ+చీ=జు+టా కింద శకునాలమ్మ చెరువును అన్ని విధాలుగా అభివృద్ధి చేసే విధంగా చర్యలు చేపడుతున్నామన్నారు. చెరువుకు నీళ్లు వచ్చేలా, దాని పూడిక తీయడం, ఫీడర్ ఛానల్ (వంక)ను శుభ్రం చేసి చెరువుకు నీళ్లు వచ్చేలా పునరుద్ధరించడం జరుగుతుందన్నారు. చెరువులను పునరుద్ధరించడం ద్వారా నీటి వనరులను మెరుగుపరచడం జరుగుతుందన్నారు.. కార్యక్రమంలో మైనర్ ఇరిగేషన్ డీఈ బ్రహ్మానంద రెడ్డి, ఏఈ రియాజ్, స్థానిక ప్రజా ప్రతినిధులు తదితరులు పాల్గొన్నారు.

## సర్వేయర్ కు క్లాస్ పీకిన కలెక్టర్

**బండి ఆత్మకూరు నంది పత్రిక ఏప్రిల్ 6:** విధి నిర్వహణలో అల సత్వం, నిర్లక్ష్యం వహించే వారికి ఇదే ఆఖరి చాన్స్! ఈసారి అలాంటి అధికారులపై చర్యలు తీవ్రంగా ఉంటాయని కలెక్టర్ రాజకుమారి గనియ తీవ్రంగా హెచ్చరించారు. సోమవారం ప్రజా సమస్యల పరిష్కార వేదిక కు సంబంధించిన కార్యక్రమంలో పాల్గొన్న కలెక్టర్ వీడియో కాన్ఫరెన్స్ పాల్గొని పలువురు ఉద్యోగస్తులపై కలెక్టర్ ఆగ్రహం వ్యక్తం చేశారు. బండి ఆత్మకూరు మండల సర్వేయర్ నాగప్రసాద్ పనితీరు సరిగా లేదని తీవ్రంగానే హెచ్చరించారని తాజా సమాచారం. రైతులు ఇచ్చే ఫిర్యాదుల విషయంలో సర్వేయర్ సరిగా స్పందించడం లేదని తెలుస్తోంది. నెలల తరబడి నుండి రైతు సమస్యలను పరిష్కరించడంలో తీవ్ర జాప్యం చేస్తున్నట్లుగా తెలుస్తోంది. ఇకనుండి ఇలాంటి మెమోలు, షోకాజ్ నోటీసులు ఉండవు. చర్యలు తీవ్ర కఠినంగా ఉంటాయని కలెక్టర్ హెచ్చరించినట్లు తెలుస్తోంది. ప్రజా సమస్యల పరిష్కార వేదికలో పాల్గొనే అధికారులు సమయపాలన పాటించడం లేదని, ఉదయం 9:30 గంటలకే హాజరుకావాల్సి ఉండగా 11 గంటల తర్వాత కొంతమంది అధికారులు పీజిఆర్ఎస్కు హాజరవుతున్నారని కలెక్టర్ అసంతృప్తి వ్యక్తం చేశారు. పిజిఆర్ఎస్ లో కొందరు అధికారుల పనితీరు ఏమాత్రం సరిగా లేదని, అటువంటి అధికారులతో వచ్చేవారం ప్రత్యేకంగా సమీక్ష నిర్వహిస్తానని కలెక్టర్ పేర్కొన్నట్లుగా తెలుస్తోంది.

## 22 ఏ, చుక్కల భూముల సమస్యలకు పరిష్కారం

**జిల్లా కలెక్టర్ డా.ఏ.సిరి**




**కర్నూలు, నంది పత్రిక....**జిల్లాలో 22 ఏ, చుక్కల భూముల సమస్యలను పరిష్కరించడం జరుగుతోందని జిల్లా కలెక్టర్ డా.ఏ.సిరి పేర్కొన్నారు. సోమవారం కలెక్టరేట్ లోని కాన్ఫరెన్స్ హాల్ లో 22 ఏ, చుక్కల భూములకు సంబంధించి వచ్చిన దరఖాస్తులను పరిష్కరించి కర్నూలు రూరల్, వెల్దుర్తి మరియు తుగ్గలి మండలాలకు చెందిన పది మంది రైతులకు కలెక్టర్ ప్రొసీడింగ్స్ ను అందచేశారు.కర్నూలు రూరల్ మండలం రుద్రవరం గ్రామానికి చెందిన జె. రామాం జనేయులు, శేషిరెడ్డి, గార్గేయపురం గ్రామ నివాసి నల్లగొట్ల లక్ష్మన్న, వెల్దుర్తి మండలం నర్సాపురం గ్రామానికి చెందిన దేశపోగు లక్ష్మమ్మ, దేశపోగు ఆంజనేయ, తుగ్గలి మండలానికి చెందిన ఉప్పరి సుబ్బరాయుడు, చంద్రశేఖర్ లకు చెందిన 22 ఏ, చుక్కల భూములకు పరిష్కారం చేసినట్లు కలెక్టర్ తెలిపారు.జిల్లాలో 22 ఏ, చుక్కల భూముల సమస్యలను పరిష్కరించేందుకు స్పెషల్ డ్రైవ్ నిర్వహిస్తున్నామని తెలిపారు.22 ఏ సమస్యలకు సంబంధించి ఈ ఏడాది 242 సమస్యలను పరిష్కరించడం జరిగ్9దాని, 32 వేల ఇనాం నుండి పట్టా సమస్యలను పరిష్కరించామని కలెక్టర్ తెలిపారు.

## దూండి రాకేశ్ కుమారుడు, కుమార్తె నూతన వస్త్ర బహూకరణ వేడుకకు హాజరైన లోకేశ్...

ఏపీ విద్యాశాఖ మంత్రి, టీడీపీ జాతీయ ప్రధాన కార్యదర్శి నారా లోకేశ్ నిన్న విజయవాడలో జరిగిన ఒక ప్రైవేట్ కార్యక్రమానికి హాజరయ్యారు. టీడీపీ నేత, ఆర్యవైశ్య వెల్ఫేర్ అండ్ డెవలప్‌మెంట్ కార్పొరేషన్ ఛైర్మన్ దూండి రాకేశ్ కుమారుడు, కుమార్తె నూతన వస్త్ర బహూకరణ వేడుకలో ఆయన పాల్గొన్నారు.

## ముందస్తు అడ్మిషన్ల అరికట్టాలి.

**విద్యను వ్యాపారంగా మారుస్తున్న ప్రైవేట్ కార్పొరేట్ పాఠశాలలు.**

**ముందస్తు అడ్మిషన్లు నిర్వహిస్తున్న పాఠశాలలపై చర్యలు తీసుకోవాలి.**

**నంది పత్రిక ఆదోని ప్రతినిధి ఏప్రిల్ 6** ఆదోని పట్టణంలో స్థానిక డి ఎస్ ఎఫ్ ఆఫీసు నందు పత్రికా విలేకరుల సమావేశంలో డి ఎస్ ఎఫ్ రాష్ట్ర అధ్యక్షుడు ధనాపురం రాష్ట్ర కార్యదర్శి బాలు మాట్లాడుతూ ఆదోని పట్టణంలో ప్రైవేట్ కార్పొరేట్ విద్యాసంస్థల్లో అక్రమంగా ముందస్తు అడ్మిషన్లు నిర్వహిస్తూ ప్రభుత్వ నిబంధనలకు విరుద్ధంగా వచ్చే అకాడమిక్ అడ్మిషన్లు ముందస్తు అడ్మిషన్లు నిర్వహిస్తున్న పాఠశాలలు గుర్తింపు రద్దు చేయాలి. విద్యార్థులకు, తల్లిదండ్రులకు మాయమాటలు చెప్పి ముందస్తుగా అడ్మిషన్లు నిర్వహిస్తున్న ప్రైవేట్ కార్పొరేట్ యాజమాన్యాలపై చర్యలు తీసుకోవాలి. జిల్లా విద్యాశాఖ అధికారులు ఇప్పటికైనా కళ్లు తెరిచి ముందస్తు అడ్మిషన్లు నిర్వహిస్తున్న ఆ విద్యా సంస్థలపై చర్యలు తీసుకోవాలి. అని డి ఎస్ ఎఫ్ విద్యార్థి సంఘంగా డిమాండ్ చేస్తున్నాము. వచ్చే అకాడమీ కేర్ అడ్మిషన్లు ఏ విధంగా ముందస్తుగానే నిర్వహిస్తారని డి ఎస్ ఎఫ్ విద్యార్థి సంఘంగా ప్రశ్నిస్తున్నాము... ఇలాగే కొనసాగితే పెద్ద ఎత్తున ఆందోళన కార్యక్రమాలు నిర్వహిస్తాం.ఏ పాఠశాల అయితే ముందస్తు అడ్మిషన్లు నిర్వహిస్తున్నారో ఆ పాఠశాలల ముందు ఆందోళన కార్యక్రమాలు నిర్వహిస్తామని ఉన్నత విద్యాశాఖ అధికారులకు తెలియజేస్తున్నాము. ఈ కార్యక్రమంలో డి.ఎస్.ఎఫ్ నాయకులు మహేష్, అరవింద్, విక్రమ్, హనుమేష్, రమణ తదితరులు పాల్గొన్నారు.




## సద్గురువుల సాన్నిధ్యంతోనే దైవానుగ్రహ ప్రాప్తి.

**పూర్వజన్మ సుకృతముంటేనే సద్గురువుల అనుగ్రహం.**



**మంత్రాలయం ఏప్రిల్ 06 (నందిదినపత్రిక ప్రతినిధి)** పూర్వ జన్మ సుకృతముంటేనే సద్గురువుల అనుగ్రహం లభిస్తుందని ఆగురువుల సాన్నిధ్యంలోనే దైవానుగ్రహ ప్రాప్తి లభిస్తుందన్నది ఇతి హాసాల సారం. భగవంతుని పొందటానికి మనకు మార్గాన్ని చూపించగల వ్యక్తి గురువు. అందుకేనేమో 'గురుర్ విష్ణు- గురుదేవో మహేశ్వరః, గురుసాక్షాత్తు 'పరబ్రహ్మ-అంటున్నాయి పురాణేతిహాసాలు. ప్రతి మానవుడికి తన జీవితంలో గురువు ఉండాల్సిన అవసరం ఎంతైనా ఉంది మరి. సద్గురువుల సాన్నిధ్యం లేకుండా భగవంతుని దయను పొందటం దుర్లభమని వేద పండితులు పేర్కొంటున్నారు. మనిషికి మొదటి విషయం గురుదయ. మనకు గురుదయ ఉంటే మనకు ఆయన మార్గ దర్శకత్వం ఉంటే ఆమార్గ దర్శకత్వంకు అనుగుణంగా మనం వ్యవహరిస్తే మనం భగవంతుని సన్నిధికి చేరి ఆయన కృపను పొందుతామని లేకపోతే సాధించేది ఏదీ ఉండదంటున్నారు విజ్ఞులు. ఈ కారణంగా గురుదయ మనిషికి అవసరమని పురాణాలు పేర్కొంటున్నాయి. గురువు బోధించిన దానిని సాధ్యమైనంత వరకు అనుసరించడం మనిషి విధి అంటున్నాయి.

## సర్వే సర్టిఫికేట్ ఇవ్వని సర్వేయర్ కు ఇంక్రిమెంట్స్ కట్

### ఐ వి ఆర్ ఎస్ ద్వారా నెగెటివ్ ఫీడ్ బ్యాక్ వల్ల గూళ్యం విఆర్వో సస్పెన్షన్ జిల్లా కలెక్టర్ డా.ఏ.సిరి

**కర్నూలు, నంది పత్రిక....**సర్వే సర్టిఫికేట్ ఇవ్వని కారణంగా కౌతాళం -1 సచివాలయం గ్రామ సర్వేయర్ కు సీసీఏ రూల్స్ ప్రకారం రెండు ఇంక్రిమెంట్స్ కట్ చేస్తూ ఉత్తర్వులు జారీ చేశామని, అలాగే ఐ వి ఆర్ ఎస్ ద్వారా నెగెటివ్ ఫీడ్ బ్యాక్ వల్ల గూళ్యం విఆర్వోను సస్పెన్షన్ ఉత్తర్వులు జారీ చేశామని జిల్లా కలెక్టర్ డా.ఏ.సిరి ఒక ప్రకటనలో తెలిపారు.ఎఫ్ లైన్ అర్జీలకు ఐదుగురు అర్జీదారులకు సిటిజన్ కు సర్వే సర్టిఫికెట్ ఇవ్వని కారణంగా కౌతాళం -1 సచివాలయం గ్రామ సర్వేయర్ డి. విజయ్ కు సీసీఏ రూల్స్ ప్రకారం రెండు ఇంక్రిమెంట్స్ కట్ చేస్తూ ఉత్తర్వులు జారీ చేశామన్నారు. అలాగే కౌతాళం మండల సర్వేయర్ చీ.వీ. బసవ రాజయ్య గ్రామ సర్వేలపై తగిన విధంగా తనిఖీలు చేయని కారణంగా చార్జెస్ ఫ్రేమ్ చేయడం జరిగిందని కలెక్టర్ తెలిపారు.ఐ వి ఆర్ ఎస్ ద్వారా నెగెటివ్ ఫీడ్ బ్యాక్ వచ్చినందువల్ల హాలహర్వి మండలం గూ ళ్యం-×× గ్రేడ్ -1 విఆర్వో మరియు నిట్రవట్టి ఇంచార్జి వీఆర్వో టీ.వీ. నాగరాజు ను సస్పెన్షన్ చేస్తూ ఉత్తర్వులు జారీ చేశామని కలెక్టర్ వివరించారు.



# గ్రామాల్లో అందరికీ ఉపాధి పనులు కల్పించాలి

## అర్హులైన వారందరికీ పెన్షన్లు మరియు ఇల్లు మంజూరు చేయాలి

## ఆంధ్రప్రదేశ్ వ్యవసాయ కార్మిక గ్రామీణ కార్మిక సంఘం నాయకుల డిమాండ్

## ఎంపీడీవో కార్యాలయం ముందు ధర్నా

**నంది పత్రిక ఆదోని ప్రతినిధి ఏప్రిల్ 6** ఆదోని మండలంలో ఉపాధి హామీ కూలీలకు అందరికీ తక్షణమే పనులు కల్పించాలని, ముఖ హాజరు రద్దు చేయాలని, అర్హులైన వృద్ధులు, వితంతువులు, వికలాంగులకు, పెన్షన్లు మంజూరు చేయాలని, అర్హత కలిగిన వాళ్ళందరికీ ఇల్లు మంజూరు చేసి పెండింగ్ లో ఉన్న వారికి ఇంటి బిల్లులు ఇవ్వాలని కోరుతూ ఆంధ్ర ప్రదేశ్ వ్యవసాయ కార్మిక, గ్రామీణ కార్మిక సంఘం ఆధ్వర్యంలో సోమవారం ఎంపీడీవో కార్యాలయం ముందు ధర్నా చేపట్టారు. ధర్నాకు వ్యవసాయ కార్మిక సంఘం మండల కార్యదర్శి రామాంజనేయులు అధ్యక్షత వహించారు. ఈ సందర్భంగా వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా ఉపాధ్యక్షులు కే లింగన్న మాట్లాడుతూ, జాతీయ గ్రామీణ ఉపాధి హామీ చట్టాన్ని నిర్వీర్యం చేసి విబి గ్రాంజీ పథకాన్ని కేంద్రంలోని బిజెపి ప్రభుత్వం తెచ్చిందని దీనివల్ల కూలీలకు చేయడానికి పనులు దొరకడం లేదని విమర్శించారు. గతంలో వందలాది రకాల పనులను గుర్తిస్తే ప్రస్తుతం కేవలం 20 రకాల పనులకు మాత్రమే అవకాశం ఉందని దీనివల్ల అందరికీ పనులు కల్పించడంలో ప్రభుత్వం విఫలమైందని విమర్శించారు. అందుకే అందరికీ పని కల్పించలేని విబి గ్రాంజీ పథకాన్ని రద్దు చేయాలని, మహాత్మా గాంధీజాతీయ గ్రామీణ ఉపాధి హామీ చట్టాన్ని కొనసాగించి అందరికి పనులు కల్పించాలని డిమాండ్ చేశారు. అలాగే గత నాలుగు సంవత్సరాలుగా గత వైసిపి ప్రభుత్వం ప్రస్తుత ఇండియా ప్రభుత్వం రెండు కొత్త పెన్షన్లు ఇవ్వలేదని, దీంతో చాలామంది అర్హత కలిగిన వృద్ధులు మరియు వితంతువులు, వికలాంగులు, కొత్త పెన్షన్ల కోసం ఎదురుచూస్తున్నారని కానీ ప్రభుత్వం మాత్రం కాలయాపన చేస్తూ వారికి అన్యాయం చేస్తుందన్నారు. ఈ పెన్షన్ల సమస్యలపైగ్రామాల్లో కొచ్చే ప్రజాప్రతినిధులను నిలదీయాలని వారు పిలుపునిచ్చారు. అలాగే ఇళ్ళ నిర్మాణం కోసం వందలాదిమంది దరఖాస్తు చేసుకున్నప్పటికీ, కేవలం గ్రామానికి 10 కి మించి ఇల్లు మంజూరు చేయడం లేదని దీంతో చాలామంది లబ్ధిదారులు ఇల్లు నిర్మించుకొని లబోదిబోమంటున్నారని విమర్శించారు. కావున తక్షణమే



అర్హులైన వారందరికీ పేదలకు ఇల్లు మంజూరు చేసి ఇంటి వయానికి 5 లక్షల రూపాయలు ఇవ్వాలని డిమాండ్ చేశారు. అలాగే గతంలో ఇల్లు నిర్మించుకున్న వారికి వివిధ స్థాయిలో బిల్లులు బకాయిలు ఉన్నాయని వాటిని తక్షణమే చెల్లించాలని డిమాండ్ చేశారు.

ఈ కార్యక్రమంలో రైతు సంఘం మండల కార్యదర్శి అయ్యప్ప వ్యవసాయ కార్మిక సంఘం నాయకులు గోవిందు, లక్ష్మన్న, కర్ణ, కమల్నాథ్, తిమ్మప్ప, చిన్న బుడ్డి వెంకటేష్, రైతు సంఘం మండల నాయకులు హనుమంత్ రెడ్డి కెవిపిఎస్ మండల కార్యదర్శి తిక్కప్ప కెవిపిఎస్ నాయకులు పరమేష్, మరియు వివిధ గ్రామాల వ్యవసాయ కార్మికులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

# డోన్ పట్టణాభివృద్ధిపై ఎమ్మెల్యే కోట్ల జయసూర్య ప్రకాశ రెడ్డి కీలక సమీక్ష

### అధికారులు, ఇంజనీరింగ్ విభాగంతోలి - మున్సిపల్ కార్యాలయంలో సమావేశం

### పనుల్లో నాణ్యత పాటించాలి గడువులోగా పూర్తి చేయాలి: ఎమ్మెల్యే ఆదేశం





**నందిపత్రిక –డోన్** డోన్ పట్టణాన్ని సర్వాంగ సుందరంగా తీర్చిదిద్దడమే లక్ష్యంగా డోన్ శాసనసభ్యులు కోట్ల జయసూర్య ప్రకాష్ రెడ్డి మున్సిపల్ అధికారులతో కీలక సమీక్షా సమావేశం నిర్వహించారు. సోమవారం స్థానిక మున్సిపల్ కార్యాలయంలో జరిగిన ఈ సమావేశంలో ఇంజనీరింగ్ విభాగం సిబ్బంది, మున్సిపల్ అధికారులతో కలిసి పట్టణంలో జరుగుతున్న పలు అభివృద్ధి పనుల పురోగతిని ఆయన అడిగి తెలుసుకున్నారు.ఈ సందర్భంగా పట్టణంలో కొనసాగుతున్న కింది అంశాలపై ఎమ్మెల్యే సుదీర్ఘంగా చర్చించారు. పట్టణంలో ట్రాఫిక్ సమస్యలు తలెత్తకుండా జరుగుతున్న రోడ్ల విస్తరణ పనులు. ఆధునిక డ్రైనేజీ వ్యవస్థ, మురుగు నీటి శుద్ధి ప్లాంట్ల ఏర్పాటు. పట్టణంలో పచ్చదనం పెంపొందించే కార్యక్రమాలు శానిటేషన్ మెరుగుదలపై వివిధ కాలనీల్లో నిలిచిపోయిన ప్రాజెక్టులను వెంటనే పునరుద్ధరించాలని సూచించారు.

**నాణ్యత విషయంలో రాజీ వద్దు** సమీక్షా సమావేశంలో ఎమ్మెల్యే మాట్లాడుతూ ప్రజలకు మెరుగైన మౌలిక వసతులు కల్పించడంలో ఎట్టి పరిస్థితుల్లోనూ రాజీ పడకూడదని అధికారులను హెచ్చరించారు. ప్రతి పనిలోనూ నాణ్యత ఉండాలి, నిర్దేశించిన సమయానికే పనులు పూర్తి కావాలి. ప్రభుత్వ నిధులు దుర్వినియోగం కాకుండా పారదర్శకంగా పనులు జరిగేలా చూడాల్సిన బాధ్యత అధికారులదే అని స్పష్టం చేశారు.

**భవిష్యత్ ప్రణాళికలు**రానున్న కాలంలో పట్టణ జనాభా అవసరాలకు అనుగుణంగా కొత్త ప్రాజెక్టుల రూపకల్పనపై కూడా ఈ సమావేశంలో చర్చించారు. అభివృద్ధి కార్యాచరణలో వేగం పెంచి, డోన్ పట్టణాన్ని ఆదర్శవంతంగా మార్చేందుకు అధికారులు సమన్వయంతో పనిచేయాలని ఆయన పిలుపునిచ్చారు. ఈ సమావేశంలో వాల్మీకి బోయ కార్పొరేషన్ డైరెక్టర్ వలసల రామకృష్ణ,సలీంద్ర శ్రీనివాసులు, మున్సిపల్ కమిషనర్, ఇంజనీరింగ్ అధికారులు ఇతర విభాగాల సిబ్బంది పాల్గొన్నారు.

# నారాయణ పాఠశాలలో ఘనంగా వార్షికోత్సవ వేడుకలు.



## ఏ.జి.మ్ రమేష్ కుమార్ & క్లస్టర్ ప్రిన్సిపాల్ అన్వర్ బాషా ఆధ్వర్యంలో.

**నంది పత్రిక ఆదోని ప్రతినిధి ఏప్రిల్ 6** ఆదోని పట్టణంలో నారాయణ పాఠశాల వారి మొదటి వార్షికోస్తవం మున్సిపల్ మైదానంలో అంగరంగా వైభావముగా నిర్వహించడం జరిగినది. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా ఆదోని డిప్యూటీ డిఇ ఓ రాజేంద్రప్రసాద్ మరియు మున్సిపల్ అసిస్టెంట్ కమిషనర్ నాజిర్ & ఆదోని టిడిపి యూత్ లీడర్ మారుతి నాయుడు & టూ టౌన్ సిఐ రాజశేఖర్ రెడ్డి అతిథులుగా క్లస్టర్ ప్రిన్సిపల్ ఎం అన్వర్ భాష మరియు స్పోర్ట్స్ ఆర్ అండ్ డి అరుణ్ పవన్ హై స్కూల్ జెడ్ సి శ్రీహరి రెడ్డి ఈఛాంప్స్ ప్రియాంక & ఈ జెడ్ సి జైబా ఏజిమ్ అనలసిస్ట్ పవన్, సాఫ్ట్ స్కిల్స్ ఆర్ ఎస్ టి ప్రకాష్, ఐటీ టీం లీడర్ శివ ఈ సభ కు అధ్యక్షత వహించినటువంటి ఆదోని నారాయణ ప్రిన్సిపల్ శ్రీలక్ష్మీ రెడ్డి మాట్లాడుతూ ఈరోజు మన నారాయణ పాఠశాల మొదటి వార్షికోత్సవ వేడుకలను జరుపుకోవడం ఎంతో ఆనందంగా ఉంది ఈ ప్రత్యేకమైన రోజున మనందరం ఇక్కడ కలుసుకోవడం ఎంతో సంతోషకరం గడిచిన విద్యా సంవత్సరం మనకు ఎన్నో విజయాలను, జ్ఞాపకాలను అందించింది చదువులోనే కాకుండా ఆటపాటలు, సాంస్కృతిక కార్యక్రమాలలో కూడా మన విద్యార్థులు తమ ప్రతిభను చాటుకున్నారు మన పాఠశాల కేవలం పుస్తక జ్ఞానమే కాకుండా, క్రమశిక్షణ, నైతిక విలువలు, మరియు సామాజిక బాధ్యతను కూడా బోధిస్తుంది మనమందరం ఈ ఎత్తుకు ఎదగడానికి, నిరంతరం శ్రమిస్తున్న ఉపాధ్యాయులకు, మరియు మనకు మద్దతుగా నిలుస్తున్న తల్లిదండ్రులకు కృతజ్ఞతలు తెలిపారు. అన్వర్ బాషా మాట్లాడుతూ ఈ రోజు మన విద్యార్థులు ప్రదర్శించబోయే వివిధ సాంస్కృతిక కార్యక్రమాలు, వారి సృజనాత్మకతకు అద్దంపడతాయి ఈ రోజును చిరస్మరణీయంగా మార్చిన ప్రతి ఒక్కరికి ధన్యవాదాలు డిప్యూటీ డి ఇ ఓ రాజేంద్ర ప్రసాద్ మాట్లాడుతూ మీ పాఠశాల వార్షికోత్సవానికి హాజరవ్వడం నాకు దక్కిన గౌరవం. ఇలాంటి కార్యక్రమాలు ఇక్కడి ఉత్సాహాభరితమైన, చైతన్యవంతమైన విద్యా వాతావరణానికి నిదర్శనం మారుతీ నాయుడు మాట్లాడుతూ పాఠశాల సంపూర్ణ వికాసానికి కట్టుబడి ఉండటాన్ని ప్రతిబింబించే ఉత్సాహభరితమైన ప్రదర్శనలను, అద్భుతమైన ప్రతిభను నేను ప్రత్యక్షంగా చూశాను విద్యార్థులందరికీ, గుర్తుంచుకోండి, అంకితభావం మరియు పట్టుదలతోనే విజయం లభిస్తుంది. పాఠశాలలో మీ



సమయాన్ని ఆస్వాదించండి మరియు అభివృద్ధి చెందడానికి ప్రతి అవకాశాన్ని ఉపయోగించుకోండి. నేటి ప్రదర్శనలో తమ అంకితభావం స్పష్టంగా కనబడుతున్న ఉపాధ్యాయులకు మరియు సిబ్బందికి నా హృదయపూర్వక అభినందనలు రెండవ పట్టణ సర్కిల్ ఇన్స్పెక్టర్ రాజశేఖర్ రెడ్డి మాట్లాడుతూ వార్షికోత్సవ వేడుక పాఠశాల సమాజంలో గర్వం మరియు ఐక్యతా భావాన్ని పెంపొందిస్తుంది, ఎందుకంటే ఇది ఆ సంవత్సరపు విజయాలను మరియు విద్య యొక్క సానుకూల ప్రభావాన్ని సమీక్షించుకోవడానికి అందరినీ ఒకచోట చేర్చుతుంది ఇది విద్యార్థులు, ఉపాధ్యాయులు మరియు తల్లిదండ్రుల మధ్య బంధాన్ని బలపరుస్తూ, వారి కృషికి మరియు సృజనాత్మకతకు గుర్తింపు పొంది రాణించడానికి ఒక అవకాశాన్ని కూడా అందిస్తుంది కార్యక్రమం అనంతరం మారుతీ నాయుడు పుట్టినరోజు వేడుకను జరుపుకున్నారు ఈ కార్యక్రమములో విద్యార్థిని విద్యార్థుల యొక్క తల్లిదండ్రులు మరియు ఉపాధ్యాయ బృందం పాల్గొనడం జరిగినది.

# నంద్యాల 9వ వార్డులో సీసీ రోడ్డు పనులకు భూమి పూజ చేసిన మంత్రి ఎన్ఎండి ఫరూక్



**నంద్యాల సిటీ బ్యూరో ఏప్రిల్ 06 ( నంది పత్రిక )** నంద్యాల పట్టణ అభివృద్ధిలో భాగంగా 9వ వార్డు పరిధిలోని గుడిపాటి గడ్డలో నూతనంగా నిర్మించనున్న సీసీ రోడ్డు పనులకు రాష్ట్ర న్యాయశాఖ మరియు మైనారిటీ సంక్షేమ శాఖ మంత్రివర్యులు ఎన్ఎండి ఫరూక్ సోమవారం భూమి పూజ నిర్వహించారు. 9 వార్డ్ టీడీపీ ఇంచార్జి చెన్నం శెట్టి శ్రీనివాసులు ఆధ్వర్యంలో జరిగిన ఈ కార్యక్రమంలో మంత్రి ఫరూక్ ముఖ్య అతిథిగా పాల్గొని పూజా కార్యక్రమాలు నిర్వహించి పనులను ప్రారంభించారు. ఈ సందర్భంగా మంత్రి ఫరూక్ మాట్లాడుతూ ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు గారి నాయకత్వంలో కూటమి ప్రభుత్వం ప్రజా సమస్యల పరిష్కారమే ధ్యేయంగా పనిచేస్తోందని తెలిపారు. పట్టణంలోని ప్రతి గల్లీలో మౌలిక సదుపాయాల కల్పనకు ప్రాధాన్యత ఇస్తున్నామని, నాణ్యతతో కూడిన పనులను నిర్ణీత సమయంలో పూర్తి చేయాలని అధికారులను ఆదేశించారు. ప్రజా అవసరాలను గుర్తించి వార్డు అభివృద్ధికి నిరంతరం కృషి చేస్తున్న 9 వార్డ్ టీడీపీ ఇంచార్జి చెన్నం శెట్టి శ్రీనివాసులును ఈ సందర్భంగా మంత్రి ఫరూక్ అభినందించారు. వార్డు ఇంచార్జి చెన్నం శెట్టి శ్రీనివాసులు మాట్లాడుతూ స్థానిక ప్రజల విన్నపం మేరకు మంత్రి ఫరూక్ గారి సహకారంతో ఈ సీసీ రోడ్డు పనులను చేపట్టడం జరిగిందని, వార్డులో ఇంకా పెండింగ్‌లో ఉన్న సమస్యలను మంత్రి ఫరూక్ గారి దృష్టికి తీసుకెళ్లి పరిష్కరిస్తామని తెలిపారు. ఈ కార్యక్రమంలో కామిని మల్లికార్జున, బోయ రామకృష్ణ, ఉప్పరి సురేష్, మిడత వెంకటేశ్వర్లు, సింహాద్రి సురేష్ బాబు, పెద్ది మురళి, పి వై రామాంజనేయులు, మచ్చ సురేష్, మహబూబ్, పత్తి సుబ్బయ్య, సంఘ బ్రహ్మం, గొల్ల శంకర్, సద్దాం హుస్సేన్, మాజీ కౌన్సిలర్ దేవరపాటి రవికుమార్, చలం బాబు, ఎల్లత్తల శ్రీనివాసులు, సంఘ రమణ, సంఘ జయంతి, తులసి, నీరజ, ప్రవళిక, నసీమా స్థానిక నాయకులు, కార్యకర్తలు, మున్సిపల్ అధికారులు మరియు వార్డు ప్రజలు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

# విచారణ జరిపి చట్టపరంగా న్యాయం చేస్తాం ..



## కర్నూలు ఎస్పీ విక్రాంత్ పాటిల్ ఐపియస్.

## ప్రజా ఫిర్యాదుల పరిష్కార వేదిక (పబ్లిక్ గ్రీవెన్స్ రెడ్రెస్సల్ సిస్టం) కార్యక్రమానికి 101 ఫిర్యాదులు.

## ప్రజా ఫిర్యాదుల పరిష్కార వేదిక ద్వారా స్వీకరించిన ఫిర్యాదుల పై త్వరితగతిన స్పందించి, పరిష్కరించాలని పోలీసు అధికారులను ఆదేశించిన ... జిల్లా ఎస్పీ.

**కర్నూలు నందిపత్రిక.....** కర్నూల్ కొత్తపేటలోని కర్నూల్ టూ టౌన్ పోలీస్ స్టేషన్ ప్రక్కన ఉన్న ఎస్పీ క్యాంపు కార్యాలయంలో కర్నూలు ఎస్పీ విక్రాంత్ పాటిల్ ఐపియస్ సోమవారం ప్రజా ఫిర్యాదుల పరిష్కార వేదిక కార్యక్రమం నిర్వహించారు.జిల్లాలోని వివిధ ప్రాంతాల నుండి ప్రజా ఫిర్యాదుల పరిష్కార వేదిక కార్యక్రమం కు వచ్చిన ప్రజల సమస్యల వినతులను స్వీకరించి ఫిర్యాది దారులతో జిల్లా ఎస్పీ మాట్లాడి వారి యొక్క సమస్యలను అడిగి తెలుసుకున్నారు.ప్రజా ఫిర్యాదుల పరిష్కార వేదిక కార్యక్రమానికి ఈ రోజు మొత్తం 101 ఫిర్యాదులు వచ్చాయి.

**వచ్చిన ఫిర్యాదుల్లో కొన్ని ...** 1) బిఎస్సీ నర్సింగ్ చేశాము. కర్నూలు గవర్నమెంట్ హాస్పిటల్ లో స్టాఫ్ నర్స్ ఉద్యోగాలు ఇప్పిస్తామని చెప్పి ఉండవెల్లికి చెందిన సుధాకర్ రూ. 1 లక్ష 70 వేలు తీసుకోని మోసం చేశాడని కర్నూలు శరీన్ నగర్ కు చెందిన యశోద, నందిని లు ఫిర్యాదు చేశారు. 2) తీసుకున్న అప్పు కట్టినా కూడా ఇంకా అప్పు ఉందని ఎకరా పొలం స్వాధీనం చేసుకున్న భవాని గిడ్డయ్య పై చర్యలు తీసుకోవాలని గూడూరు మండలం, గుడిపాడు కు చెందిన ఎర్రగిడ్డయ్య ఫిర్యాదు చేశారు.

3) లోన్ ఇప్పిస్తామని డబ్బులు తీసుకొని మోసం చేసిన వ్యక్తి పై చర్యలు తీసుకోవాలని కర్నూలు, బండిమెట్టకు చెందిన షేక్ ఫాతిమా ఫిర్యాదు చేశారు. 4) నా కుమారుడి కి నంద్యాలకు చెందిన కరీముల్లా గవర్నమెంట్ ఉద్యోగం ఇప్పిస్తానని రూ. 5 లక్షలు తీసుకోని మోసం చేశాడని కల్లూరు మండలం, దొడ్డిపాడు గ్రామం కు చెందిన ఖాజా హుస్సేన్ ఫిర్యాదు చేశారు. 5) గుంటూరు కు చెందిన సత్తిబాబు సాఫ్ట్ వేర్ ఉద్యోగం ఇప్పిస్తామని చెప్పి రూ. 2 లక్షలు తీసుకోని మోసం చేశాడని కర్నూలు, చిదంబరరావు స్ట్రీట్ కు చెందిన భరత్ ఫిర్యాదు చేశారు. 6) మా స్థలాన్నిఆక్రమించి గొడవలు చేస్తున్న వ్యక్తుల పై చర్యలు తీసుకోవాలని ఆదోని, కార్వన్ పేటకు చెందిన లక్ష్మీ ఫిర్యాదు చేశారు. 7) సేవ్ ఎర్త్ మనీ పేరుతో హైదరాబాద్ కు చెందిన వ్యక్తులు పేపర్ లోప్రకటన ఇచ్చారు. హైదరాబాద్ కు చెందిన సనా ఉల్లా, చైతన్య, సయిదాబేగం, సత్యలు కలిసి కర్నూలు జిల్లాకు చెందిన 80 మంది (ఒక్కొక్కరి ) నుండి రూ. 12 వేల 500 తీసుకొని ల్యాప్ టాప్ లు ఇచ్చారు. క్యాంటీన్ లు ఏర్పాటు చేయించారు. రూ. 20 వేల జీతం ఇస్తామని చెప్పి మొదటగా నమ్మించారు. కిరాణం సరుకులు పంపుతామని చెప్పి అందరికి మొత్తం రూ. 18 లక్షలు మోసం చేశారని పెద్దకడుబూరు మండలం, బసల దొడ్డి గ్రామం కు చెందిన హేమంత్ రెడ్డి ఫిర్యాదు చేశారు.ప్రజా ఫిర్యాదుల పరిష్కార వేదిక కార్యక్రమానికి వచ్చిన ఫిర్యాదులన్నింటి పై చట్ట ప్రకారం విచారణ జరిపి, బాధితులకు న్యాయం చేస్తామని, సమస్యలను త్వరితగతిన పరిష్కరిస్తామని ఈ సంధర్భంగా కర్నూలు ఎస్పీ విక్రాంత్ పాటిల్ ఐపియస్ హామీ ఇచ్చారు.ఈ ప్రజా ఫిర్యాదుల పరిష్కార వేదిక కార్యక్రమంలో కర్నూలు అడిషనల్ ఎస్పీ అడ్మిన్ హుస్సేన్ పీరా, సిఐలు శివ శంకర్, విజయ లక్ష్మీ పాల్గొన్నారు.

# ప్రజా ఫిర్యాదులను సత్వరమే పరిష్కరించాలి

## నగరపాలక అదనపు కమిషనర్ ఆర్‌జివి కృష్ణ



**కర్నూలు నంది పత్రిక....** ప్రజా ఫిర్యాదుల పరిష్కార వేదిక కార్యక్రమం ద్వారా వచ్చే ఫిర్యాదులను సత్వరమే పరిష్కరించాలని నగరపాలక సంస్థ అదనపు కమిషనర్ ఆర్‌జివి కృష్ణ ఆదేశించారు. సోమవారం స్థానిక ఎస్బిఐ ఎంప్లాయిస్ కాలనీలోని నగరపాలక సమావేశ భవనంలో నిర్వహించిన పీజిఆర్‌యస్‌కి 8 ఫిర్యాదులు రాగా, వాటి పరిష్కారానికి చర్యలు తీసుకుంటామని చెప్పారు. కార్యక్రమంలో డిప్యూటీ కమిషనర్ సతీష్ కుమార్ రెడ్డి, మేనేజర్ చిన్నరాముడు, ప్రజారోగ్య అధికారి డాక్టర్ ఎం.రఘు, ఎంఈ మనోహర్ రెడ్డి, పట్టణ ప్రణాళిక అధికారి అంజాద్ బాష, ఆర్వో స్వర్ణలత, టిడ్కో అధికారి డాక్టర్ పెంచలయ్య, తదితరులు పాల్గొన్నారు.

# జలమే జీవం.. మానవునికి జీవనాధారం

**ఆళ్లగడ్డ ప్రతినిధి: ఏప్రిల్ :6: నంది పత్రిక** ఆళ్లగడ్డ మండలం ఓబులంపల్లి గ్రామంలో నీటి భద్రత సాగునీటి సంఘాల బాధ్యత కార్యక్రమంలో తెలుగు గంగ చైర్మన్ సంజీవరెడ్డి, ఆళ్లగడ్డ తాసిల్దార్ జ్యోతి రత్నకుమారి ఎంపీడీవో నూర్జహాన్ బేగం ఏపీవో వెంకట్రాంరెడ్డి ఇరిగేషన్ డి ఈ శివారెడ్డి టిడిపి నాయకుడు పాపిరెడ్డి, పాల్గొన్న ఈ కార్యక్రమంలో వారు మాట్లాడుతూ భవిష్యత్ తరాలకు నీటి ఎద్దడి లేకుండా చూడవలసిన బాధ్యత నేడు మనందరిపై ఉంది అన్నారు. గ్రామాలలో నీటి సంఘాలు క్రియాశీలకంగా పనిచేసి చెరువులు కాలువల నిర్వహణను పర్యవేక్షించాలని సూచించారు. ప్రభుత్వ పథకాల ద్వారా నీటి నిలువ సామర్థ్యాన్ని పెంచేందుకు చర్యలు తీసుకుంటున్నామని పేర్కొన్నారు. ప్రజల భాగస్వామ్యం ఉంటేనే ప్రభుత్వం చేపట్టే ఏ పనినైనా విజయవంతం అవుతుందన్నారు. ప్రతి నీటి చుక్కను ఒడిసి పట్టాలని పిలుపునిచ్చారు. నీటి భద్రత కోసం రాష్ట్రవ్యాప్తంగా చేపడుతున్న బృహత్తర యజ్ఞం అన్నారు.ప్రతి నీటి బొట్టునూ ఒడిసిపట్టేలా చూడాలని చంద్రబాబు స్పష్టంచేశారు "రాష్ట్రస్థాయి నుంచి క్షేత్రస్థాయి వరకూ నీటి భద్రతపై ప్రత్యేక దృష్టి సారించేలా కార్యాచరణ ఉండాలని వారన్నారు ప్రతి నీటి చుక్కనూ సంరక్షించడం, ప్రతి ఎకరాకూ నీరందించడం, ప్రతి రైతుకూ భరోసా ఇవ్వడమే ఈ కార్యక్రమం అన్నారు. గ్రామ పంచాయతీల భాగస్వామ్యంతో సాగునీటి సంఘాలు డ్రైవింగ్ ఫోర్సుగా ఉండాలి నీరు మనందరికీ సర్వస్వం... దానిని సంరక్షించుకోవడానికే వంద రోజుల యాక్షన్ ప్లాన్ చేపట్టాం. నీటి భద్రత కోసమే కూటమి ప్రభుత్వం ముఖ్యమంత్రి నారా చంద్రబాబునాయుడు పనిచేస్తున్నారన్నారు ఈ కార్యక్రమంలో , రైతులు మండల నాయకులు గ్రామ రైతులు పాల్గొనడం జరిగింది.



# రెడ్ క్రాస్ ఆధ్వర్యంలో ఎస్పివై ఆగ్రో ఇండస్ట్రీలో ప్రథమ చికిత్స పై వర్క్ షాప్






**నంద్యాల ప్రతినిధి. ఏప్రిల్ 06 . (నంది పత్రిక ):**నంద్యాల పట్టణ శివారులోని ఎస్పివై ఆగ్రో ఇండస్ట్రీస్ నందు ఇండియన్ రెడ్ క్రాస్ సొసైటీ ఆధ్వర్యంలో మూడు రోజులపాటు ప్రథమ చికిత్స పై సిబ్బందికి ప్రొఫెషనల్ శిక్షణ ఇవ్వడం జరిగింది. తిరుపతి పద్మావతి యూనివర్సిటీ కి చెందిన డాక్టర్ చంద్రశేఖర్ రెండు రోజులపాటు ట్రైనింగ్ ఇవ్వగా చివరి రోజు ఇండియన్ రెడ్ క్రాస్ సొసైటీ నంద్యాల జిల్లా కార్యవర్గ సభ్యురాలు డాక్టర్ నెరవాటి అరుణ కుమారి ఎగ్జామినర్ గా హాజరై వారు నేర్చుకున్న శిక్షణను పరీక్షించి రెడ్ క్రాస్ గురించి ప్రథమ చికిత్స గురించి వారికి పూర్తిస్థాయి అవగాహన కల్పించారు.

# గ్రీవెన్స్ పరిష్కారంలో నిర్లక్ష్యం: అధికారులపై కలెక్టర్ అసంతృప్తి

**412 మందిలో 106 మందికి 'సున్నా' మార్కులు పనితీరుపై తీవ్ర అసంతృప్తి**

**సీఎం, డిప్యూటీ సీఎం ఎండార్స్ పిటిషన్ల నిర్లక్ష్యం సహించం**

**నంద్యాల బ్యూరో, ఏప్రిల్ 06(నంది పత్రిక):–** జిల్లాలో ప్రజా ఫిర్యాదుల పరిష్కారంలో నిర్లక్ష్యం ప్రదర్శిస్తున్న అధికారులపై జిల్లా కలెక్టర్ జి. రాజకుమారి తీవ్ర అసంతృప్తి వ్యక్తం చేశారు. సోమవారం కలెక్టరేట్‌లోని పీజీఆర్ఎస్ హాలులో నిర్వహించిన సమీక్ష సమావేశంలో అధికారుల పనితీరును సమగ్రంగా విశ్లేషించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ, జిల్లాలో మొత్తం 412 మంది అధికారుల పనితీరును ఓపిటిఎస్ (ఆఫీసర్ పెర్ఫార్మెన్స్ ట్రాకింగ్ సిస్టమ్) ద్వారా అంచనా వేయగా, 106 మంది అధికారులకు గ్రీవెన్స్ పరిష్కారంలో 'సున్నా' మార్కులు రావడం ఆందోళనకరమని కలెక్టర్ పేర్కొన్నారు. సంబంధిత అధికారులకు షోకాజ్ నోటీసులు జారీ చేయాలని ఆదేశించారు. సున్నా ర్యాంకింగ్ పొందిన అధికారుల్లో రెవెన్యూ శాఖ (తహసీల్దార్లు, సర్వే అధికారులు), పంచాయతీరాజ్ శాఖ (ఎంపీడీవోలు, డిప్యూటీ ఎంపీడీవోలు, పంచాయతీ డెవలప్మెంట్ అధికారులు), వ్యవసాయ శాఖ (అసిస్టెంట్ డైరెక్టర్లు), పోలీస్ శాఖ (ఎస్‌హెచ్‌ఓలు), మున్సిపల్ అడ్మినిస్ట్రేషన్ (మున్సిపల్ కమిషనర్లు, శానిటరీ సూపర్వైజర్లు), హౌసింగ్ శాఖ, వైద్య ఆరోగ్య శాఖ, సాంఘిక సంక్షేమ శాఖ, మైనారిటీ సంక్షేమ శాఖ, అటవీ శాఖ, మార్కెటింగ్/మార్క్‌ఫెడ్, విద్యాశాఖ (ఎంఈఓలు), రూరల్ డెవలప్మెంట్, డిఆర్డిఏ, సర్వే & ల్యాండ్ రికార్డ్స్ శాఖలకు చెందిన అధికారులు ఉన్నారని తెలిపారు. ప్రత్యేకంగా ఆళ్ళగడ్డ, కొత్తపల్లి, కోయిలకుంట్ల, పాణ్యం, నందికొట్కూరు మండలాలు మరియు పట్టణ ప్రాంతాల్లో కొందరు అధికారుల పనితీరు సంతృప్తికరంగా లేదని సూచించారు. అయితే, కొందరు అధికారులు ప్రజలతో నేరుగా మమేకమై ఫిర్యాదులను త్వరితగతిన పరిష్కరించడం ద్వారా మంచి పనితీరు కనబరిచారని అభినందించారు. ముఖ్యమంత్రి, ఉప ముఖ్యమంత్రి ఎండార్స్ చేసిన పిటిషన్లను నిర్లక్ష్యంగా వ్యవహరించడం తీవ్రమైన విషయమని కలెక్టర్ స్పష్టం చేశారు. మొత్తం 35 ముఖ్యమైన అర్జీలు పెండింగ్‌లో ఉంచడం లేదా తప్పుడు కారణాలతో మూసివేయడం గమనించినట్లు పేర్కొన్నారు. ఈ పిటిషన్లను తిరిగి ఓపెన్ చేసి, వాటిపై జిల్లా స్థాయిలో ప్రత్యక్ష విచారణ కొనసాగుతోందన్నారు. ఈ 35 పిటిషన్లలో ప్రధానంగా రెవెన్యూ (సిసిఎల్ఎ), దేవాదాయ శాఖ (ఎండోమెంట్స్), అటవీ శాఖ (పిసిసిఎఫ్ పరిధి), విభిన్న ప్రతిభావంతుల సంక్షేమ శాఖ, ఫ్యామిలీ వెల్ఫేర్, పంచాయతీరాజ్ ఇంజనీరింగ్, రూరల్ డెవలప్మెంట్, పోలీస్ శాఖ, సర్వే శాఖ, రిజిస్ట్రేషన్ శాఖ, వాటర్ రిసోర్సెస్ (ఈఎన్సీ), మున్సిపల్ అడ్మినిస్ట్రేషన్ తదితర శాఖలకు సంబంధించినవిగా ఉన్నాయని తెలిపారు. సంబంధిత ఆర్డీవోలు, ఎండోమెంట్స్ అధికారులు, అటవీ శాఖ అధికారులు పూర్తి వివరాలతో వ్యక్తిగతంగా హాజరుకావాలని ఆదేశించారు. వికలాంగ బాలుడికి హౌస్ సైట్ మంజూరులో జరిగిన ఆలస్యంపై కలెక్టర్ అసంతృప్తి వ్యక్తం చేస్తూ, ఇలాంటి సున్నితమైన కేసుల్లో ప్రత్యేక శ్రద్ధ అవసరమని సూచించారు. దేవాదాయ శాఖలో పిటిషన్ల పరిష్కారం మందగమనంగా ఉందని పేర్కొని, పనితీరు మెరుగుపరచాలని ఆదేశించారు. వచ్చే వారం ముఖ్యమంత్రి కార్యాలయం ద్వారా పిటిషన్లపై సమీక్ష జరగనున్న నేపథ్యంలో,



పెండింగ్‌లో ఉన్న అన్ని అర్జీలను తక్షణమే పరిష్కరించి 'జీరో పెండెన్సీ' సాధించాలని స్పష్టమైన గడువు విధించారు. మండల, డివిజనల్ స్థాయిలో తహసీల్దార్లు, ఎంపీడీవోలు, మున్సిపల్ కమిషనర్లు ప్రజా సమస్యల పరిష్కారంలో చురుకుదనం ప్రదర్శించాలని సూచించారు. సున్నా పనితీరు కనబరిచిన అధికారులకు షోకాజ్ నోటీసులు జారీ చేయాలని, పనితీరు మెరుగుపరచని పక్షంలో కఠిన చర్యలు తీసుకుంటామని కలెక్టర్ ఆదేశించారు. పనితీరు ఆధారంగా అధికారులకు ర్యాంకులు కేటాయిస్తున్నామని, విధుల పట్ల బాధ్యతను పెంపొందించుకోవాలని కలెక్టర్ సూచించారు. వచ్చే వారం అత్యధిక పెండింగ్ మరియు సున్నా పనితీరు కలిగిన 15 మంది అధికారులతో ప్రత్యేక సమీక్ష నిర్వహించనున్నట్లు తెలిపారు.

# విద్యార్థుల సొమ్మును కొల్లగొడుతున్న ఆర్ యూ రిజిస్ట్రార్ ను తొలగించాలి.

**రాయలసీమ యూనివర్సిటీ లో జరిగిన అవినీతి,అక్రమాలపై సమగ్రంగా విచారణ జరిపించాలి.**

**రాయలసీమ యూనివర్సిటీ పట్ల విద్యా శాఖ మంత్రి, ఉన్నత విద్యా మండలి స్పందించాలి.**

**అవినీతి రిజిస్ట్రార్ ను తొలగించకపోతే ఉద్యమాలు ఉధృతం చేస్తాం.**

**ఏఐఎస్ఎఫ్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి బందెల నాసర్ జీ హెచ్చరిక**

**కర్నూలు నంది పత్రిక....** రాయలసీమ యూనివర్సిటీ ని అవినీతికి కేరాఫ్ అడ్రస్ గా మార్చిన రిజిస్ట్రార్ ను తక్షణమే తొలగించాలని ఏఐఎస్ఎఫ్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి బందెల నాసర్ జీ, ఏఐఎస్ఏ రాష్ట్ర కార్యదర్శి ఎస్.నాగార్జున పీడీఎస్ యు రాష్ట్ర సహాయ కార్యదర్శి ఐ.రాజేష్ లు హెచ్చరించారు. సోమవారం మంగళగిరి లోని ఉన్నత విద్యా మండలి కార్యాలయం ముందు ధర్నా నిర్వహించి, అనంతరం ఉన్నత విద్యా మండలి కార్యదర్శి తిరుమల రావుకు వినతి పత్రం అందజేశారు. అనంతరం వారు మాట్లాడుతూ రాయలసీమ యూనివర్సిటీ అవినీతి అక్రమాలకు నిలయంగా మారిందని ఆగ్రహం వ్యక్తం చేశారు. ప్రస్తుత రిజిస్ట్రార్ బాధ్యతలు చేపట్టిన నాటి నుండి రాయలసీమ ఖజానాకు కన్నం వేసి, కోట్లాది రూపాయలను సొమ్ము చేసుకుంటున్నారని ఆరోపించారు. వర్సిటీ అభివృద్ధి కోసం ప్రభుత్వాలు ఇచ్చే నిధులు దుర్వినియోగానికి పాల్పడుతూ, యూనివర్సిటీ కి సంబంధించిన ప్రధాన అకౌంట్లో ఉన్న డబ్బులను ఖాళీ చేసి, అప్పుల ఊబిల్లోకి నెట్టి, అకౌంట్ లు ఖాళీగా ఉన్నాయని చూపిస్తున్నారని అసహనం వ్యక్తం చేశారు. విద్యార్థులపై అదనపు భారం వేసేందుకు ఫీజులు పెంచి, దోపిడీకి తెరలేపడం జరుగుతుందని అన్నారు. యూనివర్సిటీ టెండర్ల ప్రక్రియలో ఏకచక్రాధిపత్యం చెలాయిస్తూ, అనుకూలంగా ఉన్న వారిని కమిటీల్లో నియమించి, ముడుపులు చెల్లించిన వారికే కాంట్రాక్టులు ఇస్తున్నారని దుయ్యబట్టారు. యూనివర్సిటీ కి సంబంధించిన భూములు ఎకరాల్లో అన్యాక్రాంతం అయ్యాయని, వాటి పరిరక్షణకు యూనివర్సిటీ అధికారులు ఎలాంటి చర్యలు చేపట్టకపోవడం శోచనీయమని అన్నారు. ఇప్పటికే ప్రైవేట్ వ్యక్తులు ఎదేచ్ఛగా కబ్జాలు చేసి, అక్రమంగా నిర్మాణాలు చేపట్టడం జరుగుతుందని అన్నారు.అన్యాక్రాంతమైన వర్సిటీ భూములను కాపాడాలని, అనేకమార్లు ఫిర్యాదు చేసిన, తూతూ మంత్రంగా విచారించుకొని, ఆక్రమించుకున్నా రియల్ ఎస్టేట్ వ్యాపారులతో లోపాయికారి ఒప్పందం కుదుర్చుకొని కన్నెత్తి చూడని వైనం దాపరించిందని అన్నారు. రిజిస్ట్రార్ తీరుపై వీసీ కి ఫిర్యాదు చేసిన కల్లి బొల్లి మాటలు, కబుర్లు చెప్పి, మాట దాటి వేస్తున్నారని అన్నారు. కావున ఇప్పటికైనా రాష్ట్ర విద్యాశాఖ మంత్రి నారా లోకేష్, రాష్ట్ర ఉన్నత విద్యా మండలి అధికారులు స్పందించే యూనివర్సిటీలో జరిగిన అవినీతి అక్రమాలపై సమగ్రంగా విచారణ జరిపించి, అవినీతికి కేంద్ర బిందువుగా ఉన్న రిజిస్ట్రార్ ను తక్షణమే తొలగించాలని వారు డిమాండ్ చేశారు. లేనిపక్షంలో పెద్ద ఎత్తున ఉద్యమాలకు శ్రీకారం చుడతామని వారు హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో రాయలసీమ యూనివర్సిటీ ఏఐఎస్ఎఫ్ నాయకులు ఎస్.శరత్ కుమార్,హరీష్,శ్యామ్, పీడీఎస్ యు నాయకులు రమణ, ఆర్పీఎస్ఎఫ్ నాయకులు బి.నాగరాజు, బాలాజీ విద్యార్థులు భాష, మనోజ్,వెంకట్ తదితరులు పాల్గొన్నారు.




# ప్రజలకు సురక్షితమైన త్రాగునీరు అందించడమే లక్ష్యం





**- ఎంపీ బైరెడ్డి శబరి**

**కొత్తపల్లి – నంది పత్రిక:** ప్రజలకు సురక్షితమైన త్రాగనీరు అందించడమే కూటమి ప్రభుత్వ లక్ష్యమని నంద్యాల ఎంపీ బైరెడ్డి శబరి అన్నారు. సోమవారం మండలంలోని పెద్ద గుమ్మడాపురం గ్రామంలో ఎంపీ నిధుల తో నూతనంగా ఏర్పాటు చేసిన మినరల్ వాటర్ ప్లాంటును ప్రారంభించారు. అనంతరం ఆమె మాట్లాడుతూ పెద్ద గుమ్మడాపురం గ్రామంలో ఉన్న ప్రజల విన్నపం మేరకు మినరల్ వాటర్ ప్లాంట్ ను మంజూరు చేసి ప్రజలకు స్వచ్ఛమైన తాగునీరు అందించడం జరిగింది అన్నారు. అటవీ సమీపంలో ఉన్న ప్రజలకు స్వచ్ఛమైన తాగునీరు లేక ఇబ్బందులకు గురైన పరిస్థితి నెలకొంది అన్నారు. గ్రామస్తుల విన్నపం మేరకు తాను ప్రత్యేక చొరవతో ఎంపీ నిధులతో 5 లక్షల రూపాయలతో మినరల్ వాటర్ ఫ్లాంట్ 2 లక్షల రూపాయలతో విద్యుత్ కనెక్షను పైపులైను మంజూరు చేశామని తెలిపారు. ప్రజల సమస్యను , వినతులను ప్రజల నుంచి అర్జీలను తీసుకునీ ఎంపీ డాక్టర్ బైరెడ్డి శబరి పరిష్కరిస్తామన్నారు

**ఎత్తిపోతల పథకాలపై ప్రత్యేక దృష్టి...** కొత్తపల్లి మండలంలోని ముసలమడుగు గ్రామ శివారులో ఉన్న ఎత్తిపోతల పథకంపై ప్రత్యేక దృష్టి ఏర్పాటు చేసి ఎత్తిపోతల నిర్వహణను రైతులకు భారం కాకుండా ప్రత్యేక కృషి చేస్తామని నంద్యాల ఎంపీ బైరెడ్డి శబరి తెలిపారు. సోమవారం పెద్ద గుమ్మడాపురం గ్రామంలో గ్రామానికి చెందిన రైతులు ఎత్తిపోతల నిర్వహణ రైతులకు భారంగా మారిందని ఎత్తిపోతల నిర్వహణ ప్రభుత్వం తీసుకొని రైతులకు సకాలంలో సాగు నీరు అందించాలని నంద్యాల ఎంపీకి వినతిపత్రం ఇచ్చారు. ఈ విషయంపై స్పందించిన ఎంపీ ఎత్తిపోతల నిర్వహణపై రైతులకు భారం కాకుండా తాను ప్రత్యేక కృషి చేస్తానని రైతులకు హామీ ఇచ్చారు. రైతుల పొలాలకు సాగునీరు కష్టాలు లేకుండా ప్రభుత్వం దృష్టికి తీసుకెళ్లి ఎత్తిపోతల కష్టాలను రైతులకు లేకుండా చేస్తానని హామీ ఇచ్చారు. అలాగే ఆత్మకూరు సంగమేశ్వరం ప్రధాన రహదారి మొదలుకొని చిన్న గుమ్మడాపురం గ్రామంలోకి బీటీ రోడ్డు నిర్మాణం చేపట్టి గ్రామస్తుల రవాణా కష్టాలు లేకుండా చేయాలని గ్రామస్తులు ఎంపీ దృష్టికి తెలిపారు.

**స్వచ్ఛభారత్ కార్మికుడి ఆవేదన** మండలంలోని గువ్వలకుంట్ల గ్రామంలో స్వచ్ఛభారత్ కార్మికుడుగా పనిచేస్తున్న గూడెం దాసన్న ను ఉద్దేశ పూర్వకంగానే గ్రామ పంచాయతీ కార్యదర్శి , టిడిపి నాయకులతో కలసి తెల్ల పేపర్ మీద సంతకం చేయించుకుని ఉద్దేశ పూర్వకంగానే విధుల నుండి తొలగించారని కార్మికుడు ఆవేదన వ్యక్తం చేశారు తనకు న్యాయం చేసి తనను మళ్ళీ విధుల్లోకి తీసుకోవాలని ఎంపీ బైరెడ్డి శబరికి వినతి పత్రం అందించారు ఎంపీ బైరెడ్డి శబరి స్వచ్ఛభారత్ కార్మికుడికి న్యాయం చేస్తానని హామీ ఇచ్చారు

ప్రజల సమస్యలను పరిష్కరించేందుకు కృషి చేస్తానని ఎంపీ బైరెడ్డి శబరి అన్నారు ఈ కార్యక్రమంలో తహసిల్దార్ ఉమారాణి ఎంపీడీవో దాసరి మేరి డిప్యూటీ ఎంపీడీవో సుబ్బారావు ఆర్డబ్ల్యూఎస్ డి ఈ ఈ శ్రీనివాసరెడ్డి, ఏఈ జుబేర్ ఏపీవో విమలమ్మ టిడిపి రాష్ట్ర కార్యనిర్వాహక కార్యదర్శి డాక్టర్ కాకరవాడ చిన్న వెంకటస్వామి రాష్ట్ర సివిల్ సప్లై డైరెక్టర్ మహేష్ నాయుడు జడ్పిటిసి సోమల సుధాకర్ రెడ్డి టిడిపి నాయకులు తిక్క సామి, నాగశేషన్న యాదవ్, గంగన్న, రామచంద్రారెడ్డి, శ్రీనాథ్ రెడ్డి, కె.వి శివారెడ్డి, చిన్న పుల్లారెడ్డి, మధుసూదన్ రెడ్డి, శివారెడ్డి, రఘురామిరెడ్డి, షఫీ ఉల్లా, మున్నా, నూరుల, వెంకటేశ్వర్లు, రాజు, కాంట్రాక్టర్ జగన్ రెడ్డి పలు గ్రామాల టిడిపి నాయకులు కార్యకర్తలు సచివాలయం అధికారులు పాల్గొన్నారు



# జిల్లాలో నీటి భద్రత సాధనకు అధికారుల సమిష్టి కృషి అవసరం

**100 రోజుల ప్రత్యేక డ్రైవ్‌కు శ్రీకారం**

**చివరి ఆయకట్టు వరకు సాగునీటి సరఫరా లక్ష్యం**

**"యుక్తధార" ద్వారా పనుల పర్యవేక్షణ, జియో ట్యాగింగ్ తప్పనిసరి**

**జిల్లా కలెక్టర్ రాజకుమారి గణియా**

**నంద్యాల బ్యూరో, ఏప్రిల్ 06(నంది పత్రిక):–** జిల్లాలో నీటి భద్రత సాధన ప్రతి అధికారి ప్రధాన బాధ్యతగా భావించి సమిష్టిగా పనిచేయాలని జిల్లా కలెక్టర్ జి. రాజకుమారి అన్నారు. సోమవారం కలెక్టరేట్‌లోని పీజీఆర్ఎస్ హాల్‌లో "నీటి భద్రత – సాగునీటి సంఘాల బాధ్యత" అనే అంశంపై అధికారులతో సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ, రాష్ట్ర ప్రభుత్వం జారీ చేసిన జీవో నెం.10 మేరకు జలవనరుల శాఖ ఆధ్వర్యంలో "నీటి భద్రత సాగునీటి సంఘాల బాధ్యత" పేరుతో 100 రోజుల ప్రత్యేక కార్యక్రమాన్ని ప్రారంభించినట్లు తెలిపారు. ఈ కార్యక్రమం ఏప్రిల్ 6 నుంచి జూలై 14 వరకు కొనసాగుతుందని, దశలవారీగా అమలు చేయాలని సూచించారు. పనుల అమలు షెడ్యూల్ ప్రకారం ఏప్రిల్ 6 నుంచి 15 వరకు పనుల గుర్తింపు, ఏప్రిల్ 16 నుంచి 20 వరకు మంజూరు ప్రక్రియ పూర్తి చేయాలని, ఏప్రిల్ 21 నుంచి జూలై 9 వరకు పనులను అమలు చేయాలని, చివరగా జూలై 10 నుంచి 14 వరకు రిపోర్టింగ్ మరియు డాక్యుమెంటేషన్ పూర్తి చేయాలని ఆదేశించారు. జిల్లాలో నీటి వనరుల సమర్థ వినియోగం, సాగునీటి అందుబాటు పెంపు, భూగర్భ జలాల అభివృద్ధి లక్ష్యంగా ఈ కార్యక్రమాన్ని విజయవంతంగా అమలు చేయాలని పేర్కొన్నారు. జిల్లా స్థాయిలో ఏర్పాటు చేసిన కన్వర్జెన్స్ కమిటీలో జలవనరుల శాఖ ఎస్ఈతో పాటు వ్యవసాయం, పశుసంవర్ధక, ఉద్యానవనం, పంచాయతీ రాజ్, ఆర్‌డబ్ల్యూఎస్, పబ్లిక్ హెల్త్, ఎంఎన్ఆర్ఈజీఎస్, మత్స్య శాఖల అధికారులు సమన్వయంతో పనిచేయాలని ఆదేశించారు. ఎంపీడీవోలు, తహశీల్దార్లు తమ నియోజకవర్గ ఎమ్మెల్యేలతో సమన్వయం చేసుకుని ఎంఎన్ఆర్ఈజీఎస్ కింద మంజూరైన పనులను వెంటనే ప్రారంభించాలని సూచించారు. కార్యక్రమ ప్రారంభానికి సంబంధించిన ఫోటోలను పకడ్బందీగా డాక్యుమెంట్ చేసి పంపించాలని తెలిపారు. జిల్లాలో నీటి పారుదల వ్యవస్థపై ప్రత్యేక దృష్టి పెట్టాలని కలెక్టర్ పేర్కొన్నారు. కృష్ణా నది నుంచి శ్రీశైలం, పోతిరెడ్డిపాడు ద్వారా విడుదలయ్యే నీరు కేసీ కెనాల్, తెలుగు గంగ, ఎస్ఆర్బీసీ కాలువల ద్వారా చివరి ఆయకట్టు వరకు చేరేలా చర్యలు తీసుకోవాలని సూచించారు. ముఖ్యంగా నందికొట్కూరు, డోన్ ప్రాంతాల్లో నీటి ఎద్దడి అధికంగా ఉన్నందున ప్రత్యేక ప్రణాళికలు అమలు చేయాలని తెలిపారు. పాములపాడు మండలంలో భూగర్భ జలాల తగ్గుదల దృష్ట్యా పునరుద్ధరణ చర్యలు వేగవంతం చేయాలని ఆదేశించారు. కాలువలు పూడికపోవడం, ఫీడర్ మరియు ఫీల్డ్ ఛానల్స్ దెబ్బతినడం వల్ల నీటి సరఫరాలో అంతరాయం కలుగుతోందని పేర్కొంటూ, పూడికతీత, బుష్ క్లియరెన్స్, కట్టల బలపరిచే పనులను చేపట్టాలని సూచించారు. జిల్లాలోని 330 మైనర్ ఇరిగేషన్ చెరువులను పూర్తి స్థాయిలో నీటితో నింపే లక్ష్యంతో కార్యాచరణ చేపట్టాలని ఆదేశించారు. ఈ కార్యక్రమంలో ఉపాధి హామీ పథకం (ఎంఎన్ఆర్ఈజీఎస్) కీలక పాత్ర పోషిస్తుందని పేర్కొంటూ, ఎంపీడీవోలు సమర్థంగా అమలు చేయాలని సూచించారు. అన్ని పనులను "యుక్తధార" సాఫ్ట్‌వేర్ ద్వారా మానిటర్ చేస్తామని, ప్రతి పనికి జియో ట్యాగింగ్ తప్పనిసరి అని స్పష్టం చేశారు. ముఖ్యమంత్రి కార్యాలయం నుంచి నేరుగా పర్యవేక్షణ ఉంటుందని తెలిపారు. పనుల ప్రతి దశను డ్రోన్ ఫోటోలు, హై రిజల్యూషన్ చిత్రాలు, నివేదికల రూపంలో సమగ్రంగా నమోదు చేయాలని ఆదేశించారు. జిల్లా, మండల, గ్రామ స్థాయిల్లో కమిటీలను ఏర్పాటు చేసి బాధ్యతలను స్పష్టంగా నిర్వచించినట్లు తెలిపారు. మండల స్థాయిలో ఎంపీడీవో, తహశీల్దార్‌లు, గ్రామ స్థాయిలో విఆర్ఓ, పంచాయతీ కార్యదర్శులు సమన్వయంతో పనిచేయాలని సూచించారు. చెరువుల ఆక్రమణలను తొలగించి నీటి వనరులను సంరక్షించడం అత్యంత ప్రాధాన్యంగా తీసుకోవాలని కలెక్టర్ పేర్కొన్నారు. సంజామల మండలం ఆకుమళ్ల వాటర్‌షెడ్ ప్రాజెక్ట్, డోన్‌లోని ఎత్తుపెంట ప్రాజెక్ట్‌లను అధికారులు సందర్శించి 'రిడ్జ్ టు వ్యాలీ' విధానంపై అవగాహన పెంపొందించుకోవాలని సూచించారు. చెక్‌డ్యామ్‌లు, పెర్కొలేషన్ ట్యాంకులు, బోర్‌వెల్ రీచార్జ్ నిర్మాణాలపై దృష్టి సారించాలని, అధికారులు క్షేత్రస్థాయిలో పర్యటించి పరిస్థితులను స్వయంగా పరిశీలించాలని ఆదేశించారు. జిల్లాలోని అన్ని నియోజకవర్గాల్లో ప్రాజెక్టుల ప్రారంభం, జియో ట్యాగింగ్ తక్షణమే చేపట్టాలని స్పష్టం చేశారు.




# హాని ఫౌండేషన్ ఆధ్వర్యంలో అన్నదాన కార్యక్రమం

**కర్నూలు నంది పత్రిక....** కర్నూలు నందు పాణ్యం ఎమ్మెల్యే గౌరు చరిత కొడుకు గౌరు జనార్దన్ రెడ్డి పెళ్లి రోజు సందర్భంగా హనీ ఫౌండేషన్ తరపున అన్నదాన కార్యక్రమం చేపట్టమని తెపపగా వారి సహకారం 1000 మందికి పెద్దహాస్పిటల్ దగ్గర అనారోగ్యంతో వచ్చిన వాళ్లకు మంచి భోజనం పెట్టడం జరిగింది అని హనీ ఫౌండేషన్ చైర్మన్ హాని వర్షరెడ్డిపాల్గొన్నవారు. హనీ వర్షా రెడ్డి. రాజు. మహేష్. సలోమి. సుదర్శన్. గంగ. సురేంద్ర. తదితరులు పాల్గొన్నారు.



## బిజెపి జెండా దేశ ప్రజలకు అండ

## యువమోర్చా మండల అధ్యక్షులు శివకేశవ

**నందిపత్రిక –ప్యాపిలి** భారతీయ జనతా పార్టీ జెండా దేశ ప్రజలకు కొండంత అండ అని నంద్యాల జిల్లా కిసాన్ మోర్చా ఉపాధ్యక్షులు కేసీ మద్దిలేటి, ప్యాపిలి మండల బిజెపి అధ్యక్షులు కేబి. దామోదర్ నాయుడు, యువమోర్చా మండల అధ్యక్షులు శివకేశవ అన్నారు.బిజెపి 46వ ఆవిర్భావ దినోత్సవాన్ని పురస్కరించుకుని ప్యాపిలి పట్టణంలో పార్టీ శ్రేణులు వేడుకలను ఘనంగా నిర్వహించాయి. ఈ సందర్భంగా యువమోర్చా అధ్యక్షులు శివకేశవ ఆధ్వర్యంలో పట్టణంలో మొట్టమొదటిసారిగా బిజెపి జెండా కట్టను ఏర్పాటు చేసి, పతాకావిష్కరణ గావించారు.

**అభివృద్ధి పథంలో భారత్** ఈ కార్యక్రమాన్ని ఉద్దేశించి శివకేశవ మాట్లాడుతూ ప్రధానమంత్రి నరేంద్ర మోడీ తీసుకుంటున్న విప్లవాత్మక నిర్ణయాల వల్ల నేడు దేశం అభివృద్ధిలో ప్రపంచంలోనే అగ్రస్థానంలో నిలుస్తోందని కొనియాడారు. అమరావతి రాజధాని నిర్మాణంతో పాటు ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర అభివృద్ధికి కేంద్ర ప్రభుత్వం అందిస్తున్న సహకారం మరువలేనిదని గుర్తుచేశారు.ప్యాపిలి పట్టణంతో పాటు జలదుర్గం వంటి గ్రామాలలో బిజెపి జెండాను ఆవిష్కరించడం గర్వించదగ్గ విషయమని, పార్టీ సిద్ధాంతాలను ప్రజల్లోకి తీసుకెళ్తామని పేర్కొన్నారు. అనంతరం ప్యాపిలి, జలదుర్గం గ్రామాల్లో పార్టీ జెండాలను ఎగురవేసి స్వీట్లు పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో బిజెపి నాయకులు, కార్యకర్తలు మరియు మోడీ అభిమానులు భారీ సంఖ్యలో పాల్గొన్నారు.



# ముందస్తు గుర్తింపే కీలకం

**- అంతర్జాతీయ ఆరోగ్య దినోత్సవం**

**- మారుతున్న జీవనశైలి పెరుగుతున్న వ్యాధులు**

**డాక్టర్ సి. గోపినాథ్ రెడ్డి**

**కర్నూలు నంది పత్రిక....** ప్రతి సంవత్సరం ఏప్రిల్ 7న ప్రపంచ ఆరోగ్య దినోత్సవాన్ని జరుపుకుంటారు. ఈ సంవత్సరం ఆరోగ్యం కోసం ఐక్యంగా విజ్ఞాన శాస్త్రానికి అండగా నిలవండి" అనే థీమ్‌తో జరుపుకుంటున్నారు. ఆరోగ్యంపై అవగాహన పెంపొందించడం, శాస్త్రీయ వైద్య విధానాలపై విశ్వాసం పెంచడం ఈ దినోత్సవం ప్రధాన ఉద్దేశ్యం.కర్నూలు వంటి అభివృద్ధి చెందుతున్న నగరాల్లో జీవనశైలి వేగంగా మారుతోంది. ఈ మార్పుల కారణంగా మధుమేహం, రక్తపోటు, గుండె జబ్బులు, జీర్ణకోశ సమస్యలు వంటి వ్యాధులు పెరుగుతున్నాయి. ముఖ్యంగా యువతలో కూడా ఈ సమస్యలు అధికంగా కనిపిస్తున్నాయి.వ్యాధి వచ్చిన తర్వాత చికిత్స పొందడం కంటే ముందుగానే నివారణ చర్యలు తీసుకోవడం ఎంతో ముఖ్యము." క్రమమైన ఆరోగ్య పరీక్షలు, సమతుల ఆహారం, నిత్య వ్యాయామం, సరైన నిద్ర ఇవన్నీ ఆరోగ్యకర జీవనానికి అవసరం.గ్రామీణ ప్రాంతాల్లో ఇంకా ఆరోగ్యంపై అవగాహన తక్కువగా ఉండడం వల్ల చిన్న చిన్న సమస్యలు పెద్ద వ్యాధులుగా మారుతున్నాయి. ప్రస్తుత కాలంలో "వన్ హెల్త్" అనే భావనకు ప్రాముఖ్యత పెరుగుతోంది. మనుషులు, జంతువులు, పర్యావరణం ఈ మూడు పరస్పర సంబంధితమైనవి. కాబట్టి శుభ్రత, స్వచ్ఛమైన నీరు, కాలుష్య నియంత్రణ వంటి అంశాలు ఆరోగ్యాన్ని కాపాడడంలో కీలకం. ఆరోగ్యాన్ని కాపాడుకోవాలంటే కొన్ని ముఖ్యమైన సూచనలు పాటించాలి:

ప్రతి సంవత్సరం ఆరోగ్య పరీక్షలు చేయించుకోవాలి
పొగ త్రాగడం, మద్యం సేవించడం మానుకోవాలి
సాధ్యమైనంతవరకు శారీరక శ్రమ చేయాలి
పండ్లు, కూరగాయలు ఎక్కువగా తీసుకోవాలి
మానసిక ఆరోగ్యంపై కూడా దృష్టి పెట్టాలి

ప్రపంచ ఆరోగ్య దినోత్సవం సందర్భంగా వైద్యులు, నిపుణులు అందరికీ ఒకే సందేశం ఇస్తున్నారు. "ఆరోగ్యం మన చేతుల్లోనే ఉంది. శాస్త్రీయ వైద్య విధానాలను నమ్మండి, ఆరోగ్యకరమైన అలవాట్లు అలవరచుకోండి." సమాజం మొత్తం కలిసి ఆరోగ్యాన్ని కాపాడుకుంటేనే సుసంస్కృతమైన, శక్తివంతమైన భారతదేశం నిర్మాణం సాధ్యమవుతుంది. కర్నూలు జిల్లా ప్రజలు ఆరోగ్యంపై మరింత శ్రద్ధ పెట్టి, ఆరోగ్యవంతమైన జీవితం గడపాలి.



# బైర్లూటి వైద్యం.. భగవంతుడికే ఎరుక!

**నిబంధనల ప్రకారం 14 మంది ఉండాలి.. ఉన్నది ఒక్కరే!**

**వైద్యుల గైర్హాజరుతో గిరిజనుల అవస్థలు**

**ఏప్రిల్ 06, (నంది పత్రిక) ఆత్మకూరు, :** ఆత్మకూరు మండలం పరిధిలోని గిరిజన ప్రాంతం బైర్లూటిలో ప్రభుత్వ వైద్య సేవలు అధ్వానంగా తయారయ్యాయి. గిరిజనులకు 24 గంటల పాటు అత్యవసర వైద్యం అందుబాటులో ఉంటుందని ప్రభుత్వం ఘనంగా చెబుతున్నా, క్షేత్రస్థాయిలో పరిస్థితి మాత్రం అందుకు భిన్నంగా కనిపిస్తోంది. వైద్య సిబ్బంది నిర్లక్ష్యం కారణంగా అభాగ్యులైన గిరిజనులు ప్రాణాలు అరచేతిలో పెట్టుకుని బతకాల్సిన పరిస్థితి ఏర్పడింది.

**సమయం 10:00.. ఆచూకీ లేని సిబ్బంది:** మంగళవారం ఉదయం 9:45 గంటలు దాటినా ఆసుపత్రిలో వైద్యులు, సిబ్బంది ఆచూకీ లేకుండా పోయారు. నిబంధనల ప్రకారం ఈ ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో (గ్రానజ) 14 మంది సిబ్బంది విధుల్లో ఉండాలి. కానీ, అక్కడ కేవలం ఒక్క స్టాఫ్ నర్స్ మాత్రమే అందుబాటులో ఉండటం గమనార్హం. వైద్యం కోసం దూర ప్రాంతాల నుంచి వచ్చిన రోగులు ఆసుపత్రి బయటే పడిగాపులు కాస్తూ నిట్టూరుస్తున్నారు. లోపల ఖాళీ కుర్చీలు తప్ప వైద్యులు కనిపించకపోవడంతో గిరిజనులు తీవ్ర ఆవేదన వ్యక్తం చేస్తున్నారు.

**అధికారుల పర్యవేక్షణ ఏది?** జిల్లాలో ప్రభుత్వ వైద్య సేవలను మెరుగుపరచడానికి ఉన్నతాధికారులు ఎన్ని ప్రయత్నాలు చేస్తున్నా, క్షేత్రస్థాయిలో కొందరు సిబ్బంది తీరులో మార్పు రావడం లేదు. ఇప్పటికే పలువురు నిర్లక్ష్యపు డాక్టర్లపై, సిబ్బందిపై ఉన్నతాధికారులు సీరియస్ అయ్యి షోకాజ్ నోటీసులు జారీ చేసినా, బైర్లూటి వంటి మారుమూల ప్రాంతాల్లో పరిస్థితి యథాతథంగా ఉంది. ఇప్పటికైనా జిల్లా కలెక్టర్, వైద్యారోగ్య శాఖ అధికారులు స్పందించి బైర్లూటి పీహెచ్‌సీలో సమయపాలన పాటించని సిబ్బందిపై కఠిన చర్యలు తీసుకోవాలని, గిరిజనులకు మెరుగైన వైద్యం అందేలా చూడాలని స్థానికులు కోరుతున్నారు.




# అర్థిక మరియు విద్యారంగ ఉపాధ్యాయ సమస్యల పరిష్కారం కొరకు మూల్యాంకనం కేంద్రాల్లో నిరసన- ఫ్యాప్టో




**కర్నూలు నంది పత్రిక.....** ఉపాధ్యాయ సమస్య ల పై ఫ్యాప్టో రాష్ట్ర నాయకత్వం మలి దశ పోరాటం కొరకు పిలుపు ను ఇచ్చింది. ఈ పిలుపు లో భాగంగా నేడు కర్నూలు జిల్లా మూల్యాంకన కేంద్రం లో ఫ్యాప్టో నిరసనకు ముఖ్య అతిథులుగా ఫ్యాప్టో రాష్ట్ర కార్యవర్గ సభ్యుడు జి హృదయ రాజు హాజరు కావడం జరిగింది. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రాష్ట్రం లో కూటమి ప్రభుత్వం అధికారం లోకి రాగానే ఉపాధ్యాయ మరియు ఉద్యోగుల ఆర్థిక సమస్యలు తీరుతాయి అని భావించాం కానీ దీనికి విరుద్ధంగారెండేళ్లు పూర్తి కావస్తున్న ఇంత వరకు పి ఆర్ సి గురించిన ప్రసక్తి లేదు. 2022 నుండి పెండింగ్ లో ఉన్న సరెండర్ లీవ్ బిల్లులు చెల్లింపు జరగలేదు.కాబట్టి ఉపాధ్యాయ సంఘాలు తమ నిరసనలు ప్రకటిస్తున్నాయి. గతం లో కూడా ఫ్యాప్టో నే పి ఆర్ సి ఉద్యమం నకు నాంది పలికింది. ఇప్పుడు మరల ఫ్యాప్టో నే ముందడుగు వేసింది అన్నారు. ఫ్యాప్టో నాయకుల ఆధర్వ్యం లో పది మూల్యాంకన కేంద్రం లో ఉపాధ్యాయులు నల్ల బ్యాడ్జిలు ధరించి విధులు నిర్వహించారు. మరియు ఉపాధ్యాయుల సమస్య ల పరిష్కారం కొ మూల యందు నల్ల బ్యాడ్జిల ఉపాధ్యాయులు హాజరు కావడం జరిగింది.ఈ నిరసన కార్యక్రమం నకు ఫ్యాప్టో కర్నూలు జిల్లా చైర్మన్ మరియు ఆప్టా కర్నూలు జిల్లా అధ్యక్షుడు యం . మధు సూధన రెడ్డి ఫ్యాప్టో జనరల్ సెక్రటరీ, భాస్కర్ అధ్యక్షత వహించారు.

అపస్ రాష్ట్ర నాయకుడు సత్యనారాయణ మరియు జిల్లా నాయకులు నాగ స్వామి సంఘీభావం ప్రకటిస్తూ హాజరు కావడం జరిగింది.యు టీ ఎఫ్ నుండి రవి కుమార్, నవీన్, ఎస్ టి యు నుండి జనార్ధన్, ఎ పి టి ఎఫ్ 257 నుండి రంగన్న, ఎ పి టి ఎఫ్ 1938 నుండి మరియానందం, బి టి ఏ నుండి నందీశ్వరుడు , ఆప్టా నుండి కర్నూలు జిల్లా జనరల్ సెక్రటరీ డి. గోపాల్, నాగార్జున డి టి ఎఫ్ నుండి గట్టు తిమ్మప్ప,పి ఇ టి అసోసియేషన్ నుండి లక్ష్మన్న, ప్రధానోపాధ్యాయ సంఘము నుండి ఓంకార్ యాదవ్, తదితరులు పాల్గొనటం జరిగింది.

# మణికంఠపురంలో మీ ఇంటికి మీ డాక్టర్

**బండి ఆత్మకూరు నంది పత్రిక ఏప్రిల్ 6:** బండి ఆత్మకూరు మండల పరిధిలో ఉన్న ఈర్న పాడు గ్రామానికి సమీపంలో ఉన్న మణికంఠపురంలో సోమవారం నాడు మీ ఇంటికి మీ డాక్టర్ కార్యక్రమాన్ని చేపట్టారు. రెడ్ క్రాస్ ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న ఈ కార్యక్రమం నంద్యాల జిల్లాలోని మొదటిసారిగా ఈనెల 2న బండి ఆత్మకూరు మండల పరిధిలో ఉన్న నారపు రెడ్డి కుంట చెంచుగూడెంలో ప్రారంభించడం జరిగింది. కార్యక్రమంలో భాగంగా మణికంఠ పురంలో డాక్టర్ కమలాకర్ ఫార్మసిస్టు రవివర్మ నర్సు సుజాత సుధాకర్ తదితరులు సందర్శించారు. అక్కడి ప్రజలను పరీక్షించి 70 మందికి అవసరమైన మందులను మాత్రలను పంపిణీ చేశారు. తర్వాత వీరంతా నాయుని చెరువు చెంచుగూడెం ను సందర్శించారు. గూడెంలో ఐదారు మందే ఉండటంతో వారిని పరీక్షించారు. ఓ గర్భవతి మహిళను పరిశీలించి ఆమెకు అవసరమైన మందులను పంపిణీ చేశారు.



# పోలీస్ "ప్రజా సమస్యల పరిష్కార వేదిక" కార్యక్రమానికి 80 ఫిర్యాదులు...

**విచారణ జరిపి ఫిర్యాదుదారులకు చట్ట పరిదిలో న్యాయం చేస్తాం......**

**ఫిర్యాదులు పునరావృతం కాకుండా చూడాలని అధికారులకు ఆదేశాలు జారీ...**

**జిల్లా ఎస్పీ సునీల్ షోరాణ్ .**

**నంద్యాల క్రైం, ఏప్రిల్06(నంది పత్రిక):–** నంద్యాల జిల్లా బొమ్మలసత్రం వద్ద గల జిల్లా పోలీస్ కార్యాలయంలో సోమవారం ( 06-04-2026) నిర్వహించిన "ప్రజా సమస్యల పరిష్కార వేదిక (పబ్లిక్ గ్రీవెన్స్ రెడ్రెసల్ సిస్టం) కార్యక్రమంలో నంద్యాల జిల్లా ఎస్పీ సునీల్ షోరాణ్ ఫిర్యాదిదారుల నుంచి 80 ఫిర్యాదులను స్వీకరించారు.ఈ సందర్భంగా జిల్లా నలుమూలల నుంచి వచ్చిన ఫిర్యాదుదారులతో జిల్లా ఎస్పీ స్వయంగా మాట్లాడి ఫిర్యాదులపై పూర్తిస్థాయి విచారణ జరిపి పరిష్కరించే విధంగా చర్యలు తీసుకుంటామన్నారు. చట్ట పరిధిలో చట్టపరంగా ఉన్న సమస్యలకు తక్షణమే పరిష్కారం చూపాలని, నిర్ణీత గడువు లోపల ఫిర్యాదులను పరిష్కరించాలని, ఫిర్యాదులు పునరావృతం కాకుండా చూడాలని,ఫిర్యాదుల పట్ల నిర్లక్ష్యంగా వ్యవహరించరాదని సంబంధిత అధికారులను ఆదేశించారు. **ఫిర్యాదులలో కొన్ని....** 1).25-03-26 తేదీన నంద్యాల నుండి అనంతపురం వెళ్ళుటకు నంద్యాలలో బస్సులు ఎక్కడం జరిగింది. బస్సులో ఎక్కువ రద్దీ ఉండడంతో బంగారు నగలతో ఉన్న బ్యాగు డ్రైవర్ వెనక సీట్ లో కూర్చున్న ఇద్దరు మహిళలు ఇవ్వడం జరిగింది. కొన్ని నిమిషాల్లో మేము వెంటనే వాటిని తీసుకున్నాము. కానీ మేము ధర్మవరం వెళ్లి చూడగా బ్యాగ్ లోని పర్సులో బంగారం నగలు కనపడటం లేదు కావున పోయిన మా బంగారు నగలని కనిపెట్టి మాకు న్యాయం చేయాలని నంద్యాల పట్టణానికి చెందిన సాయి చైతన్య జిల్లా ఎస్పీకి ఫిర్యాదు చేశారు. 2).నాకు ఉద్యోగం ఇప్పిస్తానని నా వద్ద నుండి రెండు లక్షల రూపాయలు తీసుకొని ఉద్యోగం ఇప్పించకుండా డబ్బులు తిరిగి ఇవ్వకుండా మోసం చేసిన బెంగళూరు జాబ్ కన్సల్టెన్సీ కి చెందిన బుక్కి సేవల నాయక్ పై చర్యలు తీసుకొని నాకు న్యాయం చేయండని నంద్యాల టౌన్ జ్ఞానాపురం కు చెందిన లావణ్య జిల్లా ఎస్పీకి ఫిర్యాదు చేశారు. 3).నేను 2024లో కొండారెడ్డి అను వ్యక్తి దగ్గర నుండి 25 లక్షలకు వరుకోత మిషన్ కొన్నాను దానికి సంబంధించిన స్పేర్ సామాన్లు ఇంతవరకు ఇవ్వలేదు. ఎక్కువగా రిపేర్లు వస్తుందని చెప్పినా స్పందించడం లేదని నాకు న్యాయం చేయండని నెహ్రూ నగర్ కు చెందిన వంశీ కుమార్ రెడ్డి జిల్లా ఎస్పీకి ఫిర్యాదు చేశారు.



# నిర్ణీత గడువులోగా ప్రజా ఫిర్యాదులు పరిష్కరించాలి

**పిజిఆర్ఎస్ ద్వారా 263 దరఖాస్తుల స్వీకరణ**

**రెవెన్యూ క్లినిక్స్ ద్వారా 141 దరఖాస్తుల స్వీకరణ**

**జిల్లా కలెక్టర్ జి.రాజకుమారి గణియా**



**నంద్యాల బ్యూరో, ఏప్రిల్, 06(నంది పత్రిక):–** ప్రజా ఫిర్యాదులను ప్రత్యేక శ్రద్ధ వహించి నిర్ణీత గడువులోగా వాటిని పరిష్కరించేలా చర్యలు తీసుకోవాలని జిల్లా కలెక్టర్ శ్రీమతి జి.రాజకుమారి అధికారులను ఆదేశించారు. సోమవారం కలెక్టరేట్‌లోని పీజీఆర్ఎస్ హాల్లో నిర్వహించిన ప్రజా సమస్యల పరిష్కార వేదిక కార్యక్రమంలో ప్రజల నుంచి వినతులను స్వీకరించారు. కార్యక్రమంలో ట్రైనీ డిప్యూటీ కలెక్టర్ తోగట ప్రియాంక, జిల్లా అధికారులు తదితరులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ నిర్ణీత గడువులోగా ప్రజా ఫిర్యాదులను నాణ్యతతో పరిష్కరించేందుకు రాష్ట్ర ప్రభుత్వం ఎంతో ప్రాముఖ్యతనిస్తోందని అందుకు అధికారులు కూడా ప్రత్యేక శ్రద్ధతో అర్జీలను పరిష్కరించాలన్నారు. రీఓపెన్ దరఖాస్తులపై ప్రత్యేక దృష్టి సారించి వాటి పరిష్కారానికి తగు చర్యలు తీసుకోవాలన్నారు. ప్రజా ప్రతినిధుల ద్వారా వచ్చే వినతులపై ప్రత్యేక దృష్టి సారించి, వాటికి తొలి ప్రాధాన్యంతో పరిష్కరించాలని అధికారులను కలెక్టర్ ఆదేశించారు. పిజిఆర్ఎస్ కార్యక్రమం ద్వారా 263 దరఖాస్తులు స్వీకరించడం జరిగిందన్నారు.

**రెవెన్యూ క్లినిక్స్ ద్వారా 141 అర్జీల స్వీకరణ** భూ సమస్యలను సమగ్రంగా పరిష్కరించేందుకు రాష్ట్ర ప్రభుత్వం ఏర్పాటు చేసిన రెవెన్యూ క్లినిక్స్ ద్వారా ప్రజలకు మెరుగైన సేవలు అందిస్తున్నామని జిల్లా కలెక్టర్ తెలిపారు. ఈ క్లినిక్స్ ద్వారా భూ సమస్యలను క్షేత్రస్థాయిలో పరిశీలించి వేగంగా పరిష్కరించే అవకాశం ఉందన్నారు. రెవెన్యూ క్లినిక్స్ ద్వారా మొత్తంగా 141 దరఖాస్తులు స్వీకరించగా వాటిలో రెవెన్యూ, గ్రామ/వార్డు సచివాలయ సేవలకు సంబంధించినవి 4, అడంగల్ సవరణలకు సంబంధించినవి 11, చుక్కల భూముల క్రమబద్ధీకరణ, 22-ఎ భూములకు సంబంధించినవి 17, అసైన్డ్ భూములు, భూ ఆక్రమణలకు సంబంధించినవి 12, రెవెన్యూ కోర్టు విచారణలు/ఆర్ఓఆర్‌కు సంబంధించినవి 28, సర్వే, రీ-సర్వేలకు సంబంధించినవి 63, దేవాదాయ, వక్ఫ్ భూములకు సంబంధించినవి 6గా ఉన్నాయని కలెక్టర్ వివరించారు.

**పీజీఆర్ఎస్ ద్వారా స్వీకరించిన కొన్ని ప్రజా సమస్యలు**

1) డోన్ మండలానికి చెందిన రామకృష్ణ రెడ్డి తనకున్న ఎకరా 40 సెంట్ల భూమి ఎన్హెచ్ 340 బి నిర్మాణంలో పోవడం జరిగిందని అందుకు తగిన నష్టపరిహారాన్ని ఇంతవరకు తనకు అందలేదని జిల్లా కలెక్టర్ కు అర్జీ సమర్పించగా సంబంధిత విషయంలో జాప్యం తగదని ఈ వారంలో హియరింగ్ నిర్వహించి తగు చర్యలు తీసుకోవాలని డోన్ ఆర్డీఓను కలెక్టర్ ఆదేశించారు.

2) పాములపడు గ్రామానికి చెందిన నీలి ఆంజనేయులుకి గతంలో డి పట్టా ఇవ్వడం జరిగిందని, ఆయనకు ఇద్దరూ భార్యలు మొదటి భార్యకు ఒక కుమారుడు, రెండవ భార్యకు ఇద్దరు కుమారులు వీరికి సమానంగా భాగా పంపిణీ చేయాలని కోర్టు ఉత్తర్వులు ఇవ్వడం జరిగిందని, అయినప్పటికీ మొదటి భార్య కుమారుడు నీలి వెంకటరమణ ఆస్తి మొత్తం తనదని నకిలీ డి పట్టాను సృష్టించుకొని ఇబ్బంది కలుగజేస్తున్నారని రెండవ భార్య కుమారుడు జిల్లా కలెక్టర్ కు అర్జీ సమర్పించగా సదరు అంశంపై విచారణ జరిపి చర్యలు తీసుకోవాలని పాములపాడు తహశీల్దార్ ను కలెక్టర్ ఆదేశించారు. 3) ఆత్మకూరు మండలానికి చెందిన వీరంరెడ్డి రామచంద్రారెడ్డి తనకున్న యావదాస్తిని తన కుమారుల పేరు మీద వ్రాయడం జరిగిందని వారు ఇప్పుడు తన బాగోగులు చూడడం లేదని జిల్లా కలెక్టర్ కు దరఖాస్తు సమర్పించగా సీనియర్ సిటిజన్స్ చట్టం ప్రకారం తగు చర్యలు తీసుకోవాలని ఆత్మకూరు ఆర్డీఓకు కలెక్టర్ సూచించారు.

# క్షయ రహిత గ్రామంగా భోజనం

**బండి ఆత్మకూరు నంది పత్రిక ఏప్రిల్ 6:** క్షయ రహిత గ్రామంగా భోజనం గ్రామం చరిత్ర పు టలకెక్కింది. టీవీ రహిత గ్రామాలే లక్ష్యంగా కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు టీవీ ముక్త్ పంచాయతీ కార్యక్రమం ద్వారా గ్రామాలను టీవీ రహిత గ్రామాలుగా ఎంపిక చేస్తూ ఉంది. నంద్యాల జిల్లా బండి ఆత్మకూరు మండల పరిధిలోని భోజనం గ్రామం టీబీ రహిత గ్రామంగా ఎంపికైంది. కార్యక్రమంలో భాగంగా వైద్య ఆరోగ్య శాఖ ఆధ్వర్యంలో టీవీ రహిత గ్రామపంచాయతీలకు అవార్డుల ప్రధాన ఉత్సవం చేశారు. సోమవారం నంద్యాలలోని కలెక్టర్ కార్యాలయంలో వైద్య ఆరోగ్యశాఖ అధికారి వెంకటరమణ క్షయ వ్యాధి నివారణ జిల్లా అధికారి శారద బాయి అవార్డులను అందజేశారు. ఇందులో భాగంగా భోజనం గ్రామపంచాయతీ కార్యదర్శి చంద్ర నాయక్ జిల్లా వైద్య ఆరోగ్య శాఖ అధికారుల చేతుల మీదుగా అవార్డు అందుకున్నారు.




# సమస్యలుంటే అధికారులకు తెలపండి

**- తహసిల్దార్ ఉమారాణి**

**కొత్తపల్లి - నంది పత్రిక:** సమస్యలుంటే అధికారులకు తెలియజేయాలని తహసీల్దార్ ఉమారాణి అన్నారు. సోమవారం స్థానిక కార్యాలయంలో మండల స్థాయి అధికారులతో కలసి ప్రజా సమస్యల పరిష్కారవేధిక కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ గ్రామాలలోని ప్రజలు ఏమైనా సమస్యలు ఉంటే వెంటే అధికారుల దృష్టికి తీసుకువస్తే వెంటనే పరిష్కరించేందుకు చర్యలు తీసుకుంటామన్నారు. ఇందులో భాగంగానే 5 మంది రైతుల నుంచి పొలల సర్వే కోసం ధరఖాస్తులు వచ్చాయని, వెంటనే పరిష్కరించాలని సంబంధిత అధికారులు సూచించామన్నారు.

# పోరుమామిళ్ల లో ఘనంగా భారతీయ జనతా పార్టీ ఆవిర్భావ దినోత్సవ వేడుకలు



**పోరుమామిళ్ల, ఏప్రిల్ 6 (నంది పత్రిక):**భారతీయ జనతా పార్టీ 47 వ ఆవిర్భావ దినోత్సవం సందర్భంగా పోరుమామిళ్ల పట్టణంలోని రంగసముద్రం సచివాలయం1 ఎదుట బీజేపీ జెండా ఎగురవేసి , భారత ప్రధానమంత్రి శ్రీ నరేంద్ర మోడీ ప్రభుత్వం చేస్తున్న పాలనా , దేశ ప్రజల కోసం చేస్తున్న అభిరుద్ధి ,దేశం గర్వపడేలా అభిరుద్ధి చేస్తున్నారని కొనియాడటం జరిగింది . బద్వేల్ తాలూకా లో పెద్ద ఎత్తున అభిరుద్ధి , జాతీయ రహదారుల నిర్మాణం కోసం కేంద్రం సహాయ పడింది అని చెప్పడం జరిగింది . పార్టీ కార్యకర్తలు అందరు పార్టీ ఎదుగుదల కోసం శక్తిమేర పని చేయాలన్నారు . ఇందులో బీజేపీ సీనియర్ నాయకులూ పండరి , రమణాచారి , బద్వేల్ మార్కెట్ యార్డ్ చైర్మన్ సుప్రజ , పోరుమామిళ్ల బీజేపీ అధ్యక్షుడు నాగేంద్ర , ప్రధాన కార్యదర్శి దుల్ల శ్రీనివాసులు రెడ్డి , ఉండేలా శ్రీనివాసులు రెడ్డి , ఫణి రావు శర్మ , రవీంద్ర రెడ్డి , కటారి వెంకట కృష్ణయ్య 88 బూత్ ఇంచార్జ్, కశం గురయ్యా ,సాయి కుమార్ ,భరత్ , తమ్మిశెట్టి రమణ , బ్రహ్మయ్య , పెద్ద ఎత్తున పార్టీ అభిమానులు , కార్యకర్తలు పాల్గొన్నారు .

# ప్రభుత్వ ఆసుపత్రుల్లో రోగులకు మెరుగైన వైద్య సేవలు అందించండి

**ప్రముఖ విభాగాల్లో వైద్య సిబ్బందిని పెంచండి**

**ఆసుపత్రిలో పారిశుద్యానికి అత్యంత ప్రాధాన్యత**

**వేసవి తాపాన్ని ఎదుర్కొనేలా వసతులు ఏర్పాటు చేయాలి**

**జిల్లా కలెక్టర్ రాజకుమారి గణియా**



**నంద్యాల బ్యూరో, ఏప్రిల్, 06(నంది పత్రిక):–** ప్రభుత్వ సర్వజన వైద్యశాలలో రోగులకు మరింత మెరుగైన వైద్య సేవలు అందించేందుకు పటిష్ట ప్రణాళికలు రూపొందించాలని జిల్లా కలెక్టర్ జి.రాజకుమారి వైద్యాధికారులను ఆదేశించారు. సోమవారం కలెక్టరేట్లోని ఛాంబర్ ప్రభుత్వ ఆసుపత్రిలో మౌలిక వసతుల కల్పన మెరుగల వైద్య సేవలు అందించేందుకు పరికరాలు సంబంధిత అంశాలపై వైద్యాధికారులతో కలెక్టర్ సమీక్ష నిర్వహించారు. సమావేశంలో డిఎంహెచ్ఓ డా.వెంకటరమణ, జిజిహెచ్ సూపరింటెండెంట్ డా.జిలానీ, డిసిహెచ్ఎస్ డా.ఓ.లలితా, ఏపీఎంఎస్ఐడిసి ఇంజనీర్లు నరసింహారెడ్డి జయరాంరెడ్డి, ఎడి మస్తాన్, డ్రగ్ ఇన్స్పెక్టర్ తదితరులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ ప్రభుత్వ సర్వజన వైద్యశాలకు వచ్చే రోగులకు మెరుగైన వైద్య సేవలు అందజేయాలని వైద్యాధికారులను కలెక్టర్ ఆదేశించారు. ఆసుపత్రిలో ఉన్న మొత్తం 84 ఎయిర్ కండీషనర్లలో 29 పనిచేయకపోవడం గమనించిన కలెక్టర్, వాటిలో మరమ్మతులకు అనువైనవి ఎన్ని, కొత్తగా అవసరమయ్యేవి ఎన్ని అన్నదానిపై తక్షణ అంచనా వేయాలని ఏపీఎంఎస్ఐడిసి ఇంజనీరింగ్ అధికారులను ఆదేశించారు. ముఖ్యంగా ఐసీయూ, ఆపరేషన్ థియేటర్లు, పాథాలజీ మరియు మైక్రోబయాలజీ ల్యాబ్‌లలో ఏసీలు సమర్థంగా పనిచేయడం అత్యవసరమని పేర్కొంటూ, ఈ విభాగాలకు ప్రాధాన్యత ఇవ్వాలని సూచించారు. ఏసీలు తరచూ పాడవ్వడానికి ప్రధాన కారణంగా తలుపుల లోపాలు ఉన్నాయని గుర్తించి, డోర్ క్లోజర్లు ఏర్పాటు చేయాలని, అల్యూమినియం డోర్ల వినియోగాన్ని ప్రోత్సహించాలన్నారు. అలాగే, ఏసీల వినియోగంపై అవగాహన కల్పించేందుకు 24 డిగ్రీల వద్ద ఉంచాలనే సూచనలతో స్టిక్కర్లు ప్రతిచోటా ఏర్పాటు చేయాలని ఆదేశించారు. తక్కువ ఉష్ణోగ్రతల వద్ద వినియోగం యంత్రాలపై భారం పెంచుతుందని హెచ్చరించారు. అవసరాన్ని బట్టి షిఫ్టుల వారీగా ఏసీల వినియోగాన్ని అమలు చేయాలని సూచించారు. ఆసుపత్రిలో ఎయిర్ కంప్రెషర్లు మరియు వ్యాక్యూమ్ సిస్టమ్స్ సరిగా పనిచేసేలా చూడాలన్నారు. ముఖ్యంగా ఐసీయూ రోగులకు ఇది ఇబ్బందికరమని చెప్పి, ఈ సమస్యలను వెంటనే పరిష్కరించి వచ్చే సోమవారంలోపు నివేదిక సమర్పించాలని ఆదేశించారు. డయాలసిస్ యూనిట్ (నెఫ్రోప్లస్) భాగంగా, 14 బెడ్లతో రోజుకు 40–45 డయాలసిస్ సేవలు అందిస్తున్నట్లు తెలిపారు. అయితే ఒప్పంద నిబంధనల ప్రకారం అవసరమైన నలుగురు శిక్షణ పొందిన వైద్యుల స్థానంలో కేవలం ఇద్దరు మాత్రమే ఉండటం పట్ల అసంతృప్తి వ్యక్తం చేశారు. తనిఖీ సమయంలో డాక్టర్ అందుబాటులో లేకపోవడం, ఆయుర్వేద వైద్యులను నియమించడం వంటి అంశాలపై ఆగ్రహం వ్యక్తం చేస్తూ, వెంటనే అర్హత కలిగిన నిపుణులను నియమించాలని కలెక్టర్ ఆదేశించారు. డయాలసిస్ సేవలు ఉ.6.గం.ల నుంచి రా.12 గం.ల వరకు కొనసాగుతున్న నేపథ్యంలో, అత్యవసర పరిస్థితుల్లో రాత్రి కూడా కనీసం ఒక బెడ్ అందుబాటులో ఉంచాలని సూచించారు. ప్రతి మూడు యంత్రాలకు ఒక టెక్నీషియన్ ఉండేలా నిబంధనలు పాటించాలని స్పష్టం చేశారు. వైద్య పరికరాల విషయంలో థైరాయిడ్ పరీక్షలకు అవసరమైన సదుపాయాలు, రిఫ్రిజిరేటెడ్ సెంట్రిఫ్యూజ్ వంటి పరికరాల లభ్యతపై చర్యలు తీసుకోవాలని ఆదేశించారు. సాంకేతిక పర్యవేక్షణకు అర్హత కలిగిన సిబ్బంది నియామకంపై దృష్టి సారించాలని సూచించారు. సెక్యూరిటీ సిబ్బంది కొరతపై కూడా కలెక్టర్ స్పందిస్తూ నిబంధనల ప్రకారం 67 మంది ఉండాల్సిన చోట ప్రస్తుతం 49 మంది మాత్రమే ఉండటంతో మిగిలిన పోస్టులను వెంటనే భర్తీ చేయాలని సూచించారు. సిబ్బంది వయస్సు, ఆరోగ్యం, హాజరు వంటి అంశాలను క్రమం తప్పకుండా పర్యవేక్షించాలని ఆదేశించారు. ఆసుపత్రి భద్రత, మౌలిక వసతుల పరంగా ఫైర్ ఆడిట్, బ్లడ్ బ్యాంక్ ఆడిట్, ఎలక్ట్రిసిటీ మరియు మెడికల్ ఆక్సిజన్ ఆడిట్లను త్వరితగతిన పూర్తి చేయాలని సంబంధిత అధికారులను ఆదేశించారు. ఈ అంశాలపై స్పందించని విభాగాలకు వెంటనే లేఖలు పంపి, తదుపరి సమీక్షకు హాజరు కావాలని సూచించారు. భద్రత, సీసీ కెమెరాల ఏర్పాటు, పాత నీటి ట్యాంక్ ప్రమాద స్థితి వంటి అంశాలపై కూడా చర్చించి, తాత్కాలికంగా నీటి సరఫరా ఏర్పాట్లు చేయాలని, శాశ్వత పరిష్కారం కోసం కొత్త ఓవర్ హెడ్ ట్యాంక్ నిర్మాణానికి ప్రతిపాదనలు సిద్ధం చేయాలని ఆదేశించారు. రేడియాలజీ విభాగంలో ఎక్స్‌రే యూనిట్ పునరుద్ధరణ పనులను వేగవంతం చేయాలని సూచించారు. ఆసుపత్రి సేవల్లో నిర్లక్ష్యం కనబరిస్తే సంబంధిత విభాగాధిపతులపై కఠిన చర్యలు తీసుకుంటామని కలెక్టర్ హెచ్చరించారు. క్షేత్రస్థాయిలో సేవల నాణ్యతపై ఎప్పటికప్పుడు తనిఖీలు నిర్వహిస్తానని తెలిపారు.

# వేసవి దృష్ట్యా వచ్చేవారం నుండి పీజిఆర్ఎస్ ఉదయం 9:30 గంటలకే ప్రారంభం

**జిల్లా కలెక్టర్ జి. రాజకుమారి**

**నంద్యాల బ్యూరో, ఏప్రిల్ 06(నంది పత్రిక):–** వేసవి ఎండల తీవ్రతను దృష్టిలో ఉంచుకుని, వచ్చే వారం నుంచి ప్రజా ఫిర్యాదుల పరిష్కార కార్యక్రమం (పీజీర్స్ ) నిర్వహణ సమయాల్లో మార్పులు చేస్తున్నట్లు జిల్లా కలెక్టర్ జి. రాజకుమారి తెలిపారు. సోమవారం కలెక్టరేట్‌లోని పీజీఆర్ఎస్ హాల్లో నిర్వహించిన ప్రజా సమస్యల పరిష్కార వేదికలో అధికారులతో సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ, ఏప్రిల్, మే, జూన్ నెలలో ప్రతి సోమవారం ఉదయం 9:30 గంటలకు పీజీఆర్ఎస్ కార్యక్రమం ప్రారంభమవుతుందని తెలిపారు. ఉదయం 9:30 నుంచి మధ్యాహ్నం 1:00 గంటల వరకు ప్రజా ఫిర్యాదులను స్వీకరించనున్నట్లు వివరించారు. ప్రజా ఫిర్యాదుల స్వీకరణ రోజున అధికారులకు ఎలాంటి సెలవులు మంజూరు చేయబడవని స్పష్టం చేశారు. వాట్సాప్ సందేశాల ద్వారా సెలవులు అనుమతించబడవని, తప్పనిసరిగా ఈ–ఫైల్ (ఈ –ఫైల్ ) ద్వారా మాత్రమే దరఖాస్తులు సమర్పించాలని ఆదేశించారు. జాతీయ, రాష్ట్ర స్థాయి కార్యక్రమాల్లో జిల్లా అధికారులు తప్పనిసరిగా హాజరు కావాలని, అనుమతి లేకుండా జిల్లా విడిచి వెళ్లినట్లయితే కఠిన చర్యలు తీసుకుంటామని తెలిపారు. నైపుణ్యాభివృద్ధి దిశగా ఇగోట్ కర్మయోగి ప్లాట్‌ఫారమ్‌లో అందుబాటులో ఉన్న కోర్సులను అధికారులు సద్వినియోగం చేసుకోవాలని సూచించారు. కేంద్ర ప్రభుత్వం ప్రకటించిన జాతీయ అభ్యాస వారం (ఏప్రిల్ 2 నుంచి 8 వరకు) సందర్భంగా గ్రామ స్థాయి నుంచి జిల్లా స్థాయి వరకు ఉన్న ప్రతి అధికారి కనీసం 4 గంటల అభ్యాసాన్ని పూర్తి చేయాలని ఆదేశించారు. గడువు సమీపిస్తున్నందున ఏప్రిల్ 8 లోపు కోర్సులు పూర్తి చేయాలని స్పష్టం చేశారు. కేపీఐ (కీ పెర్ఫార్మన్స్ ఇండికేటర్స్ ) డేటా నమోదు విషయంలో నిర్లక్ష్యం ప్రదర్శించవద్దని, నిర్దేశిత వివరాలను సమయానికి నమోదు చేయాలని అధికారులకు సూచించారు.

డాక్యుమెంట్ అప్లోడింగ్‌లో ఎంపీడీఓ లు లక్ష్యాన్ని మించి పనితీరు కనబరిచినప్పటికీ, తహశీల్దార్లు మరియు జిల్లా స్థాయి అధికారులు వెనుకబడి ఉన్నారని పేర్కొన్నారు. వచ్చే సోమవారం నాటికి తహశీల్దార్లు, జిల్లా అధికారులు తమ లక్ష్యాలను చేరుకోవాలని ఆదేశించారు. ప్రభుత్వ సేవలను ప్రజలకు చేరువ చేయడంలో భాగంగా వాట్సాప్ సేవల వివరాలను ప్రతి కార్యాలయం ముందు స్పష్టంగా ప్రదర్శించాలని, ఇందుకు సంబంధించిన ఫోటోలతో నివేదికలను సమర్పించాలని కలెక్టర్ ఆదేశించారు.

## మండలంలో ఘనంగా బీజేపీ ఆవిర్భావం వేడుకలు

**బీజేపీ అధికారంలో ఉంటే భారతదేశం సుభిక్షంగా ఉంటుంది...**

**బీజేపీ మండల అధ్యక్షుడు కేఈ కిరణ్ కుమార్ గౌడ్**



**మహానంది ఏప్రిల్ 06 (నంది పత్రిక):–** బీజేపీ అధికారంలో ఉంటే భారతదేశం సుభిక్షంగా ఉంటుందని బీజేపీ మండల అధ్యక్షుడు కేఈ కిరణ్ కుమార్ గౌడ్ తెలిపారు.మహానంది మండలం తిమ్మాపురం గ్రామంలో బీజేపీ పార్టీ 46 వ ఆవిర్భావ దినోత్సవం పురస్కరించుకొని బీజేపీ జెండాను ఆవిష్కరించారు.అనంతరం స్వీట్లు పంచిపెట్టారు.భారతదేశంలోని అన్ని వర్గాల సంక్షేమం కోసం బీజేపీ ప్రభుత్వం నిరంతరం కృషి చేస్తుందన్నారు. ప్రధానమంత్రి నరేంద్ర మోడీ నేతృత్వంలో ప్రపంచంలోనే భారతదేశం అగ్రగామి దేశంగా ప్రగతి పథంలో ముందుకు తీసుకెళుతుంది అన్నారు. ప్రపంచ దేశాలే భారత్ వైపు చూసేలా బిజెపి పరిపాలన కొనసాగుతుందన్నారు.వికసిత్ భారత్, సుపరిపాలన లక్ష్యంగా దేశంలో పరిపాలన కొనసాగుతుందని అన్నారు.ఈ కార్యక్రమంలో టిడిపి మాజీ మండల అధ్యక్షుడు ఉల్లి మధు,టీడీపీ గ్రామ అధ్యక్షుడు ఎర్రగుంట్ల బాబు, మాజీ ఎంపీపీ దొంత సుబ్రహ్మణ్యం,జనసేన నాయకులు కొండమాల చక్రపాణి,జంగం మహేశ్వరయ్య,దుర్గాప్రసాద్, బీజేపీ నాయకులు,తదితరులు పాల్గొన్నారు.

మరియు మండలంలోని గాజులపల్లె,మహానంది,నందిపల్లె గ్రామాల్లో బీజేపీ నాయకులు బీజేపీ ఆవిర్భావం వేడుకలు ఘనంగా నిర్వహించారు.బీజేపీ జెండాను ఎగరవేసి స్వీట్లు పంచిపెట్టారు. బీజేపీ పార్టీ కోసం కృషిచేసిన మహోన్నత వ్యక్తుల సేవలను కొనియాడారు.

## ఉపాధి హామీ పథకం యధావిధిగా కొనసాగించాలి




**మహానంది ఏప్రిల్ 06 (నంది పత్రిక):–** మహాత్మా గాంధీ జాతీయ గ్రామీణ ఉపాధి హామీ పథకం యధావిధిగా కొనసాగించాలని,విబి జీ రాంజీ నూతన చట్టాన్ని రద్దు చేయాలని సీపీఐ నాయకులు పేర్కొన్నారు. ఏప్రిల్ 10వ తేదీ నుండి 12 తేదీ వరకు సీపీఐ జాతీయ కార్యదర్శి కె.రామకృష్ణ నాయకత్వంలో అనంతపురం నుండి బండ్లపల్లి వరకు జరుగు పాదయాత్రలు జయప్రదం చేయాలని కోరుతూ మహానంది మండలంలో గ్రామీణ ఉపాధి కూలీలతో వాల్ పోస్టర్లు,కరపత్రాలు ఆవిష్కరించారు.ఈ కార్యక్రమంలో ఆంధ్రప్రదేశ్ వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా ప్రధాన కార్యదర్శి ఎస్.బాబా ఫక్రుద్దీన్,సిపిఐ మండల కార్యదర్శి ఆర్ సామేలు ,ఆంధ్రప్రదేశ్ వ్యవసాయ కార్మిక సంఘం మండల కార్యదర్శి లక్ష్మణ్,సిపిఐ నాయకులు షేక్ దస్తగిరి వల్లి,సిపిఐ మండల క సహాయ కార్యదర్శి శ్రీనివాసులు,తదితరులు పాల్గొన్నారు.

## ఎద్దుల బండ లాగుడు పోటీలను ప్రారంభించిన తెలుగుదేశం పార్టీ సీనియర్ నాయకుడు తాటికొండ బుగ్గరాముడు



**నంద్యాల సిటీ బ్యూరో ఏప్రిల్ 6 ( నంది పత్రిక )** బండిఆత్మకూరు మండలం కడమల కాల్వ గ్రామం నందు ఈస్టర్ పండుగ సందర్భంగా నిర్వహించిన ఎద్దులు బండ లాగుడు పోటీలను ప్రారంభించిన తెలుగుదేశం పార్టీ సీనియర్ నాయకుడు,నంద్యాల 38వ వార్డు వై.యస్.ఆర్ నగర్ టీడీపీ ఇంచార్జి తాటికొండ బుగ్గరాముడు,యువ న్యాయవాది తాతిరెడ్డి మనీష్ రెడ్డి.ఈ కార్యక్రమంలో బుగ్గ రాముడు మాట్లాడుతూ ఎద్దుల జట్టు యజమానులకు అభినందనలు తెలియచేస్తూ రిబ్బన్ కట్ చేసి ఈ పోటీలను ప్రారంభించడం జరిగింది అని ఆయన అన్నారు. అలాగే ఈ కార్యక్రమానికి ఆయనను సగౌరవంగా ఆహ్వానించినదుకు కడమల కాల్వ గ్రామస్తులకు కృతజ్ఞతలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో స్టానికులు భూపాల్, ఎద్దుల సుబ్బరాయుడు, పబ్బతి రాజేష్,పబ్బతి మోహన్,కొప్పుల భాస్కర్,పబ్బతి రంగస్వామి,వెంకటయ్య తదితరులు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.

## రైతు సంక్షేమమే ప్రభుత్వ ధ్యేయం

**నంద్యాల మార్కెట్ యార్డ్ జనరల్ బాడీ సమావేశంలో మంత్రి ఎన్ఎండి ఫరూక్**



**నంద్యాల సిటీ బ్యూరో ఏప్రిల్ 6 ( నంది పత్రిక )** నంద్యాల మార్కెట్ యార్డ్ అభివృద్ధి మరియు రైతుల సంక్షేమం కోసం కూటమి ప్రభుత్వం కట్టుబడి ఉందని ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర న్యాయశాఖ మరియు మైనార్టీ సంక్షేమ శాఖ మంత్రివర్యులు ఎన్ఎండి ఫరూక్ అన్నారు . సోమవారం నంద్యాల మార్కెట్ యార్డ్ చైర్మన్ గుంటుపల్లి హరిబాబు ఆధ్వర్యంలో నిర్వహించిన జనరల్ బాడీ సమావేశానికి ఆయన ముఖ్య అతిథిగా హాజరయ్యారు. ఈ సందర్భంగా జరిగిన చర్చలో మంత్రి ఫరూక్ మాట్లాడుతూ మార్కెట్ యార్డుకు వచ్చే రైతులకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా మౌలిక సదుపాయాలు కల్పించాలని అధికారులను ఆదేశించారు. గత ప్రభుత్వ హయాంలో నిర్లక్ష్యానికి గురైన మార్కెట్ యార్డులను మళ్లీ పూర్వవైభవానికి తీసుకువస్తామని, పంటకు గిట్టుబాటు ధర కల్పించడంలో యార్డ్ కమిటీలు కీలక పాత్ర పోషించాలని సూచించారు. యార్డులో ధాన్యం కొనుగోలు ప్రక్రియ పారదర్శకంగా జరగాలని, దళారీల ప్రమేయం లేకుండా చూడాలని మంత్రి ఫరూక్ స్పష్టం చేశారు. పెండింగ్‌లో ఉన్న సివిల్ పనులను త్వరితగతిన పూర్తి చేయాలని కమిటీ సభ్యులకు దిశానిర్దేశం చేశారు. నంద్యాల మార్కెట్ యార్డ్ చైర్మన్ గుంటుపల్లి హరిబాబు మాట్లాడుతూ మంత్రి ఫరూక్ గారి సహకారంతో నంద్యాల యార్డును రాష్ట్రంలోనే ఆదర్శంగా తీర్చిదిద్దుతామని, రైతుల సమస్యల పరిష్కారానికి నిరంతరం అందుబాటులో ఉంటామని తెలిపారు. ఈ సమావేశంలో మార్కెట్ యార్డ్ పాలకమండలి సభ్యులు, మార్కెటింగ్ శాఖ ఉన్నతాధికారులు మరియు స్థానిక తెలుగుదేశం పార్టీ నాయకులు పాల్గొన్నారు.

## కబ్జాకు గురైన అంగన్వాడీ కేంద్రం స్థలాన్ని విడిపించి అంగన్వాడి కేంద్రం నిర్మాణం చేపట్టండి

**జాయింట్ కలెక్టర్ నూరుల్ ఖమర్ కు వినతిపత్రం అందజేసిన ఆర్ వి పి ఎస్ రాష్ట్ర అధ్యక్షులు రాయలసీమ రవికుమార్**



**కర్నూలు ప్రతినిధి నందిపత్రిక** కర్నూలు జిల్లా గోనెగండ్ల మండలం అల్వాల గ్రామం నందు ఊరి వంక పోరంబోకు సర్వే నంబర్ 160నందు అంగన్వాడీ సెంటర్ 2 మరియు 3 నిర్మించాలని గతంలో గోనెగండ్ల మండల తహసిల్దారు మ్యాపును ఇచ్చి అనుమతులు మంజూరు చేశాడు.అయితే ఊరి వంక పోరంబోకు నందు 2001వ సంవత్సరంలో అదే సర్వే నంబర్ 160నందు రెవెన్యూ అధికారులు పట్టాలను పంపిణీ చేశారు,అల్వాల గ్రామానికి చెందిన దుబ్బ కాసిం ఊరఫ్ ఖాసీం సాహెబ్ ఎ/శీ శాలి సాహెబ్ ఐదు సెంట్ల పట్టాను పొంది కరెంట్ బిల్లు తీసుకొని పక్కనే అనుకుని ఉన్న అంగన్వాడీ సెంటర్ కోసం కేటాయించిన ఆరు సెంట్లు స్థలాన్ని కబ్జా చేసుకుని పశువుల కొట్టం నిర్మించుకున్నాడని రాయలసీమ రవికుమార్ అన్నారు. సోమవారం ప్రజా సమస్యల పరిష్కార వేదిక కార్యక్రమంలో రాయలసీమ విద్యార్థి పోరాట సమితి ఆధ్వర్యంలో రాష్ట్ర అధ్యక్షులు రాయలసీమ రవికుమార్,జిల్లా కార్యదర్శి కే.రాము కర్నూలు జిల్లా జాయింట్ కలెక్టర్ నూరుల్ ఖమర్ కు వినతిపత్రం అందజేసి సమస్యను వివరించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఆక్రమణదారులు ప్రభుత్వ స్థలం చుట్టూ బండలు పాతుకుని కబ్జాకు తెరలేపారని ఇదే విషయాన్ని గ్రామ ప్రజలు,ఉన్నత విద్యావంతులు, అధికారులకు తెలిపినప్పటికీ స్థానిక పట్టణ పోలీస్ స్టేషన్ నందు ఫిర్యాదు చేసినప్పటికీ కబ్జాదారునికి అధికారులు సహకరిస్తూ పశువుల కొట్టం నకు అనుమతులు మంజూరు చేశారు. కానీ పూర్వ పాథమిక విద్య కోసం కేటాయించిన స్థలానికి సహకరించలేదు,పూర్వ ప్రాథమిక విద్యను సంరక్షించడానికి మౌలిక వసతులు ఎంతో అవసరం దీనికోసం భవనాలు, రూములు లేక గ్రామ ప్రజలు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారు కావున కబ్జాకు గురైన అంగన్వాడీ స్థలాన్ని కబ్జాదారుల కబంద హస్తాల నుంచి విడిపించాలని ఆ ప్రాంతంలో అంగన్వాడి సెంటర్ ను నిర్మించి పాఠశాల విద్యను బలోపేతం చేస్తూ విద్యార్థిని విద్యార్థులకు న్యాయం చేయాలని కోరారు ఈ సందర్భంగా జాయింట్ కలెక్టర్ జేసీ నూరల్ ఖమర్ గోనెగండ్ల మండల తాసిల్దారు వారికి లైవ్ కాన్ఫరెన్స్ ద్వారా సమస్యను తక్షణమే పరిష్కరించాలని ఆదేశించారు. కార్యక్రమంలో రాయలసీమ విద్యార్థి పోరాట సమితి నాయకులు కె.సురేష్,రమణ తదితరులు పాల్గొన్నారు.

## ప్రజలకు తక్కువ ధరకే నాణ్యమైన కూరగాయలు అందించడం అభినందనీయం: మంత్రి ఎన్ఎండి ఫరూక్



**నంద్యాల సిటీ బ్యూరో ఏప్రిల్ 6 ( నంది పత్రిక )** నంద్యాల పట్టణంలో సునీల్ హెల్పింగ్ గ్రూప్ సొసైటీ (ఎస్.హెచ్.జి.ఎస్) ప్రెసిడెంట్ సునీల్ కుమార్ మరియు 36 వార్డ్ టీడీపీ ఇంచార్జ్ మరుతి ప్రసాద్ ఆధ్వర్యంలో నంద్యాల రైతు బజార్ నందు ఏర్పాటు చేసిన కూరగాయలు మరియు నిత్యవసర వస్తువుల స్టాల్స్ ప్రారంభోత్సవం సందర్భంగా, సొసైటీ సభ్యులు ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర న్యాయశాఖ మరియు మైనార్టీ సంక్షేమ శాఖ మంత్రివర్యులు ఎన్ఎండి ఫరూక్ గారిని వారి నంద్యాల క్యాంప్ కార్యాలయంలో మర్యాదపూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా మంత్రి ఫరూక్ మాట్లాడుతూ రైతుల నుంచి నేరుగా తాజా కూరగాయలను కొనుగోలు చేసి, పట్టణ ప్రజలకు తక్కువ ధరలకే నాణ్యమైన, కల్తీ లేని వస్తువులను అందించాలనే సొసైటీ నిర్ణయం మరియు ప్రతి కొనుగోలు వస్తువులపై బహుమతులు అందించడం ఎంతో సాహసోపేతమైనది మరియు ప్రశంసనీయమైనదని తెలిపారు . వ్యాపార దృక్పథంతో కాకుండా సేవా భావంతో సామాన్యులకు అందుబాటులో ఉండేలా ఈ స్టాల్స్‌ను నిర్వహించడం పట్ల ఆయన సంతోషం వ్యక్తం చేశారు. ప్రతిరోజూ నాణ్యమైన కూరగాయలను అందించేందుకు కృషి చేస్తున్న సునీల్ హెల్పింగ్ గ్రూప్ సొసైటీ ప్రయత్నానికి పట్టణ ప్రజలందరూ తమ మద్దతు తెలపాలని మంత్రి ఫరూక్ కోరారు. ఈ కార్యక్రమంలో సునీల్ హెల్పింగ్ గ్రూప్ సొసైటీ ప్రెసిడెంట్ సునీల్ కుమార్, 36వ వార్డు టిడిపి ఇంచార్జ్ మారుతి ప్రసాద్,మార్క్ఫెడ్ రాష్ట్ర డైరెక్టర్ తులసి రెడ్డి, నంద్యాల మార్కెట్ యార్డ్ చైర్మన్ గుంటుపల్లి హరిబాబు, మాజీ కౌన్సిలర్ నాగార్జున, మార్కెట్ యార్డ్ డైరెక్టర్లు సుమలత , స్వామి నాయక్, ఆంధ్రప్రదేశ్ బ్రాహ్మణ సమైక్య జనరల్ సెక్రటరీ సుధీర్, చంటి, సొసైటీ కార్యవర్గం వైస్ ప్రెసిడెంట్ చంద్రశేఖర్, ట్రెజరర్ శివచంద్రుడు, చంద్ర బోస్ , సతీష్, రఘునాథ్ రెడ్డి , వెంకట రమణయ్య, సాయిరాం, మరియు సొసైటీ సభ్యులు పాల్గొన్నారు.

## ప్రోటోకాల్ విస్మరించిన అధికారులపై చర్యలు తీసుకోవాలి

**ప్రోటోకాల్ ఉల్లంఘన పై జిల్లా కలెక్టర్ కు ఫిర్యాదు చేసిన వైయస్సార్‌సీపీ కోడుమూరు నియోజకవర్గ ఇన్‌చార్జ్ డాక్టర్ ఆదిమూలపు సతీష్**



**కర్నూలు ప్రతినిధి నందిపత్రిక** కర్నూలు జిల్లా కోడుమూరు నియోజకవర్గంలో ప్రోటోకాల్ ఉల్లంఘన జరిగిన ఘటనపై వైయస్సార్‌సీపీ కోడుమూరు నియోజకవర్గ ఇన్‌చార్జ్ డాక్టర్ ఆదిమూలపు సతీష్ , కర్నూలు మండలం ఎంపీపీ డి వెంకటేశ్వరమ్మ తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేశారు. ప్రోటోకాల్‌ను విస్మరించి శిలాఫలకాలపై పేర్లు నమోదు చెయ్యకపోవడం సరైంది కాదని, బాధ్యులపై కఠిన చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. ఈ మేరకు వైఎస్సార్సీపీ కోడుమూరు నియోజకవర్గ ఇన్‌చార్జ్ డాక్టర్ ఆదిమూలపు సతీష్ జిల్లా కలెక్టర్ డా. సిరి కి ఫిర్యాదు చేశారు. ప్రభుత్వ నిబంధనలు, ప్రోటోకాల్‌ను పాటించకుండా కార్యక్రమాలు నిర్వహించడం పరిపాలనా లోపమని పేర్కొన్నారు. ఇలాంటి ఘటనలు పునరావృతం కాకుండా అధికారులు జాగ్రత్తలు తీసుకోవాలని, వెంటనే శిలాఫలకాలను సవరించాలని కోరారు. ప్రజాప్రతినిధుల గౌరవాన్ని కాపాడే విధంగా చర్యలు తీసుకోవాలని వారు విజ్ఞప్తి చేశారు. కోడుమూరు నియోజకవర్గ పరిధిలోని కర్నూలు మండలం పసుపుల గ్రామంలో ఏర్పాటు చేసిన ఆయుష్మాన్ ఆరోగ్య మందిర్, స్వర్ణ గ్రామం, రైతు సేవా కేంద్రం, అలాగే బి తాండ్రపాడు మరియు దిన్నెదేవరపాడు గ్రామాల్లోని ఆయుష్మాన్ ఆరోగ్య మందిర్‌ల శిలాఫలకాలపై కర్నూలు మండల ఎంపీపీ, జడ్పిటిసి సభ్యుల పేర్లు ప్రోటోకాల్‌కు విరుద్ధంగా పొందుపరచినట్లు ఆరోపించారు. ప్రభుత్వ నిబంధనలను పాటించకుండా శిలాఫలకాలను ప్రారంభించిన అధికారులపై తక్షణ చర్యలు తీసుకోవాలని వారు డిమాండ్ చేశారు. అలాగే, ప్రోటోకాల్ ప్రకారం శిలాఫలకాలను వెంటనే సవరించి తిరిగి ఏర్పాటు చేయాలని కోరారు. ఈ విషయాన్ని అధికారులు తీవ్రంగా పరిగణించి తగిన చర్యలు తీసుకోవాలని, భవిష్యత్తులో ఇలాంటి ఘటనలు పునరావృతం కాకుండా చూడాలని డాక్టర్ ఆదిమూలపు సతీష్ విజ్ఞప్తి చేశారు. వారి తో పాటు మాజీ మండల ఉపాధ్యక్షులు డి వాసు, మాజీ సర్పంచ్ సాగర్ ఉన్నారు.

## నూతన అర్బన్ హెల్త్ సెంటర్ భవన నిర్మాణానికి శంకుస్థాపన చేసిన ఎమ్మెల్యే గిత్త జయసూర్య.



**నందికొట్కూరు ఏప్రిల్ 6( నంది పత్రిక )** పట్టణంలోని బైరెడ్డి నగర్ లో సోమవారం కోటి రూపాయల వ్యయంతో నిర్మిస్తున్న నూతన అర్బన్ హెల్త్ సెంటర్ భవన నిర్మాణానికి శంకుస్థాపన కార్యక్రమాన్ని అధికారులు ఏర్పాటు చేశారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా ఎమ్మెల్యే గిత్త జయ సూర్య హాజరై పూజల అనంతరం అర్బన్ హెల్త్ సెంటర్ నూతన భవన నిర్మాణానికి శంకుస్థాపన చేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే గిత్త జయసూర్య మాట్లాడుతూ ప్రజలకు మెరుగైన వైద్య సేవలను అందుబాటులోకి తీసుకురావడమే లక్ష్యంగా అర్బన్ హెల్త్ సెంటర్ భవన మును కోటి రూపాయల వ్యయంతో నిర్మిస్తున్నట్లు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో టిడిపి సీనియర్ నాయకులు మండ్రా సురేంద్ర నాథ్ రెడ్డి , పట్టణ టిడిపి నాయకులు భాస్కర్ రెడ్డి, సొసైటీ చైర్మన్ ముర్తుజావలి, మరియు మున్సిపల్ ఏ ఈ దినేష్ కుమార్ మరియు వివిధ శాఖల అధికారులు టిడిపి కార్యకర్తలు పాల్గొన్నారు.

# 100 రోజుల కార్యాచరణతో భూగర్భ జలాల పెంపుదలపై దృష్టి

## నీటి ఎద్దడి నివారణకు జలధారజలహారతి కీలకం

## రాష్ట్ర న్యాయ, మైనారిటీ సంక్షేమ శాఖ మంత్రి ఎన్.ఎం.డి. ఫరూక్

**నంద్యాల బ్యూరో , ఏప్రిల్ 06(నంది పత్రిక):–** రాష్ట్రంలో నీటి భద్రతను బలోపేతం చేయడంతో పాటు భూగర్భ జలాల మట్టాన్ని పెంపొందించేందుకు ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా అమలు చేస్తున్న "జలధారజలహారతి" కార్యక్రమంపై ప్రత్యేక దృష్టి సారించాలని రాష్ట్ర న్యాయ, మైనారిటీ సంక్షేమ శాఖ మంత్రి ఎన్.ఎం.డి. ఫరూక్ పేర్కొన్నారు. సోమవారం పాణ్యం మండలం సుగాలిమెట్ట గ్రామంలో నిర్వహించిన "జలధార నీటి భద్రత సాగు నీటి సంఘాల బాధ్యత" కార్యక్రమంలో మంత్రి, జిల్లా కలెక్టర్ కలిసి పనులను ప్రారంభించారు. ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ, రాష్ట్ర ముఖ్యమంత్రి ఆధ్వర్యంలో అనంతపురం జిల్లాలో ప్రారంభమైన ఈ కార్యక్రమం 100 రోజుల కార్యాచరణ ప్రణాళికగా కొనసాగుతుందని తెలిపారు. చెరువులు నింపడం, ఫీడర్ ఛానల్స్ మరియు వాగుల డీసిల్టింగ్ ద్వారా నీటి నిల్వ సామర్థ్యాన్ని పెంచడం ప్రధాన లక్ష్యమని పేర్కొన్నారు. పాణ్యం మండలంలో నీటి ఎద్దడి సమస్య ఉన్నప్పటికీ, సిమెంట్ నగర్ ప్రాంతం పైభాగంలో కురిసే వర్షపు నీరు కిందకు చేరి చెరువులను నింపుతుందని వివరించారు. ఈ నీటి వనరులపై తాగునీటి అవసరాలు మాత్రమే కాకుండా పశువులు, పక్షులు కూడా ఆధారపడుతున్నాయని తెలిపారు. గతంలో వర్షాధారంగా మాత్రమే చెరువులు నిండేవని, ప్రస్తుతం నీటి నిర్వహణ చర్యల వల్ల ఆ ప్రాంతాలు సస్యశ్యామలంగా మారి మూడు పంటలు పండుతున్నాయని, గ్రామాల అభివృద్ధి గణనీయంగా పెరిగిందని మంత్రి తెలిపారు. జిల్లా కలెక్టర్ జి. రాజకుమారి మాట్లాడుతూ, జిల్లాలో సాధారణ వర్షపాతం నమోదైనప్పటికీ భూగర్భ జలాల మట్టం ఆశించిన స్థాయిలో లేదని పేర్కొన్నారు. ముఖ్యంగా పాపిలి మండలంలో 20 మీటర్లకు పైగా లోతులో నీరు ఉండగా, 8 నుంచి 20 మీటర్ల మధ్య నీటి మట్టం ఉన్న మండలాలు తొమ్మిది ఉన్నాయని తెలిపారు. మొత్తం 165 గ్రామాలు నీటి ఎద్దడిని ఎదుర్కొంటున్నాయని వెల్లడించారు. గత 10 సంవత్సరాల హైడ్రోగ్రాఫిక్ విశ్లేషణ ఆధారంగా నీటి కొరత ఉన్న గ్రామాలకు ప్రత్యేక కార్యాచరణ ప్రణాళిక రూపొందించామని తెలిపారు. పీజోమీటర్ల ద్వారా భూగర్భ జలాల స్థాయిని నిరంతరం పరిశీలిస్తూ శాస్త్రీయ విధానంలో చర్యలు తీసుకుంటున్నామని వివరించారు. నీటి సంరక్షణ ప్రతి ఒక్కరి సామూహిక బాధ్యత అని స్పష్టం చేస్తూ, ప్రజలు, రైతులు, వాటర్ యూజర్ అసోసియేషన్లు ఈ కార్యక్రమంలో చురుకుగా పాల్గొనాలని పిలుపునిచ్చారు. స్థానిక ప్రజాప్రతినిధులు, అధికారులు సమన్వయంతో పనిచేసి భూగర్భ జలాల మట్టాన్ని గణనీయంగా పెంచాలని సూచించారు. ముఖ్యమంత్రి ప్రతిపాదించిన "3 మీటర్లు 8 మీటర్ల కాన్సెప్ట్" ప్రకారం, వర్షాకాలం అనంతరం భూగర్భ జలాల మట్టం 3 మీటర్లకు పైగా ఉండేలా, ఎండాకాలంలో 8 మీటర్ల కంటే దిగువకు



పడిపోకుండా చర్యలు చేపడతామని తెలిపారు. ప్రతి గ్రామం, మండలం, నియోజకవర్గ స్థాయిలో నీటి ఎద్దడి సమస్యకు శాశ్వత పరిష్కారం కనుగొనడమే ఈ కార్యక్రమం ప్రధాన ఉద్దేశమని కలెక్టర్ స్పష్టం చేశారు.

# నీటి భద్రతలో.. సాగునీటి సంఘాల బాధ్యత కీలకం..!

## జిల్లా కలెక్టర్ డా. శ్రీధర్ చెరుకూరి

**కడప,బ్యూరో చీఫ్ ఏప్రిల్ 6నంది పత్రిక** : జలమే సంపద, జలమే జీవనాధారం.. అన్న సత్యాన్ని గుర్తెరిగి నీటి భద్రతా బాధ్యతలో.. సాగునీటి సంఘాలు కీలక పాత్ర పోషించేలా చర్యలు చేపట్టాలని జిల్లా కలెక్టర్ డా. శ్రీధర్ చెరుకూరి సంబంధిత అధికారులను ఆదేశించారు.సోమవారం రాష్ట్ర రాజధాని నుండి 'జలధార.. నీటి భద్రత–సాగు నీటి సంఘాల బాధ్యత' అమలు ప్రణాళికపై రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు.. అన్ని జిల్లాల కలెక్టర్లతో వీడియో కాన్ఫరెన్స్ ద్వారా సమీక్షించారు. ఈ సందర్భంగా సంబందిత అధికారులతో జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ.. రాష్ట్ర ముఖ్యమంత్రి ఆదేశాల మేరకు జిల్లాలో నీటి భద్రత అందరి బాధ్యతగా భవించాలన్నారు. నీటి భద్రత మన అందరి సమిష్టి బాధ్యత అని, ఈ విషయంలో జిల్లాలోని సాగు నీటి సంఘాల బాధ్యత అత్యంత కీలకపాత్ర పోషించాల్సిన అవసరం ఉందన్నారు. రాష్ట్ర వ్యాప్తంగా ప్రారంభమైన "జలధార" కార్యక్రమంలో భాగంగా.. ఏప్రిల్ 6 నుండి జూలై 14వ తేదీ వరకు జిల్లాలోని



అన్ని ప్రాంతాల్లో జల ధార కార్యక్రమానికి సంబంధించి 100 రోజుల ప్రణాళికను బాధ్యతగా అమలు చేయాలన్నారు. నీరు మనందరికీ సర్వస్వమని, నీటిని సంరక్షించుకోడానికే వంద రోజుల యాక్షన్ ప్లాన్ చేపట్టడం జరుగుతోందన్నారు. ఇప్పటికే జిల్లాలో ఎన్టీఆర్ జలసిరి ద్వారా ట్రెంచ్‌లు, నీరు చెట్టు, నీరు–మీరు, నీరు–ప్రగతి లాంటి అనేక కార్యక్రమాలు చేపట్టామని నీటి భద్రతా కార్యక్రమంలో రైతులు, సాగునీటి సంఘాల లాంటి భాగస్వాములతో ఈ తరహా కార్యక్రమాలను మరింత ప్రధాన్యతతో పటిష్టంగా చేపట్టాలన్నారు. అందులో భాగంగా నీటి వనరులను గుర్తించడం నీటి భద్రత, సాగునీటి పొదుపు, కొత్త ఆయకట్టు మదుపు, వాగులు, చెరువుల అనుసంధానం, సూక్ష్మ సేద్యం, వర్షపు నీటిని ఒడిసి పట్టడం.. తదితర అంశాలపై ప్రత్యేక దృష్టి సారించాలన్నారు. సాగునీటి సంఘాలను పటిష్టం చేసే దిశగా సంబందిత అధికారులు చర్యలు చేపట్టాలన్నారు. భూగర్భ జలాలను పెంపొందించే దిశగా ప్రత్యేక చర్యలు చేపట్టాలన్నారు. ప్రస్తుతం ఉద్యాన సాగులో రాష్ట్రంలో ముందంజలో ఉన్న మన జిల్లాలో ఉద్యాన సాగుకు అపారమైన వనరులు ఉన్నాయన్నారు. జలాధారలో భాగంగా డ్రిప్ ఇరిగేషన్ ను జిల్లాలో మరింత పటిష్టం చేసి తద్వారా ఉద్యాన సాగు విస్తీర్ణాన్ని మరింత పెంచాలన్నారు. ఈ కార్యక్రమంలో డ్వామా, భూగర్భ జల, మైనర్ ఇరిగేషన్ సంబందిత అధికారులు తదితరులు పాల్గొన్నారు.

# అధిక ఉష్ణోగ్రతలతో అప్రమత్తం

## జిల్లా కలెక్టర్ డాక్టర్ శ్రీధర్ చెరుకూరి

**వై ఎస్ ఆర్ కడప,బ్యూరో చీఫ్ ఏప్రిల్ 6:నంది పత్రిక** అధిక ఉష్ణోగ్రతలు మరియు వేడి గాలుల ప్రభావం పెరుగుతున్న నేపథ్యంలో ప్రజలు అప్రమత్తంగా ఉండితమఆరోగ్యాన్ని కాపాడుకోవాలని జిల్లా కలెక్టర్ డాక్టర్ శ్రీధర్ చెరుకూరి సూచించారు.సోమవారం జిల్లా సచివాలయం లోని సభా భవన్ నందు కలెక్టర్, జేసి డా.నిధి మీనా తో కలసి వైద్య ఆరోగ్య శాఖ ఆధ్వర్యంలో వడదెబ్బ నివారణకు సంబంధించిన అవగాహన పోస్టర్లను విడుదల చేశారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ వేసవి కాలంలో ఉష్ణోగ్రతలు పెరగడం వల్ల వేడి గాలుల ప్రభావం అధికంగా ఉండే అవకాశం ఉందని తెలిపారు. వడదెబ్బ నుండి రక్షణ పొందేందుకు ప్రజలు తగిన జాగ్రత్తలు తీసుకోవాలని సూచించారు.ముఖ్యంగా నీరు,పండ్ల రసాలు, కొబ్బరి నీరు, మజ్జిగ వంటి ద్రవ




పదార్థాలను ఎక్కువగా తీసుకోవాలని తెలిపారు. బయటకు వెళ్లే కార్మికులు,డ్రైవర్లు వంటి వారు టోపీలు ధరించడం ద్వారా తమను రక్షించు కోవాలని సూచించారు. ఈ కార్యక్రమంలో డి ఆర్ ఓ మల్లికార్జునుడు, ఇంచార్జ్ డి.ఎం.హెచ్.ఓ డాక్టర్ ప్రవీణ్ గారు, డి.సి.హెచ్.ఎస్ డాక్టర్ హిమ దేవి గారు, ఆర్.బి.ఎస్.కే మరియు ఎన్.సి.డి ఆఫీసర్ డాక్టర్ ఆరిఫ్ గారు తదితరులు పాల్గొన్నారు.

# ఎంపీ నిధులతో సిసి రోడ్లు ప్రారంభించిన. ఎంపీ బైరెడ్డి శబరి

## శ్రీ శ్రీ లక్ష్మి రంగనాథ స్వామిని దర్శించుకున్న ఎంపీ బైరెడ్డి శబరి

## సీసీ రోడ్లను ప్రారంభించిన ఎంపీ

**జూపాడుబంగ్లా: ఏప్రిల్: 6: (నంది పత్రిక )** మండల పరిధిలోని తర్తూరు గ్రామంలో శ్రీ శ్రీ లక్ష్మీ రంగనాథ స్వామి దర్శించుకుని ప్రత్యేక పూజలు నిర్వహించారు. అనంతరం గ్రామంలోని ఎంపీ నిధులతో ఏర్పాటుచేసిన సీసీ రోడ్లను ఆమె ప్రారంభించారు. ఆమె మాట్లాడుతూ శ్రీలక్ష్మి రంగనాథ స్వామి తిరుణాల సందర్భంగా ఆలయాన్ని సందర్శించి ప్రత్యేక పూజలు నిర్వహించడం జరిగిందన్నారు. అనంతరం మండల పరిధిలోని భాస్కరపురం గ్రామంలో 50 లక్షల ఇంటినిధులతో సీసీ రోడ్లను ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ రాష్ట్రంలోని కూటమి ప్రభుత్వం చంద్రబాబు నాయుడు సారథ్యంలో అభివృద్ధి సంక్షేమం లో దూసుకుపోతుంది అన్నారు. గ్రామీణ ప్రాంతాల్లో ప్రజల అవసరాలు తీర్చేందుకు సీసీ రోడ్ల నిర్మాణం చేపట్టడం జరిగిందని దేశ ప్రధానమంత్రి నరేంద్ర మోడీ గ్రామీణ ప్రాంతాల అభివృద్ధికి ప్రత్యేక నిధులను ఎంపీల ద్వారా కేటాయించడం జరుగుతుంది అన్నారు. సీసీ రోడ్లను ఎంపీ ప్రారంభించి ప్రజలకు అంకితం చేశారు. ఈ కార్యక్రమంలో తర్తూర్ మాజీ సర్పంచ్ నాగిరెడ్డి, కరవాడ వెంకటస్వామి, తరిగోపుల నాగేశ్వరరావు, నారాయణ గౌడ్, భాస్కరపురం గ్రామ మాజీ సర్పంచ్ మాధవి, టిడిపి నాయకులు జి. గోవిందు, పల్లె శివానందరెడ్డి, డిప్యూటీ ఎంపీడీవో పద్మావతమ్మ పంచాయతీ కార్యదర్శి నాయకులు ప్రజలు తదితరులు పాల్గొన్నారు.



# జలమే జీవం.. నీటిని పొదుపుగా వాడుకోవాలి.. ఎమ్మెల్యే

**జూపాడు బంగ్లా: ఏప్రిల్ :6: (నంది పత్రిక)** మం డలం పరిధిలోని తంగడంచ గ్రామంలో పెద్ద కుంట చెరువు దగ్గర నిర్వహించిన "జలధార – నీటి భద్రత" కార్యక్రమంలో నందికొట్కూరు శాసనసభ్యులు గిత్త జయసూర్య పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే జయ సూర్య



మాట్లాడుతూ భవిష్యత్ తరాలకు నీటి ఎద్దడి లేకుండా చూడవలసిన బాధ్యత నేడు మనందరిపై ఉంది అన్నారు. గ్రామాలలో నీటి సంఘాలు క్రియాశీలకంగా పనిచేసి చెరువులు కాలువల నిర్వహణను పర్యవేక్షించాలని సూచించారు. ప్రభుత్వ పథకాల ద్వారా నీటి నిలువ సామర్థ్యాన్ని పెంచేందుకు చర్యలు తీసుకుంటున్నామని ఆయన పేర్కొన్నారు. ప్రజల భాగస్వామ్యం ఉంటేనే ప్రభుత్వం చేపట్టే ఏ పనినైనా విజయవంతం అవుతుందన్నారు. ప్రతి నీటి చుక్కను ఒడిసి పట్టాలని పిలుపునిచ్చారు. నీటి భద్రత కోసం రాష్ట్రవ్యాప్తంగా చేపడుతున్న బృహత్తర యజ్ఞం అన్నారు.ప్రతి నీటి బొట్టునూ ఒడిసిపట్టేలా చూడాలని చంద్రబాబు స్పష్టంచేశారు "రాష్ట్రస్థాయి నుంచి క్షేత్రస్థాయి వరకూ నీటి భద్రతపై ప్రత్యేక దృష్టి సారించేలా కార్యాచరణ ఉండాలని అన్నారు. ప్రతి నీటి చుక్కనూ సంరక్షించడం, ప్రతి ఎకరాకూ నీరందించడం, ప్రతి రైతుకూ భరోసా ఇవ్వడమే ఈ కార్యక్రమం అన్నారు. గ్రామ పంచాయతీల భాగస్వామ్యంతో సాగునీటి సంఘాలు డ్రైవింగ్ ఫోర్సుగా ఉండాలి నీరు మనందరికీ సర్వస్వం... దానిని సంరక్షించుకోవడానికే వంద రోజుల యాక్షన్ ప్లాన్ చేపట్టాం. నీటి భద్రత కోసమే కూటమి ప్రభుత్వం ముఖ్యమంత్రి నారా చంద్రబాబునాయుడు పనిచేస్తున్నార.ఈ కార్యక్రమంలో సొసైటీ చైర్మన్ పిక్కిలి శ్రీనివాసులు, పోతులపాడు మాజీ సర్పంచ్ రవికాంత్, రవికుమార్ యాదవ్, శ్రీనివాస్ రెడ్డి, కట్ట పరమేశ్వర్ రెడ్డి, ప్రసన్న రెడ్డి, వెంకటేశ్వర్లు, వీరా మిద్దె నీలమ్మ, వేణుగోపాల్ రెడ్డి, నాగిరెడ్డి, ప్రభుత్వ అధికారులు తహసిల్దార్ చంద్రశేఖర్ నాయక్, ఎంపీడీవో గోపికృష్ణ, పంచాయతీరాజ్ ఏఈ బషీర్, ఆర్డబ్ల్యూఎస్ ఏ ఈ నాగేంద్రబాబు, డిప్యూటీ ఎంపీడీవో పద్మావతిమ్మ, రైతులు మండల నాయకులు గ్రామ రైతులు పాల్గొనడం జరిగింది.

# అదుపు తప్పిన బైక్, 5 గురికి గాయాలు

**మహానంది ఏప్రిల్ 06 (నంది పత్రిక):–** మహానంది సమీపంలో గల తెలుగుగంగ ప్రధాన కాల్వ వద్ద మహానంది నుండి తిమ్మాపురం వెళుతున్న బైక్ సోమవారం





ప్రమాదానికి గురైంది.తిమ్మాపురం గ్రామానికి చెందిన గౌతమ్,హర్ష వర్ధన్,చరణ్, సందీప్,ప్రభాస్ అనే చిన్నారులు ప్రయాణిస్తున్న బైక్ అదుపుతప్పి రోడ్డు ప్రక్కన ఉన్న సూచిక బోర్డ్ ను బలంగా ఢీ కొట్టింది.దీంతో గౌతం అనే చిన్నారికి తలకు తీవ్రగాయం కాగా మిగిలిన వారికి గాయాలయ్యాయి.గాయపడిన వారిని 108 వాహనంలో నంద్యాల ప్రభుత్వ ఆసుపత్రికి చికిత్స నిమిత్తం తరలించారు.





# భక్తులకు మెరుగైన సౌకర్యాలు కల్పించడం లక్ష్యంగా పనిచేయాలి

**మహానంది ఏప్రిల్ 06 (నంది పత్రిక):–** మహానంది పుణ్యక్షేత్రంలో వెలసిన శ్రీ కామేశ్వరి సహిత మహానందీశ్వర స్వామివారి దర్శనం కోసం వచ్చే భక్తులకు మెరుగైన సౌకర్యాలు కల్పించడమే లక్ష్యంగా పనిచేయాలని ఈవో ఎన్.శ్రీనివాస్ రెడ్డి ఆలయ సిబ్బందిని ఆదేశించారు. సోమవారం ఆయన క్షేత్రస్థాయిలో పర్యటించి భక్తులతో నేరుగా మాట్లాడారు.ఆలయ ఏర్పాట్లు, దర్శనంపై వారి అభిప్రాయాలను అడిగి తెలుసుకున్నారు.భక్తులకు సంతృప్తికరమైన దర్శనం కలిగేలా చూడాలన్నారు .వీధిలో నిర్లక్ష్యం వహించకూడదని సిబ్బందికి స్పష్టం చేశారు.పలువురు భక్తులను వివరాల అడగగా ఏర్పాట్లు బాగున్నాయని సంతోషం వ్యక్తం చేశారని తెలిపారు.ఈ కార్యక్రమంలో దేవస్థానం అధికారులు పాల్గొన్నారు



# దేవుడి భూములకే ఎసరు

## పలుకూరులో మాన్యం భూములపై పెత్తందార్ల కన్ను

## అధికారుల చర్యలు శూన్యమ్

## దోపిడి పై స్థానిక మంత్రి చర్యలు తీసుకోవాలి

## అర్చకుడు భాస్కరయ్య ఆవేదన

**బనగానపల్లె ఏప్రిల్ 6నందిపత్రిక** బనగానపల్లె మండల పరిధిలో ఉన్న మేజర్ పంచాయతీ పలుకురు గ్రామంలో ఉన్న రామేశ్వర స్వామి ఆలయ భూములను పెత్తందారులు అడ్డగోలుగా దోపిడీ చేస్తూ స్వామివారి ధూపదీప నైవేద్యాలకే ఎసరు పెట్టారు. ఆలయ అర్చకులు భాస్కరయ్య తెలిపిన వివరాల మేరకు గ్రామంలో సర్వే నంబర్ 308లో నాలుగు ఎకరాల భూమిని ఆలయ ధూప దీప నైవేద్యాల కోసం దాతలు ఇచ్చారు. అయితే ఈ ఆలయ భూములలో నాపరాయి ఖనిజం ఉండడంతో గ్రామానికి చెందిన కొంతమంది పెత్తందారుల కన్ను ఈ భూములపై పడింది. దింతో గ్రామానికి చెందిన పెత్తందారులు దోపిడీకి తెర తీశారు భూములలోకి యదేచ్ఛగా చొరబడి నాపరాయిని వెలికితీస్తూ సొమ్ము చేసుకుంటున్నారు భూ దోపిడీని ఆపాలంటూ అధికారుల చుట్టూ తిరుగుతున్న ఆలయ అర్చకులు గ్రామానికి చెందిన రామేశ్వర స్వామి ఆలయంలో అర్చకులుగా విధులు నిర్వహిస్తున్న భాస్కరయ్య స్వామి వారి ధూప దిగిన నైవేద్యాలకు కేటాయించిన మాన్య భూములను పెత్తందారులు అడ్డగోలుగా దోచుకుంటున్నారని ఈ దోపిడీని ఆపాలంటూ అర్చకులు అందుకు సంబంధించిన కాగితాలను పట్టుకొని రెవెన్యూ మైనింగ్ శాఖ అధికారుల చుట్టూ తిరుగుతున్నారు ఈ కోవలోనే సోమవారము బనగానపల్లె రెవెన్యూ డివిజనల్ కార్యాలయానికి చేరుకొని తహసిల్దార్ కు వినతి పత్రం అందించారు స్వామివారి భూములలో అడ్డగోలుగా చేస్తున్న మైనింగ్ను ఆపాలని స్వామివారి భూములను కాపాడాలని అధికారులతో మొరపెట్టుకున్నారు. అనంతరము భాస్కరయ్య ఆచార్యులు విలేకరులతో మాట్లాడుతు రెండేళ్లుగా పలుకూరు రామేశ్వరస్వామి గనులపై గ్రామానికి చెందిన కొంతమంది పెత్తందారులు భూములలో నాపరాయిని వెలికితీస్తూ అడ్డగోలుగా దోపిడీ చేస్తున్నారని గతంలో ఈ దోపిడీపై జిల్లా కలెక్టర్‌కు మొరపెట్టుకున్నా ఫలితం లేదని మన రాష్ట్ర ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు మన స్థానిక మంత్రి బీసీ జనార్దన్ రెడ్డి జోక్యం చేసుకోవాలని విజ్ఞప్తి చేశారు.



# రైతులకు అండగా కూటమి ప్రభుత్వం: మంత్రి ఎన్ఎండి ఫరూక్

## నంద్యాల మార్కెట్ యార్డ్‌లో మిర్చి కొనుగోళ్లను పరిశీలించిన మంత్రి ఎన్ఎండి ఫరూక్

## రైతులతో ముఖాముఖి సమస్యల అడిగి తెలుసుకున్న వైనం

**నంద్యాల సిటీ బ్యూరో ఏప్రిల్ 06 ( నంది పత్రిక )** ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర న్యాయ మరియు మైనార్టీ సంక్షేమ శాఖ మంత్రివర్యులు ఎన్ఎండి ఫరూక్ సోమవారం నంద్యాల మార్కెట్ యార్డ్‌ను సందర్శించారు. మార్కెట్ యార్డ్ చైర్మన్ గుంటుపల్లి హరిబాబు ఆధ్వర్యంలో జరిగిన ఈ పర్యటనలో మంత్రి ఫరూక్ యార్డ్‌కు వచ్చిన మిర్చి నిల్వలను పరిశీలించి, రైతులు ఎదుర్కొంటున్న ఇబ్బందులను స్వయంగా అడిగి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా మంత్రి ఎన్ఎండి ఫరూక్ మాట్లాడుతూ రైతు ప్రభుత్వం అని చెప్పుకునే కూటమి సర్కార్, ప్రతి రైతుకూ గిట్టుబాటు ధర లభించేలా చర్యలు తీసుకుంటుందని హామీ ఇచ్చారు. మిర్చి నాణ్యత, ప్రస్తుత మార్కెట్ ధరలు మరియు తూకంలో జరుగుతున్న ప్రక్రియపై రైతులతో ఆయన ముఖాముఖి చర్చించారు. మార్కెట్ యార్డ్‌కు వచ్చే రైతులకు ఎలాంటి అసౌకర్యం కలగకుండా తాగునీరు, నీడ వంటి కనీస వసతులు కల్పించాలని అధికారులను మరియు పాలక మండలిని ఆదేశించారు. మిర్చి రైతులకు మార్కెట్‌లో మంచి ధర లభించేలా యార్డ్ అధికారులు సమన్వయం చేసుకోవాలని మంత్రి ఫరూక్ సూచించారు. రైతులకు నష్టం చేకూర్చే దళారీ వ్యవస్థపై కఠినంగా వ్యవహరిస్తామని, పారదర్శకమైన వేలం నిర్వహించాలని స్పష్టం చేశారు. సీజన్ దృష్ట్యా రైతుల రద్దీ పెరుగుతున్నందున, సిబ్బంది ఎల్లవేళలా అందుబాటులో ఉండి సేవలు అందించాలని కోరారు. నంద్యాల మార్కెట్ యార్డ్ చైర్మన్ గుంటుపల్లి హరిబాబు మాట్లాడుతూ మంత్రి ఫరూక్ గారి సూచనల మేరకు రైతుల సంక్షేమానికి పెద్దపీట వేస్తామని, నంద్యాల మార్కెట్ యార్డ్‌ను ఆదర్శంగా తీర్చిదిద్దుతామని పేర్కొన్నారు. ఈ పర్యటనలో మార్కెట్ యార్డ్ డైరెక్టర్లు, అధికారులు మరియు తెలుగుదేశం పార్టీ నాయకులు పాల్గొన్నారు.



# డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ జయంతి వేడుకలకు ఏర్పాట్లు చేయాలని కమిషనర్ వినతి

**నందికొట్కూరు ఏప్రిల్ 5( నంది పత్రిక)** ఏప్రిల్ 14న భారత రాజ్యాంగ నిర్మాత డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ 135వ జన్మదిన వేడుకలకు ఏర్పాటు చేయాలని సోమవారం ఎస్సీ ఎస్టీ బీసీ మైనార్టీ, వామపక్ష పార్టీ,ప్రజాసంఘాల నాయకులు సోమవారం మున్సిపల్ కమిషనర్ వెంకట్రామిరెడ్డి కి తమ కార్యాలయంలో వినతిపత్రం అందజేశారు. మిడ్తూర్ రోడ్డులో గల అంబేద్కర్ విగ్రహం పక్కన బహిరంగంగా ప్రతి ఏడాది ఎడా విధిగా నిర్వహిస్తున్న పబ్లిక్ మీటింగ్ నిర్వహించుకొనుటకు స్టేజి, మరియు వసతులను ఏర్పాటు చేయాలని కమిషనర్ కు ఎమ్మార్పీఎస్ నాయకులు జాన్ మాదిగ, పివి రావు మాల మహానాడు నాయకులు డాక్టర్ డి వెంకటేష్, టిడిపి ఎస్సీ సెల్ నాయకులు బొల్లెద్దుల రాజన్న లు సూచించారు. అదేవిధంగా మహనీయుల డాక్టర్ బిఆర్ అంబేద్కర్ విగ్రహ పక్కన ఎలాంటి రాజకీయ పార్టీల ఫ్లెక్సీలు గాని, కుల సంఘాల, ప్రజా సంఘాల అధ్యక్షులు కాని కట్ట రాదాని, అలా కడితే కట్టిన వారిపై తగిన చర్యలు తీసుకోవాలని వారు కమిషనర్ కి వివరించారు. అంబేద్కర్ జయంతి వేడుకలకు ఏర్పాలను మరియు ఫ్లెక్సీల ఏర్పాటు విషయంలో తగిన చర్యలు తీసుకుంటామని కమిషనర్ వారికి భరోసా ఇచ్చారు. ఈ కార్యక్రమంలో ఎమ్మార్పీఎస్ నాయకులు పరిమళ రాజు మాదిగ, రాజు మాదిగ, మాల మహానాడు నాయకులు బండారి శ్రీనివాసులు, అరె రాజు తదితరులు పాల్గొన్నారు.



# ప్రజల సమస్యలు జవాబుదారీతనంతో పరిష్కరించాలి

## పీజీఆర్ఎస్‌లో 208, రెవెన్యూ క్లినిక్‌లో 48 దరఖాస్తులు స్వీకరణ

### జిల్లా కలెక్టర్ చదలవాడ నాగరాణి



**భీమవరం:బ్యూరో చీఫ్ ఏప్రిల్ 6,నంది పత్రిక** ప్రజల నుండి స్వీకరించిన దరఖాస్తులపై అధికారులు ప్రత్యేక శ్రద్ధ వహించి సత్వర పరిష్కారం చూపాలని జిల్లా కలెక్టర్ చదలవాడ నాగరాణి ఆదేశించారు జిల్లా కలెక్టరేట్‌లోని పీజీఆర్ఎస్ సమావేశ మందిరంలో సోమవారం నిర్వహించిన ప్రజా ఫిర్యాదుల పరిష్కార వ్యవస్థ (పీజీఆర్ఎస్) కార్యక్రమంలో జిల్లా కలెక్టర్ చదలవాడ నాగరాణి, జాయింట్ కలెక్టర్ టి.రాహుల్ కుమార్ రెడ్డి తదితర అధికారులు ప్రజల నుండి నేరుగా ఫిర్యాదులు స్వీకరించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ ప్రజల నుండి అందిన ప్రతి అర్జీని సంబంధిత శాఖల అధికారులు క్షుణ్ణంగా పరిశీలించి, నిర్ణీత గడువులోగా పరిష్కరించేందుకు కృషి చేయాలని సూచించారు. అర్జీదారులు కార్యాలయాల చుట్టూ తిరిగి కాలయాపన చేయకుండా, వారికి సంతృప్తి కలిగే విధంగా నాణ్యమైన పరిష్కారం అందించాలని పేర్కొన్నారు. అలాగే, ఏ ఒక్క అర్జీ రీఓపెన్ కాకుండా శాశ్వత పరిష్కారం చూపాలని, రీఓపెన్ అయిన దరఖాస్తులపై వెంటనే స్పందించి సమస్యను పరిష్కరించాలని అధికారులను ఆదేశించారు. కార్యక్రమంలో జిల్లా కలెక్టర్ స్వయంగా అర్జీదారుల వద్దకు వెళ్లి వారి సమస్యలను తెలుసుకుని, సమస్య తీవ్రతను బట్టి తక్షణ చర్యలు తీసుకోవాలని సంబంధిత అధికారులకు సూచించారు. ఈ రోజు నిర్వహించిన పీజీఆర్ఎస్ కార్యక్రమంలో మొత్తం 208 దరఖాస్తులు, రెవెన్యూ క్లినిక్‌లో 48 దరఖాస్తులు స్వీకరించబడినట్లు అధికారులు తెలిపారు. స్వీకరించినవాటిలో కొన్ని అర్జీలు ఇలా: వీరవాసరం మండలం పెర్కిపాలెం గ్రామానికి చెందిన వికలాంగురాలు జుత్తిగల లక్ష్మి తులసి తన నివాసానికి సంబంధించిన దారి స్థలం ఆక్రమణపై ఫిర్యాదు చేశారు. కొణిరావాడ గ్రామానికి చెందిన తడాల ఉషారాణి సెరిబ్రల్ పాల్సీ వ్యాధితో బాధపడుతూ వికలాంగుల పింఛన్ మంజూరు చేయాలని అభ్యర్థించారు. ఉండి మండలం యండగండి గ్రామానికి చెందిన సూర్యచంద్రరావు తన భూమి ఆక్రమణపై రీ-సర్వే చేయించి భూమి అప్పగించాలని కోరారు. పంజా వేమవరం గ్రామానికి చెందిన గంట వెంకట సురేష్ తన కొబ్బరి తోట ఆక్రమణపై ఫిర్యాదు చేశారు. అత్తిలి మండలం పాలూరు గ్రామానికి చెందిన అల్లూరి బంగార్రాజు భూమి సర్వేకు ఆటంకాలు ఉన్నాయని సమస్య పరిష్కారం కోరారు. అనంతరం జాయింట్ కలెక్టర్ టి. రాహుల్ కుమార్ రెడ్డి మాట్లాడుతూ పీజీఆర్ఎస్‌లో రీఓపెన్ అయిన దరఖాస్తులపై సంబంధిత అధికారులు బాధ్యతతో స్పందించాలని తెలిపారు. సమస్యల పరిష్కారంలో నిర్లక్ష్యం వహించే అధికారులపై శాఖాపరమైన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. జిల్లా రెడ్ క్రాస్ సొసైటీకి విరాళాలు అందేలా చర్యలు తీసుకోవాలని సూచిస్తూ, విద్యాశాఖ ద్వారా 8 మండలాల నుండి 284 యూనిట్ల రక్తదానం సేకరించినట్లు తెలిపారు. ఈ సమావేశంలో వివిధ శాఖల జిల్లా అధికారులు మరియు సిబ్బంది పాల్గొన్నారు

# రోడ్డుపై సంత మార్కెట్ తొలగింపు వాహనదారులకు ఉపశమనం



**వెలుగోడు, ఏప్రిల్ 06 (నంది పత్రిక):** వెలుగోడు పట్టణంలోని ప్రధాన రహదారిపై ప్రతి సోమవారం నిర్వహిస్తున్న సంత మార్కెట్‌ను అధికారులు తొలగించారు. రహదారిపై దుకాణాలు ఏర్పాటు చేయడం వల్ల ట్రాఫిక్‌కు అంతరాయం కలుగుతుందని ఈ చర్యలు చేపట్టినట్లు గ్రామ కార్యనిర్వహణ అధికారి మల్లి నరేంద్ర తెలిపారు.దీనితో ప్రధాన రహదారి పూర్తిగా క్లియర్‌గా మారింది.రోడ్డుపై ఎలాంటి అడ్డంకులు లేకుండా మారడంతో వాహనదారులు, స్థానిక ప్రజలు హర్షం వ్యక్తం చేస్తున్నారు. ఈ చర్యతో ట్రాఫిక్ సమస్యలు తగ్గి, ప్రజలకు అనుకూలంగా మారిందని వారు అభిప్రాయపడుతున్నారు.

# కొత్తూరులో కొనసాగుతున్న ఎన్ఎస్ఎస్ ప్రత్యేక శిబిరం

### జిల్లా కోఆర్డినేటర్ సందర్శన విద్యార్థులకు మార్గదర్శనం.

### గ్రామస్తులకు ఉచిత వైద్య శిబిరంఆరోగ్యంపై అవగాహన



**కేసముద్రం, ఏప్రిల్ 06(నంది పత్రిక):** కేసముద్రం మండలం కొత్తూరు గ్రామంలో ప్రభుత్వ డిగ్రీ కళాశాల ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న ఎన్ఎస్ఎస్ ప్రత్యేక శిబిరం మూడవ రోజు కార్యక్రమాలు ఉత్సాహంగా కొనసాగాయి. ఈ సందర్భంగా జిల్లా కోఆర్డినేటర్ అనిల్ కుమార్ శిబిరాన్ని సందర్శించి వాలంటీర్లకు మార్గనిర్దేశం చేయగా, మరోవైపు గ్రామస్తులకు ఉచిత వైద్య శిబిరం నిర్వహించి ఆరోగ్య సేవలు అందించారు. జిల్లా కోఆర్డినేటర్ అనిల్ కుమార్ మాట్లాడుతూ ఎన్ఎస్ఎస్ వాలంటీర్లు వ్యక్తిత్వ వికాసం పెంపొందించుకోవాలని సూచించారు. ప్రత్యేక శిబిరాల ద్వారా విద్యార్థుల్లో క్రమశిక్షణ పెంపొందుతుందని, సమాజంలో ఉన్న మంచి-చెడులను గుర్తించి మంచి మార్గాన్ని ఎంచుకోవాలని తెలిపారు. యువత సెల్‌ఫోన్‌లకు బానిస కాకుండా సమయాన్ని సద్వినియోగం చేసుకోవాలని, మత్తు పదార్థాలకు దూరంగా ఉండాలని హెచ్చరించారు. వాలంటీర్లు సాధారణ విద్యార్థులతో పోలిస్తే సమాజంపై ఎక్కువ బాధ్యతతో ఉండాలని సూచించారు. గ్రామస్థులకు నిర్వహించిన వైద్య శిబిరంలో సుమారు 50 మందికి ఉచితంగా రక్త పరీక్షలు నిర్వహించి బీపీ, షుగర్ స్థాయిలను పరిశీలించారు. అవసరమైన వారికి తగిన మందులు పంపిణీ చేయడంతో పాటు ఆరోగ్యంపై అవగాహన కల్పించినట్లు కేసముద్రం ప్రాథమిక ఆరోగ్య కేంద్రం ఇంచార్జ్ వైద్యాధికారి డా.శ్రీకాంత్ తెలిపారు. డిగ్రీ కళాశాల ప్రిన్సిపల్ డా.డి.రాజు మాట్లాడుతూ ఇలాంటి ఆరోగ్య శిబిరాలు గ్రామీణ ప్రాంత ప్రజలకు ఎంతో ఉపయోగకరమని, యువత రక్తదానం వంటి సేవా కార్యక్రమాల్లో చురుకుగా పాల్గొనాలని సూచించారు. గ్రామ సర్పంచ్ సారంపల్లి దేవేంద్ర మోహన్ రెడ్డి కూడా శిబిరాన్ని అభినందిస్తూ గ్రామ ప్రజలకు ఇది ఎంతో మేలు చేస్తోందన్నారు. అనంతరం జిల్లా కో ఆర్డినేటర్ ను శాలువాతో సన్మానించారు. కార్యక్రమానికి ముందు ఎన్ఎస్ఎస్ ప్రోగ్రాం అధికారి డా.జి.రమేష్ నాయక్ ఆధ్వర్యంలో గ్రామ వీధుల పరిశుభ్రత కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో గ్రామ యువకులు ఉదయ్, రిషికేశ్ రెడ్డి, అధ్యాపకులు మైసయ్య, ప్రవీణ్, యాదగిరి, రవి, రాజు, మున్ని, రమాదేవి, మంజుల, సలీం, బోధనేతర సిబ్బంది పాల్గొన్నారు.

# తాడేపల్లిగూడెం నిట్ కాలేజీలో ఏప్రిల్ 7న ఎంఎస్ఎంఈ పార్క్ పాలసీ అవగాహన సమావేశం

### జిల్లా కలెక్టర్ చదలవాడ నాగరాణి



**భీమవరంబ్యూరో చీఫ్ : ఏప్రిల్ 6,నంది పత్రిక** జిల్లా పరిశ్రమల శాఖ ఆధ్వర్యంలో ఎంఎస్ఎంఈ ప్రైవేట్ ఇండస్ట్రియల్ పార్క్ పాలసీపై అవగాహన కార్యక్రమం తాడేపల్లిగూడెం నిట్ కాలేజీ ప్రాంగణంలో మంగళవారం ఉదయం 10.00 గంటలకు నిర్వహించనున్నట్లు జిల్లా కలెక్టర్ చదలవాడ నాగరాణి తెలిపారు ఈ సమావేశానికి తాడేపల్లిగూడెం శాసనసభ్యులు మరియు ప్రభుత్వ విప్ బొలిశెట్టి శ్రీనివాస్, జిల్లా జాయింట్ కలెక్టర్ పాల్గొని పారిశ్రామికవేత్తలు, భూస్వాములు, రైతులతో ముఖాముఖి చర్చించనున్నారు. ఈ సందర్భంగా ప్రభుత్వం ప్రవేశపెట్టిన ఎంఎస్ఎంఈ ప్రైవేట్ ఇండస్ట్రియల్ పార్క్ పాలసీ ముఖ్యాంశాలను అధికారులు వివరించనున్నారు. ముఖ్యంగా ప్రైవేట్ భూముల్లో ఇండస్ట్రియల్ పార్కుల స్థాపనకు ప్రోత్సాహకాలు, మౌలిక సదుపాయాల అభివృద్ధికి ఆర్థిక సహాయం, విద్యుత్, నీరు, రహదారి వంటి సౌకర్యాల కల్పనలో ప్రభుత్వ మద్దతు, చిన్న, సూక్ష్మ పారిశ్రామిక యూనిట్లకు ప్లాట్ల కేటాయింపు, ఉపాధి అవకాశాల సృష్టి మరియు స్థానిక అభివృద్ధికి ప్రాధాన్యం, అలాగే, పార్క్ అభివృద్ధిదారులకు సబ్సిడీలు, అనుమతుల సులభీకరణ, సింగిల్ విండో క్లియరెన్స్ వంటి అంశాలపై వివరాలు అందించనున్నారు. ఈ సమావేశానికి భూస్వాములు, రైతులు, ప్రస్తుత పారిశ్రామికవేత్తలు, ఎంఎస్ఎంఈ రంగంలో ఆసక్తి ఉన్న వారు పెద్ద ఎత్తున హాజరై పాలసీ ప్రయోజనాలను సద్వినియోగం చేసుకోవాలని జిల్లా కలెక్టర్ కోరారు.

# భీమవరం పట్టణంలో ఏప్రిల్ 8న మెగా ప్లేస్మెంట్ డ్రైవ్.. నిరుద్యోగ యువతీ, యువకులు సద్వినియోగం చేసుకోవాలి

### జిల్లా జాయింట్ కలెక్టర్ టి. రాహుల్ రెడ్డి




**భీమవరం బ్యూరో చీఫ్ ఏప్రిల్ 6నంది పత్రిక** కలెక్టరేట్‌లోని పీజీఆర్ఎస్ సమావేశ మందిరంలో సోమవారం జిల్లా జాయింట్ కలెక్టర్ టి.రాహుల్ రెడ్డి చేతుల మీదుగా మెగా ప్లేస్మెంట్ డ్రైవ్ గోడపత్రికను ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పశ్చిమగోదావరి జిల్లా యువతకు ఉద్యోగ అవకాశాలు కల్పించేందుకు ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర నైపుణ్యాభివృద్ధి సంస్థ ఆధ్వర్యంలో భీమవరం మున్సిపల్ కార్యాలయంలో ఏప్రిల్ 8న మెగా ప్లేస్మెంట్ డ్రైవ్ నిర్వహిస్తున్నట్లు తెలిపారు. ఈ ప్లేస్మెంట్ డ్రైవ్‌లో సుమారు 10 ప్రముఖ కంపెనీలతో పాటు ఇతర సంస్థలు పాల్గొని, మొత్తం 600కు పైగా ఉద్యోగావకాశాలు కల్పించనున్నట్లు పేర్కొన్నారు. 18 నుండి 40 సంవత్సరాల మధ్య వయస్సు గల అభ్యర్థులు దరఖాస్తు చేసుకోవచ్చని తెలిపారు. కంపెనీల నియమ నిబంధనల ప్రకారం ఎంపిక ప్రక్రియ కొనసాగుతుందని చెప్పారు. ఆసక్తి గల అభ్యర్థులు ముందుగా ఆన్‌లైన్‌లో నమోదు చేసుకుని ఇంటర్వ్యూలకు హాజరు కావాలని సూచించారు. నైపుణ్యం పోర్టల్ లో నమోదు చేసుకోవాలని, ఏదైనా సమాచారానికి 8688594244, 9440838388 ఫోన్ నంబర్లు నందు సంప్రదించాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో డ్వామా పీడీ అప్పారావు, జిల్లా నైపుణ్యాభివృద్ధి అధికారి పి.లోకమాన్, డీపీఓ బి.రామనాథ్ రెడ్డి, స్వర్ణ గ్రామ స్వర్ణ వార్డు అధికారి వై.దోసిరెడ్డి, కలెక్టరేట్ ఏవో ఎన్.వెంకటేశ్వరరావు, తదితరులు పాల్గొన్నారు.

# జిల్లాలో నీటి భద్రతకు సమగ్ర ప్రణాళికతో చర్యలు..

### "నీటి భద్రత సాగునీటి సంఘాల బాధ్యత" కార్యక్రమానికి శ్రీకారం

### జిల్లా కలెక్టర్ చదలవాడ నాగరాణి



**భీమవరం:బ్యూరో చీఫ్ ఏప్రిల్ 6, నంది పత్రిక** జిల్లాలో నీటి భద్రతను నిర్ధారించేందుకు సమగ్రమైన ప్రణాళికతో చర్యలు చేపట్టాలని సంబంధిత అధికారులను జిల్లా కలెక్టర్ చదలవాడ నాగరాణి ఆదేశించారు. "నీటి భద్రత సాగునీటి సంఘాల బాధ్యత" కార్యక్రమంలో భాగంగా భీమవరం కలెక్టరేట్ సమీపంలోని ఈస్టన్ కెనాల్ వద్ద ప్రత్యేక పూజలు నిర్వహించి, కెనాల్ పూడికతీత కార్యక్రమాన్ని జిల్లా కలెక్టర్ లాంఛనంగా ప్రారంభించారు. ఈ సందర్భంగా కలెక్టర్ స్వయంగా పనుల్లో పాల్గొని కాలువ గట్టుపై చెత్తను తొలగించారు. అనంతరం నిర్వహించిన సమావేశంలో కలెక్టర్ మాట్లాడుతూ ప్రతి నీటి చుక్కను సంరక్షించడం, భూగర్భ జలాల స్థాయిని పెంచడం, నీటి వృథాను నివారించడం, సమర్థవంతమైన వినియోగాన్ని ప్రోత్సహించడం లక్ష్యంగా ఈ కార్యక్రమాన్ని చేపట్టినట్లు తెలిపారు. ఈ క్రమంలో ఏప్రిల్ 6 నుండి జూలై 14 వరకు 100 రోజుల కార్యాచరణ ప్రణాళిక అమలు చేయనున్నట్లు తెలిపారు. జిల్లాలోని సాగునీటి కాలువలు, చెరువులు, జలాశయాలను పునరుద్ధరించేందుకు ప్రత్యేక చర్యలు చేపట్టాలని సూచించారు. జిల్లాలో సుమారు 2 వేల కిలోమీటర్ల సాగునీటి కాలువలు ఉండగా, 43 చెరువుల గట్లను బలోపేతం చేయడం, కాలువల పూడికతీత, లాక్స్ మరమ్మతులు వంటి పనులు చేపట్టనున్నట్లు తెలిపారు. ఈ పనుల్లో ప్రజల భాగస్వామ్యం అత్యంత కీలకమని పేర్కొన్నారు. జల వనరుల శాఖ, అటవీ శాఖ, పంచాయతీ రాజ్, వ్యవసాయ, పశు సంవర్ధక శాఖలు, డ్వామా తదితర శాఖల సమన్వయంతో ఈ కార్యక్రమం అమలు చేయబడుతుందని తెలిపారు.కార్యాచరణ ప్రణాళికలో భాగంగా.... ఏప్రిల్ 615: పనుల గుర్తింపు, కాలువల శుభ్రపరచడం, పూడికతీత ఏప్రిల్ 1620: పరిపాలనా అనుమతుల ఏప్రిల్ 21జూలై 9: పనుల అమలుజూలై 1014: తుది నివేదిక సమర్పణ ఉంటుందన్నారు. జిల్లా జాయింట్ కలెక్టర్ టి.రాహుల్ కుమార్ రెడ్డి మాట్లాడుతూ ప్రజల భాగస్వామ్యంతో నాణ్యమైన పనులు చేపట్టి, సాగునీరు శివారు భూముల వరకు చేరేలా చర్యలు తీసుకోవాలని తెలిపారు. కాలువలు, బోదుల ఆక్రమణలను తొలగించే దిశగా కృషి చేయాలని సూచించారు.జిల్లా సాగునీటి ప్రాజెక్టు కమిటీ అధ్యక్షులు కె.మురళీ కృష్ణంరాజు మాట్లాడుతూ ప్రభుత్వం నిర్దేశించిన లక్ష్యాల మేరకు పనులను సకాలంలో పూర్తి చేస్తామని తెలిపారు. ఈ కార్యక్రమంలో భీమవరం ఆర్డీవో కె.ప్రవీణ్ కుమార్ రెడ్డి, జల వనరుల శాఖ కెనాల్స్ ఈ.ఈ యు.రమేష్, డ్రైన్స్ ఈఈ సిహెచ్ వివి సత్యనారాయణ, డిస్ట్రిబ్యూటరీ కమిటీ చైర్మన్ ఆర్.పళ్లశీ రాజు, జిల్లా వ్యవసాయ శాఖ అధికారి జెడ్.వెంకటేశ్వరరావు, డ్వామా పి.డి డాక్టర్ కే సిహెచ్ అప్పారావు, డిపిఓ ఎం. రామ్నాథ్ రెడ్డి, ఆర్డబ్ల్యూఎస్ ఎస్.ఈ శ్రీనివాసరావు, ఎంపీడీవో నూకల మురళి గంగాధర్, జల వనరుల శాఖ డిఇలు, ఏఈలు, తదితరులు పాల్గొన్నారు.



# అథ్లెటిక్స్ పోటీలలో ప్రతిభ కనబరిచిపథకాలు సాధించిన జిల్లా క్రీడాకారులను అభినందించిన: జిల్లా కలెక్టర్ చదలవాడ నాగరాణి



**భీమవరంబ్యూరో చీఫ్ ఏప్రిల్ 6, నంది పత్రిక** రాష్ట్ర స్థాయిలో జరిగిన మాస్టర్ అథ్లెటిక్స్ పోటీలలో విశిష్ట ప్రతిభ కనబరిచి పతకాలు సాధించిన పశ్చిమగోదావరి జిల్లా క్రీడాకారులను జిల్లా కలెక్టర్ చదలవాడ నాగరాణి అభినందించారు. గుంటూరు జిల్లా నాగార్జున యూనివర్సిటీలో మార్చి 30, 31 తేదీలలో నిర్వహించిన రాష్ట్రస్థాయి మాస్టర్ అథ్లెటిక్స్ పోటీలలో పశ్చిమగోదావరి జిల్లా తరపున పాల్గొన్న భీమవరం మున్సిపల్ హైస్కూల్ గ్రేడ్-1 పీడీ ఉపాధ్యాయురాలు విజయదుర్గ 35+ వవిభాగంలో 800 మీటర్లు మరియు 1500 మీటర్ల పరుగు పందెంలో అద్భుత ప్రదర్శన కనబరిచి రెండు బంగారు పతకాలు సాధించారు. అలాగే, మాజీ సైనిక ఉద్యోగి మండల ఆంజనేయ నాయుడు డిస్కస్ త్రో పోటీలో ద్వితీయ స్థానంలో నిలిచి వెండి పతకం సాధించి జిల్లా ప్రతిష్టను మరింత పెంచారు. ఈ సందర్భంగా సోమవారం జిల్లా కలెక్టర్ తన కార్యాలయంలో విజేతలను అభినందించి, వారి కృషి, పట్టుదల ప్రశంసనీయమని పేర్కొన్నారు. క్రీడల ద్వారా ఆరోగ్యం, క్రమశిక్షణ పెంపొందుతాయని, ఇతరులకు కూడా ఆదర్శంగా నిలవాలని సూచించారు. జిల్లా స్థాయి క్రీడాకారులు రాష్ట్రస్థాయిలో రాణించడం గర్వకారణమని, భవిష్యత్తులో జాతీయ స్థాయిలో కూడా విజయాలు సాధించాలని ఆకాంక్షించారు. క్రీడలను ప్రోత్సహించేందుకు ప్రభుత్వం తరఫున అవసరమైన సహకారం అందిస్తామని తెలిపారు. ఈ అభినందన కార్యక్రమంలో జిల్లా క్రీడా శాఖ అధికారి ఎన్.మోహన్ దాస్ పాల్గొన్నారు.

# ప్రజా పిర్యాదుల పరిష్కార వేదికకు 41 వినతులు.

### కమిషనర్ ఎన్. మౌర్య.

**తిరుపతి బ్యూరో చీఫ్ ఏప్రిల్ 6నంది పత్రిక** నగరపాలక సంస్థ కార్యాలయంలో సోమవారం నిర్వహించిన ప్రజా ఫిర్యాదుల పరిష్కార వేదికకు 41 వినతులు వచ్చాయని కమిషనర్ ఎన్.మౌర్య తెలిపారు. సోమవారం తిరుపతి నగరపాలక సంస్థ కార్యాలయంలో డయల్ యువర్ కమిషనర్, ప్రజా ఫిర్యాదుల పరిష్కార వేదిక కార్యక్రమాలను నిర్వహించారు. ఈ కార్యక్రమంలో 36 మంది కార్యాలయంకు నేరుగా వచ్చి వినతులు సమర్పించగా, 5 మంది ఫోన్ ద్వారా తమ సమస్యలు తెలిపారు. కాగా రవీంద్ర నగర్ నందు త్రాగునీటి పైప్ లైన్ వేశారు నీటి సరఫరా చేయాలని, యూడిఎస్ లైన్ మరమ్మత్తు చేయాలని, తాను ఇల్లు విక్రాయించలేదు అయినా వేరొకరి పేరు మీరు పన్ను వస్తోంది పరిష్కరించాలని, కొర్లగుంట మారుతీ నగర్ లో తన స్థలం ఆక్రమించి నిర్మాణం చేస్తున్నారు పరిష్కరించాలని, తాతా నగర్ వద్ద ఖాళీ జాగాలో చెత్త వేస్తున్నారు పరిష్కరించాలని, ఇందిరా మైదానం వద్ద టెంకాయల వ్యాపారి వ్యర్థాలను వేయడం వలన ఇబ్బందిగా ఉందని, గాలి వీధి లో అపరిశుభ్రతను పరిష్కరించాలని, ఇందిరామైదానం వద్ద చెత్త తొలగించాలని, గొల్లవాని గుంట నందు సిసి రోడ్లు, కాలువలు వేయించాలని, ఇంటికొసం డబ్బులు కట్టాము తిరిగి ఇప్పించాలని కోరారు. ఆయా విభాగాల అధికారులు క్షేత్రస్థాయిలో పరిశీలించి పరిష్కరించాలని అధికారులను ఆదేశించారు. ఈ కార్యక్రమంలో అదనపు కమిషనర్ శారదా దేవి, డిప్యూటీ కమిషనర్ అమరయ్య, సూపరింటెండెంట్ ఇంజనీర్ శ్యాంసుందర్, మునిసిపల్ ఇంజినీర్లు తులసి కుమార్, గోమతి, హెల్త్ ఆఫీసర్ డాక్టర్ యువ అన్వేష్, డిసిపీ ఖాన్, రెవిన్యూ అధికారులు సేతుమాదవ్, రవి, ఉద్యానవన శాఖాధికారి హరికృష్ణ, వెటర్నరీ ఆఫీసర్ గుణశేఖర్, డి.ఈ.లు, ఏసీపీ లు, శానిటరీ సూపర్ వైజర్లు, తదితరులు ఉన్నారు.



# బిటి రణదీవే ఉద్యమ స్ఫూర్తితో పోరాటాలు నిర్వహించాలి.

### సిఐటియు ఆధ్వర్యంలో ఘనంగా కామ్రేడ్.బిటి రణదీవే 36వ వర్ధంతి



**కేసముద్రం, ఏప్రిల్ 06(నంది పత్రిక):** సోమవారం కేసముద్రం మున్సిపాలిటీ లోని సిఐటియు ప్రజా సంఘాల కార్యాలయంలో కార్మిక ఉద్యమ నాయకుడు సిఐటియు వ్యవస్థాపక అధ్యక్షులు కామ్రేడ్.బిటి రణదీవే 36వ వర్ధంతి సందర్భంగా సిఐటియు మండల కార్యదర్శి జల్లే జయరాజు, వ్యవసాయ కార్మిక సంఘం మండల కార్యదర్శి గొడిషాల వెంకన్న ఆధ్వర్యంలో రణదీవే చిత్రపటానికి పూలమాలవేసి ఘనంగా నివాళులు అర్పించినారు. ఈ సందర్భంగా సిఐటియు మండల కార్యదర్శి జల్లే జయరాజు మాట్లాడుతూ బాలచంద్ర త్రయంబక్ రణదీవే, 19 డిసెంబర్ 1904లో జన్మించారని, చిన్నతనం నుండి స్థానికంగా కార్మికులు, ప్రజలు ఎదుర్కొంటున్న సమస్యలపై పోరాటాలు నిర్వహించేవారని, కమ్యూనిస్టు పార్టీలో కీలకంగా వ్యవహరించి కార్మికులను ఏకం చేసి ప్రజాసంఘాలను బలోపేతం చేశారు. కార్మికుల హక్కుల కోసం సిఐటియు కార్మిక సంఘాన్ని స్థాపించి కార్మిక సంఘం అధ్యక్షుడిగా భీ టి రణదీవే ఎన్నికయ్యారని, కార్మికుల హక్కుల కోసం నిరంతరం పోరాటాలు నిర్వహిస్తూ వారి హక్కులు సాధించడంలో ముఖ్య భూమిక పోషించేవాడని, 6 ఏప్రిల్ 1990లో మరణించిన కామ్రేడ్ బిటి రణధీవే ఆశయ సాధన కోసం, కార్మిక హక్కులను కాపాడడం కోసం పోరాటాలను ఉధృతం చేయాలనీ కార్మికులకు పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో ఉపేంద్ర, విజయ, కోమల, మల్లీశ్వరి, సునీత, దేవేంద్ర, పూలమ్మ, సుజాత, నాగమణి, సుజాత, సరిత, లావణ్య, స్వరూప, అనిత, నాగమణి, రమ, జ్యోతి, శిరీష, అలీమా, సువర్ణ, పుష్ప పాల్గొన్నారు.

# అర్హులైన జర్నలిస్టులకు అక్రెడిటేషన్ జారీ

### అక్రిడిటేషన్ దరఖాస్తుల ప్రక్రియ నిరంతరం

### సమాచార పౌరసంబంధాల శాఖ స్పెషల్ కమిషనర్ సిహెచ్. ప్రియాంక

**హైదరాబాద్, ఏప్రిల్ 6 :** జర్నలిస్టుల అక్రిడిటేషన్ దరఖాస్తుల ప్రక్రియ నిరంతరం కొనసాగుతుందని సమాచార పౌరసంబంధాల శాఖ స్పెషల్ కమిషనర్ సిహెచ్. ప్రియాంక గారు ఒక ప్రకటనలో తెలిపారు. దరఖాస్తుల ప్రక్రియపై ఇటీవల మీడియాలో వస్తున్న వార్తలపై జర్నలిస్టులు ఎటువంటి ఆందోళన చెందవద్దని కమిషనర్ ఆ ప్రకటనలో పేర్కొన్నారు. రాష్ట్ర స్థాయిలో ఇప్పటి వరకు వచ్చిన దరఖాస్తులను ఈ నెల 10వ తేదీన జరిగే రాష్ట్ర స్థాయి అక్రిడిటేషన్ కమిటీ సమావేశంలో స్క్రూట్నీ చేసి అర్హులైన జర్నలిస్టులకు కొత్త అక్రిడిటేషన్ కార్డులను మంజూరి చేస్తూ నూతన కార్డులు జారీ చేయడం జరుగుతుందని, అర్హులైన జర్నలిస్టు ఆన్లైన్ లో తమ దరఖాస్తులను అప్లోడ్ చేసుకోవాలని, ఏప్రిల్ మాసంలో అక్రడేషన్ జారీ ప్రక్రియ పూర్తి చేయడం జరుగుతుందని, కమిషనర్ సిహెచ్. ప్రియాంక ప్రకటనలో తెలిపారు. అదేవిధం జిల్లా స్థాయిలో కూడా ఈనెలలోనే జిల్లా కమిటీలు సమావేశాలు ఏర్పాటు చేసి అర్హులైన జర్నలిస్టులకు అక్రిడిటేషన్ లు జారీ చేయడం జరుగుతుందని, జిల్లాలో జిల్లా స్థాయి దరఖాస్తు చేసుకొనే అర్హులైన జర్నలిస్టులు వెంటనే తమ దరఖాస్తులను ఆన్లైన్లో చేసుకోవాలని ఆమె కోరారు.

# డిసిసిలో కేసముద్రం మండల నాయకులకు చోటు.

**కేసముద్రం, ఏప్రిల్ 06(నంది పత్రిక):** సోమవారం ప్రకటించిన జిల్లా కాంగ్రెస్ కమిటీలో కేసముద్రం నాయకులకు చోటు దక్కింది. జిల్లా కాంగ్రెస్ అధ్యక్షురాలుగా ఎన్నికైన డాక్టర్ భూక్య ఉమ 44 మందితో పంపిన జిల్లా కమిటీ సభ్యులను పిసిసి అధ్యక్షుడు బొమ్మ మహేష్ కుమార్ గౌడ్ ఆమోదం తెలిపారు. జిల్లా కాంగ్రెస్ కమిటీ ప్రధాన కార్యదర్శిగా కేసముద్రం మున్సిపాలిటీ పరిధిలోని కీర్తి సురేందర్, అధికార ప్రతినిధిగా అంబటి మహేందర్ రెడ్డి, కార్యదర్శిగా చిట్ల సంపత్, ఈసీ సభ్యులుగా మార్కెట్ డైరెక్టర్ చిదురాల వసంతరావులకు చోటు కల్పించారు. ఈ సందర్భంగా జిల్లా కమిటీకి ఎన్నికైన నాయకులు తమ ఎన్నికకు సహకరించిన పార్టీ అధిష్టానం, ఎమ్మెల్యే, ఎంపీ, జిల్లా నాయకులు, మండల నాయకులకు కృతజ్ఞతలు తెలిపారు.









printed and published by M.Mahesh babu on behaly of m/s mahesh publications # 13-36A, Nelliveedhi, Nandyal District, Nadyal printed at sai Aishwayam Apartment, Near Bharatha Matha Temple B-Block, Flat no 105, Tekke, Nandyal (Dist) AP pin-code 518501 GST No:-37ACDFM5465G1Z1 EDITOR; Mahesh Babu RNI No: Aptel/2023/88162 Phone No 9849499960,9059696959 Email id: Nandi patrika @gmail.com